

డా॥ జాన్ బొంకూరి

- స్త్రీ ఎందుకు పుట్టింది?
- సాతాను స్త్రీనే తన ఆయుధంగా ఎందుకు ఎంచుకున్నాడు?
- దేవుని సృష్టిలో స్త్రీకున్న ప్రత్యేక స్థానం ఏమిటి?
- సమాజంలో, సంఘంలో, గృహంలో స్త్రీ చేయవలసిన పనులు?
- పురుషుని పతనానికి స్త్రీ ఎలా కారణం అవుతుంది?
- స్త్రీల అలంకరణ దేవుని రాజ్యమైన సంఘంలోనికి రావటానికి ఆటంకమా?

**ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు వాక్యానుసారమైన సమాధానమే ఈ చిన్న పుస్తకం**



# సమాజంలో స్త్రీ పాత్ర?!

## “సంఘంలో స్త్రీ అలంకరణ”



డా॥ జాన్ బొంకూరి

# సమాజంలో స్త్రీ పాత్ర?!

## "సంఘంలో స్త్రీల అలంకరణ"

**డా॥ బి. జాన్**

## ఇనిస్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి

**హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, ఇండియా**



2



***SAMAJAMLO STHREE PATRA***
***SANGHAMLO STHREELA ALANKARANA***

*No part of our publications may be re printed without our written permission*

**వెల : 60.00**

రచయిత : ***డా॥ జాన్ బొంకూరి,*** Director & Evangelist
**INSTITUTE OF BIBLE TECHNOLOGY HYD**
**TEMPLES OF GOD MEET HERE CHURCH**
#06-264/13/1/5H, HAL / Aeronautics Enclave,
Opp. Godavari Homes,
Suchitra Bus Stop to Quthbullapur Road, Chintal Post,
Quthbullapur GHMC, Hyd - 500 054, India,
Ph : 040-20000700 Cell : 9440142887

సర్వహక్కులు రచయితవి

డిజైన్డ్ & ప్రింటెడ్
'థీమ్స్' విజయవాడ, *9948146574*

***For Copies :***
***Institute of Bible Technology - Hyderabad***
**Bro. J. RAVI,** Admn. Officer - IBT,
H.No. 7-1-38/1/33, BJR Nagar, Ameerpet, Hyd-16
Cell : 9440792192

# అంకితం

మమ్ములనెంతో కష్టపడి దేవుని ప్రేమతో పెంచి నన్ను
ఇంతటి వానిగా తీర్చి దిద్దిన మా తల్లి
"శ్రీమతి బొంకూరి మరియమ్మ" గారికి,
వివాహమనే బంధంతో దైవచిత్తానుసారంగా
నాతో పాటు కష్టసుఖాలనుభవించి,
దేవుని సేవలో ఎంతో సహకారిగా, నా ప్రతి
అడుగులో నావెనుక ఉండి ప్రోత్సహించే
సలహాదారుగా, నా ప్రతీ నిర్ణయంలోనూ మంచి
చెడులను తెలియజెప్పే జ్ఞానవంతురాలిగా దేవుని
పనిని తన స్వంత పనిగా భావించి ముందుకు
సాగుతున్న నా సతీమణి "శశికళ"కు మరియు నాకు
సహాయ, సహకారములందిస్తున్న అనేక మంది
సోదరీమణులందరికీ
ఈ చిన్న పుస్తకమును అంకితమిస్తున్నాను.

- డా॥ బొంకూరి జాన్



3





# ముందుమాట

క్రీస్తునందు ప్రపంచ క్రైస్తవ సమాజానికి మరియు క్రైస్తవేతర సమాజానికి నా శుభములు. డా॥ బి. జాన్ గారు వ్రాసిన "సమాజంలో స్త్రీ పాత్ర" అను ఈ చిరు గ్రంథం నేను చదివి చాలా ఆశ్చర్యానికి లోనైనాను. నవ సమాజంగా చెప్పుకొనుచున్న నేటి సమాజానికి ఇది ఎంత అవసరమో, చదివిన తర్వాత మీరే గ్రహించుకొంటారు.

మన మందరము ఇంతవరకు కొన్ని శతాబ్ధాలుగా మన సంఘాలలో సంస్థలలో అలంకరణ విషయం - స్త్రీల పాత్ర లేక బాధ్యత విషయంలో మనుషులు కల్పించిన పద్ధతులను దైవోపదేశములుగా ఆచరిస్తూ వస్తున్నాము. సాతాను మనలను డినామినేషన్‌లుగా విభజించి పాలించుచున్నాడు. క్రీస్తు వెలుగును, సువార్త మహిమ ప్రకాశాన్ని తిరిగి ప్రకాశింపజేయాలనే ఆలోచనకు ఆచరణ రూపమే ఈ పుస్తకమని గ్రహించాలి. ఈ పుస్తకంలోని విషయాలను చదివిన స్త్రీలు అనవసరమైన కోపాలకు, ఉద్రేకాలకు లోనుకాక ఆలోచించి, శక్తిగల వాక్యమును, సాత్వికముతో అంగీకరించి, దాని ప్రకారం ప్రవర్తించి, తమ ఆత్మలతో పాటు, అనేక ఆత్మల రక్షణకు కారణం కావాలని, దేవుని నీతికి లోబడక మన స్వనీతికి లోబడితే సమాజంతోపాటు, సంఘం కూడా సర్వనాశనము అవుతుందని చెప్పేదే ఈపుస్తకము అని నా అభిప్రాయం. మీరు చదివి, అనేకులచేత చదివించి మీ అభిప్రాయాలను నిర్మొహమాటంగా మాకు తెలియజేయగలరని కోరుతూ.....

క్రీస్తునందు మీ సోదరుడు
**జె. రవి**
**కరస్పాండెంట్ - అడ్మినిస్ట్రేటర్**
**ఇనిస్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజీ, హైదరాబాద్**

# నామాట.....!

క్రీస్తు యేసునందు ప్రియులైన నా క్రీస్తు రక్త సంబంధులందరికి, శరీర సంబంధులందరికి ప్రభువు నామంలో వందనాలు, శుభమని పలికి వ్రాయునది. ప్రపంచములోని మానవులంతా కాలానుగుణంగా భూదిగంతముల వరకు చెదిరిపోయి వారు నివసిస్తున్న ప్రాంతం యొక్కనైసర్గిక స్వభావాన్ని బట్టి వేష, భాషలకు, ఆహారపు అలవాట్లకు అలవాటు పడ్డారు. వాటినే నేడు సంస్కృతి, సాంప్రదాయాలని చెబుతూ పాటిస్తున్నారు దేవుడు చెప్పని ఆచారాలకు, పద్ధతులకూ అలవాటు పడ్డారు.

ప్రతి మనిషి (స్త్రీ, పురుషులు) దేవుని పనికి, దేవుని రాజ్యంలోనికి రాకుండా సాతాను విశ్వప్రయత్నం చేస్తూ, మనిషి అవసరం కోసం సృష్టించుకొన్న కొన్ని సాంప్రదాయాలకు, సంస్కృతులకు మతం రంగు పులిమి ప్రతిదాన్ని అవకాశవాదం చేస్తుంది. దేవుడు చెప్పినది, కొన్ని జాతులకు, కొన్ని దేశాలకు సంబంధించిన అలంకరణను సాతాను తన అనుచరుల చేత వక్రీకరించి, అలంకరణనే ముఖ్య కారణంగా చూపి అనేకులు దేవుని రాజ్యంలోనికి రాకుండా ఆటంకపరుచుచున్నది. అందుకే 10 సంవత్సరాల క్రితమే ''అలంకరణ దేవుని రాజ్యానికి ఆటంకమా?'' అనే పుస్తకం వ్రాశాను. దానినే మార్పులు, చేర్పులు చేసి ఈ పుస్తకాన్ని తిరిగి రాశాను. దీనిని చదివినవారంతా నావైపు చూడక, దేవునివైపు ఆయన కుమారునివైపు చూసి మీరే నిర్ణయం తీసుకోగలరు.

ఈ పుస్తకంలోని మాటలు స్త్రీలను బాధపెట్టేందుకు వ్రాయ బడలేదు, బాధపెడితే క్షమించగలరు. ఈ సమాజంలో తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, స్నేహితురాలిగా, నర్సు అనే నైటింగేల్‌గా, ఉపాధ్యాయినిగా ఇంకా అనేక పేర్లతో, అనేక రూపాలలో దర్శనమిస్తున్న







స్త్రీమూర్తిని గౌరవించి, ఆ గౌరవాన్ని అందుకునే అర్హతగల వారిగా స్త్రీలను తీర్చి దిద్దాలనే ఆశ, ఆశయంతో మాత్రమే ఎంతో శ్రమకోర్చి అనుభవం తోనూ, దేవుని వాక్యప్రకారంగా మాత్రమే ఈ పుస్తకం వ్రాయబడుట జరిగింది.

ఈ సజీవయాగంలో నాకు సహకరించిన సోదరులు జె. రవి, డి.ప్రసాదరావు, టి. ఆశీర్వాదం గార్లకు వందనాలు. ఈ పుస్తకం నూతన హంగులతో అందంగా తయారగుటలో నాకు సహకరించిన బి. పూర్ణచంద్రరావు (విజయవాడ)కు నా ప్రేమపూర్వక ఆశీర్వాదాలు. నాతో పాటు సేవకు సహకరిస్తున్న వారికి, ఈ పుస్తకాన్ని చదివి, అనేకులచేత చదివించి క్రైస్తవ మూఢత్వాన్ని, మత మూర్ఖత్వాన్ని రూపుమాపే వారందరికీ నా హృదయపూర్వక వందనాలు

ఇందులో అచ్చు తప్పులుంటే క్షమించండి. వాక్యానుసారమైన తప్పులుంటే మాత్రం తప్పనిసరిగా నన్ను ఏవిధముగానైనా నిలదీసి సరిదిద్దగలరని మనసారా వేడుతూ, మనల్ని ఎల్లపుడు ఇలాగే విజయోత్సవంతో ఊరేగించాలని తండ్రియైన దేవునిని కుమారుడైన క్రీస్తు ద్వారా ప్రార్థించుచున్నాను.... ఆమేన్

**- డా॥ బొంకూరి జాన్**

*డైరెక్టర్ - ఇనిస్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజీ, హైదరాబాద్*

# సమాజంలో స్త్రీ పాత్ర

మానవుల బ్రతుకు పుస్తకమైన బైబిల్ ప్రకారంగా మానవ సమాజం ఒక మనిషి నుండి ప్రారంభమైనది. మొదటి మానవుడైన ఆదాము నుండి హవ్వ అనే స్త్రీ పుట్టి వారిద్దరి కలయిక నుండి సర్వమానవుల పుట్టుక ప్రారంభమైనది. మొదట ఒకరు, తర్వాత ఇద్దరు, ఆ తర్వాత అనేకులుగా ఇలా మన మానవ సమాజం ప్రారంభమైనది. వ్యక్తుల సమూహమే సమాజం. కొందరు మనుషులు దేవుని కుమారుడైన క్రీస్తును విశ్వసించి, ఆయనలోనికి బాప్తీస్మం పొందిన వారే సంఘంగా పిలువబడుతున్నారు. సమాజంలో నుండి క్రీస్తు స్వరక్తమిచ్చి సంపాదించిన సంఘం పుట్టింది. నాటి సమాజం నుండి నేటి సంఘం వరకు పరిశీలించి, పరిశోధించితే దానికి కేంద్రబిందువుగా స్త్రీయే కనబడుచున్నది. పురుషుడు కేంద్రంగా ఉండాల్సిన సమాజం / సంఘపు స్త్రీ వైపు మొగ్గింది. కారణం సాతాను అని దేవుని వాక్యమే చెప్పింది.

నాటి ఆదాము మొదలుకొని నేటి నవనాగరికుడైన పురుషుడు కూడా స్త్రీకి బానిసగా మారాడు. నేడు ఏ వ్యక్తిని అడిగినా ఒకపురుషుని విజయం వెనుకాల లేక పతనం వెనుక ఒక స్త్రీ ఉంది అని చెబుతున్నారు. ప్రస్తుత హైటెక్ యుగంలో ప్రతీ వస్తువు అమ్మకానికి (గుండు సూది మొదలుకొని కంప్యూటర్ వరకు, మద్యం అమ్మకాలకు, ఆఖరున క్రికెట్ ఆటను చూడటానికి కూడా స్త్రీని అర్ధనగ్నంగానో, అనవసరమైన చోట నగ్నంగానో చూపిస్తున్నారు) స్త్రీనే వాడుతున్నారు. ఆఫీస్‌లలోను, వ్యాపార సంస్థలలోను, రిసెప్షనిస్టులుగా ఆడవారినే తీసుకుంటున్నారు. మగవాడి బలహీనతను సొమ్ము చేసుకుంటున్నారు. లేడీస్ ఫస్ట్ అంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని కొందరు స్త్రీలు తమ







పురుషులను కొంగుకు కట్టేసుకొని, తమ అందచందాలను అమ్ముకొని అంగడి బొమ్మగా మారుతున్నారు. తమ బాధ్యతలను మరచి, ఆడవారి ఓరచూపులో జగాన ఓడిపోని ధీరుడెవ్వరని పాడుతున్నారు. ఆడుతున్నారు. సమాజాన్ని ఒక ఆట ఆడిస్తున్నారు.

నిజానికి ప్రతి పురుషుడి విజయం వెనుకాల స్త్రీ మాత్రమే ఉండుట లేదు. ఎందుకనగా చాలామంది పురుషులు వారి విజయం వెనుకాల కొందరు భార్యని చూపితే, మరికొందరు వారి తల్లిదండ్రులను, గురువులను చూపుతున్నారు, ఇంకొందరు వారు నమ్ముకున్న దేవుళ్ళను, సమాజంలో గొప్పవారిని, మహానుభావులను ఆదర్శంగా చూపుతున్నారు. **కాని ప్రతి పురుషుడి పతనం వెనుకాల మాత్రం స్త్రీయే కనబడుతుంది.** చరిత్రలో ఎందరో రాజులు, రాజ్యాలు పడిపోయాయి, నేటికి ఎందరో దైవజనులు (పాస్టర్లు, పూజారులు, ఇమామ్‌లు), దేవుడు లేడన్న నాస్తికులు, హేతువాదులు, నక్సలైట్లు, టెర్రరిస్టులు, రౌడీలు, రాజకీయ నాయకులు కూడా పడిపోవటానికి స్త్రీయే కారణమవుతుంది. నేటి అంతరిక్ష ప్రయోగంలోని సభ్యులలో కూడా ఒక స్త్రీ తప్పనిసరిగా ఉంటుంది. ఈ సమాజంలో స్త్రీ చాలా ప్రాధాన్యతను సంపాదించుకొని పురుషుడినే అధిగమించే స్థాయికి చేరుకుంది లేదా ఎదిగింది. ఇప్పటికే అనేకచోట్ల పోటీపడుతూ పురుషుడిని ఎదిరిస్తూనే ఉంది. భారత దేశ చట్ట సభలలో (రాజ్యాధికారం కోసం) 33% రిజర్వేషన్ కోసం కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తుంది. త్వరలో విజయం సాధించబోతుంది కూడా.

నాడు ఆదాము పతనానికి కారణం స్త్రీయేనని నాటి నుండి దేవుని చిత్తానికి దెబ్బతగిలి సమాజం / లోకం దెబ్బతిని పాపం లోకంలో ప్రవేశించి నేటికి పతనావస్థకు చేరిపోయింది. నేటి

సమాజంలో హత్యలు, ఆత్మహత్యలు, మానభంగాలు, దోపిడీలు ఎక్కువయ్యాయి. మనిషికి స్వేచ్ఛలేదు. భారతదేశ జాతిపితయైన మహాత్మ గాంధీ, అర్ధరాత్రి ఆడది ఒంటరిగా తిరిగినపుడే నా దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు అన్నాడు. కాని ఆయన ఆమాట అన్న కొన్ని సంవత్సరాలకే అర్ధరాత్రి కాదుగదా! పట్టపగలు పురుషుడు నడిరోడ్డుమీద నడిచే స్వాతంత్ర్యాన్ని సైతం కోల్పోయాడు. దీనికంతటికి కారణం ఎక్కడుందని సంఘ సంస్కర్తలు, మేధావులు, శాస్త్రవేత్తలు, రాజకీయనాయకులు తలబద్దలు కొట్టుకొంటున్నారు. కాని తమను కన్న దేవునివైపు ఎవరూ చూడడంలేదు. దేవునిని ఆయన వాక్యప్రకారంగా నమ్మని సోదరులను వదిలి సమాజం / సంఘం బాగుపడాలంటే ముందు దేవుని వాక్యంలోనే ఉంది గనుక దేవుని పిల్లలమని, దేవునిని బాగా ఎరుగుదుమని చెప్పుకొంటున్న మనమైనా (క్రైస్తవులు) దేవుని గ్రంథమైన బైబిల్ వైపు ఒకసారి తిరిగి దానిలోనికి తొంగి చూద్దాం.

# స్త్రీ ఎందుకు పుట్టింది?

స్త్రీ ఎందుకు పుట్టిందో నిజంగా 99% స్త్రీలకే తెలియదు. ఇక పురుషులకేం తెలుస్తుంది. అందుకే స్త్రీని ఆట బొమ్మగా చూస్తున్నారు. విలాస వస్తువుగా అంగడిబొమ్మగా, తన శరీర కోర్కెను తీర్చే వారిగా మాత్రమే చూస్తున్నారు. ఆడ శరీరంలో అంత ఆకర్షణ ఎందుకుందో అర్థంకావడం లేదు చాలామందికి. నేను వ్రాసిన ''మనిషి జన్మఎందుకు''? అనే పుస్తకంలో వివరించాను. వాటిని కూడా చదవండి. దేవుడికి ఈ జగత్తు పుట్టకమునుపే తనకు అనేకమంది పిల్లలు కావాలని, ఆ పిల్లలు క్రీస్తు ద్వారా నిర్ధోషులై తనవద్దకు రావాలని కోరుకుంటున్నాడు







(ఎఫెసీ 1:3-12) అందుకే ప్రారంభంలో మనిషి జీవించడానికి అవసరమైన సృష్టినిచేసి, అతనికి కావాల్సిన శరీరాన్ని కూడా సృష్టిలోంచి తీసాడు. తన సంకల్పం నెరవేర్చుకోడానికే నరుడి శరీరంలోనుండే నారి శరీరాన్ని నిర్మించాడు. మరలా విడిపోయిన రెండు శరీరాలను ఒక్కటిగా చేనుకొని తన చిత్తాన్ని నెరవేర్చమన్నాడు. (ఆదికాం. 2:20-24) ఇదే విషయం మనకు తెలియజేయాలని చెబుతూ ''నరుడు ఒంటరిగా ఉండుట మంచిదికాదు వానికి సాటియైన సహాయము వానికొరకు చేయుదుననుకొనెను.'' (ఆది.కాం. 2:18).

స్త్రీ యెందుకు పుట్టిందో స్త్రీలతో పాటు పురుషులు కూడా తెలుసుకోవాలనే ఆలోచనతోనే ఈ మాటను పలికాడని గ్రహించండి. పురుషుడు ఒంటరిగా ఉండుట పురుషునికే కాక, తన సంకల్పానికి, తనకే మంచిది కాదు అనుకొని దేవుడు స్త్రీని చేశాడు. పై వచనాలను గమనించినట్లు అయితే స్త్రీని పురుషుని కొరకు మాత్రమే సృష్టించినట్లు అర్థమగుచున్నది. అయితే ఆమె కూడా అతనికి సాటియైన సహాయాన్ని ఇవ్వటానికే అని కూడా ఉన్నది. సాటియైన సహాయము అనగా దేవుని కోర్కె లేదా చిత్తము జరిగించుటలో సమానమైనది మరియు దేవునిపనిలో సహాయము చేయతగినది అని కూడా అర్థమిచ్చుచున్నది గదా. పురుషుని శరీరము సరాసరి మట్టి (ప్రకృతి) నుండి తీయబడినది గనుక ధృఢమైనది, బలమైనది అయితే స్త్రీ దేహం పురుషుని దేహం నుండి తీయబడినది కనుక పురుషుని కన్నా, బలహీనమైనది (1పేతురు 3:7). అంతేకాని బానిస కాదని గుర్తుంచుకోండి. ఇది దేవుడి మాట మనుషులు రాసింది కాదు.

ఏలాగనగా స్త్రీ పురుషుని నుండి కలిగెనే కాని పురుషుడు స్త్రీ నుండి కలుగలేదు. మరియు స్త్రీ పురుషుని కొరకే గాని, పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు (1కొరింథీ 11:8-12) పురుషుడు స్వంతగా స్త్రీ సహాయం లేనిదే దేవుని పనిచేయలేడు. అదే దేవుని స్తుతించుట కొరకు పిల్లలను కనివారిని పెంచి, పెద్దచేసి తిరిగి దేవుని యొద్ద నిర్దోషులుగా, పరిశుద్ధులుగా నిలబెట్టుటకు (ఎఫెసి 1:4-6) ఇందుకే స్త్రీ పుట్టినదని కనీసం ఇప్పటి నుండైనా ప్రతి స్త్రీ - పురుషులు గ్రహించాలి. ఇది దేవుని మాట అని మాత్రం మరువకండి. అది మరిచారు గనుకనే పురుషుని వేలుపట్టుకొని వెనుకనడువవలసిన స్త్రీ, తనకొంగును పట్టుకోవడం నేర్పి తన వెనుకాల పురుషున్ని నడిపిస్తుంది. ఇది విచిత్రం, సృష్టిరహస్యం తిరగబడింది. సాతాను పన్నిన కుట్రలో ఒక భాగం ఇది. దీన్ని మనము ఇప్పటికైనా వాక్యంతోనే సరిచేయాలి లేదా మార్చాలి. దేవుడు తన ఆలోచన చొప్పున మొదటగా భూమ్యాగాధ స్థలం (కీర్తన 139:13-16) నుండి తీసిన మట్టితో నిర్మించిన పురుషునికి ఎంతో ప్రత్యేక స్థానమిచ్చాడు, అలాగే నిర్ణయాధికారం కూడా పురుషునికే ఇచ్చాడు. స్త్రీని ఒక సహకారిగా మాత్రమే ఆయన ఇచ్చాడు. అంటే కేవలం సలహా మాత్రమే స్త్రీ ఇవ్వాలి. అంతేకాని సర్వాధికారం తన చేతిలోనికి తీసుకొని, అనాలోచిత నిర్ణయాలు చేస్తూ... దైవచిత్తానికి విరుద్ధంగా ప్రవర్తిస్తూ... సమాజాన్ని, కుటుంబాన్ని క్షేమంగా ఉండ నివ్వడంలేదు. ఇందుకు నాటి నుండి నేటి వరకు అనేక కుటుంబాలు మనకు ఉదాహరణలుగా మిగిలిపోయాయి.

కుటుంబంలో స్త్రీ అధికారం పెరిగేకొద్దీ సాతాను చేతిలో అధికారం పెరిగిపోతూ ఉంటుంది. బైబిల్ చేతబట్టుకొని ఎన్ని







పరిశుద్ధ గీతాలు ఆలపించినా లాభంలేదు. పోనీ అక్కడితో ఆగిపోతుందా అంటే ఆగదు! పిల్లలు తన తల్లిదండ్రుల వద్దనుండే అనేక విషయాలు గ్రహిస్తారు, అవగాహన చేసుకొంటారు, ఆవిధంగానే ప్రవర్తిస్తుంటారు. స్త్రీ అధికార ప్రభావం పిల్లలపై పడుతుంది. ఒక జాడ్యంలా తరతరాలకు ఇది పాకి సర్వసమాజాన్ని నాశనం చేస్తుంది. ఒక చిన్న పరలోకంగా ఉండవలసిన కుటుంబం నరకకూపంగా మారిపోతుంది. కొన్ని కుటుంబాలలో తన భార్య పోరు భరించలేక పురుషుడు కనీసం జన్మనిచ్చిన తల్లిదండ్రులను సహితం నరకయాతనకు గురిచేసి తను నరకానికి దగ్గరవుతున్నాడు. దైవాజ్ఞను దిక్కరిస్తున్నాడు. దేవుడు కోరుకున్న పురుషుని స్థానం ఇదేనా? శిరస్సుగా ఉండవలసిన పురుషుని పరిస్థితి ఇదేనా? దేవునికి విరుద్ధంగా ప్రవర్తించి ఈవిధంగా స్త్రీ నిర్ణయాలు తీసుకొనుట వలన అది ఎంత కరెక్టుగా చేసినా దేవునికి ఇష్టం లేదుకనుక 100% అది ఫెయిల్ అవుతుంది. ప్రస్తుతం అది సక్సెస్‌గా కనబడుతుంది. తుదకు అది నాశనానికే దారితీస్తుంది. అంతేకాదు పురుషుని మరియు కుటుంబాల మరియు సమాజాల అభివృద్ధి, ఆశీర్వాదాలకు ఆటంకంగా మారుతుంది.

ఇది అన్యజనులలోనే కాదు ప్రత్యేకంగా క్రైస్తవ సమాజంలో ఒక అంటు వ్యాధిలా ప్రబలి స్త్రీ పెత్తనం పెరిగి, సంఘ వినాశనం, విభజనలకు దారితీస్తుంది. దేవుడు సూర్యునికి పగటి మీద పెత్తనం ఇచ్చాడు, చంద్రునికి రాత్రి మీద పెత్తనం ఇచ్చాడు, కానీ సూర్యుడు రాత్రిపూట వచ్చి, చంద్రుడు పగటిపూట పెత్తనం చేస్తే మనము భూమిపై ఇమడగలమా? కుక్క విశ్వాసంతో కాపలా కాయాలి, గాడిద తన బరువును మోయాలి గదా! కుక్క చేయాల్సిన పని గాడిద చేస్తే వీపు విమానం మోత అనే సూక్తి గుర్తుకు వస్తే

ఆరోగ్యదాయకం. ఆలోచించండి. సృష్టి ధర్మాన్ని పాటిస్తే అందరికీ మంచిది, అనర్ధం సంభవించకముందే, వినాశనం జరుగక ముందే కళ్ళు తెరవండి. భార్యపెత్తనాన్ని పురుషులు తమ భార్య ముందు ఒప్పుకున్నా, మనసులో వారికి తప్పకుండా మనోవ్యధకు గురి చేస్తుంది. ఈ చింత మనిషికి రోగాన్ని మిగుల్చును అని బైబిల్ చెపుతుంది. ఆ రోగం ముదిరితే వచ్చేది మరణమే గదా! దీనిని బట్టి పురుషుడు ఏమౌతాడు. దయచేసి ఇది చదువుచున్న వారిలో ఎవరైనా ఇటువంటి సృష్టి విరుద్ధ లక్షణాలు కలిగియుంటే ఇప్పటికైనా ఆలోచించండి. ఇప్పటికే చాలా వరకు చేతులు కాలాయి. మిగతా భాగమైనా కాలకుండా ఆకులు పట్టుకుని, కాలిన భాగాన్ని వాక్యమనే మందుతో లేదా యేసు రక్తముతో స్వస్థపరచుకొందాం. పురుషుడి మీద స్త్రీ పెత్తనం పురుషుడి పతనానికే గాక, స్త్రీ పతనానికి (అధోలోకానికి) అతి ముఖ్య కారణం అని గ్రహించిన వారే ధన్యులు. కేవలం బైబిల్‌ను అనుసరించి మాత్రమే నడుచుకోండి చాలు. దీనిని దేవుని వాక్యంతో వివరించడానికే ముందుకు వెళ్ళుతున్నాం గనుక త్వరపడి చంచల మనస్కులు కాక ఆలోచనతో అంతా చదివిన తర్వాతనే సరియైన నిర్ణయం తీసుకోగలరని ఆశిస్తున్నాను.

## విశ్వ వినాశనానికి కారణం స్త్రీయా?

సృష్టిలో ఆదాము తప్ప మానవులందరి (ఆది.కా. 2) ఆవిర్భావానికి కారణం స్త్రీయే అయినా! ఆదాముతో పాటు అందరినాశనానికి, సృష్టి వినాశనానికి కారణం మొదటి స్త్రీయైన హవ్వ చేసిన తప్పు. దేవుడు తినవద్దని చెప్పిన పండును తను తిని తన భర్తచేత తినిపించింది (ఆది.కాం. 3:1-6). తన భర్తకు



8



సహాయంగా ఉండాల్సినది పోయి, అతడు లేనపుడు మోసగాడైన సాతాను ద్వారా మోసపర్చబడినది. సాతాను ప్రశ్నించినపుడు, తన భర్తతో మాట్లాడుమని చెప్పక తను స్వయం నిర్ణయం తీసుకొని మోసపోయింది. (ఆది. కాం. 3:13) అందుకే దేవుడు ఏ పిల్లలనైతే ఆమె గర్భము ద్వారా కనాలని ఆశించాడో, ఆగర్భవేదనను హెచ్చించి తప్పుకు శిక్ష విధించాడు. దేవుని మాటను మరచి భార్యమాట విన్నాడు గనుకనే ఆదామును, అతనికి పుట్టిన మనుషులందరి దేహాలను మంటికి మారుస్తానని నియమం చేశాడు. అన్నింటికన్నా భయంకరమైన దేమిటంటే ఆదాము చేసిన అతిక్రమమును బట్టి అతడు జీవించాల్సిన నేలశపించబడినది. ప్రకృతి మార్పులకు, శాపానికి గురైంది. మనిషి కష్టపడి నేలను దున్ని పంటపండించి, దాన్ని తిని బ్రతుకవలసిన అవసరమొచ్చింది, బ్రతకడం కోసం తినాలని, తిండికోసం ప్రకృతిమీద పరిశోధనలు చేసి, ప్రకృతి వినాశనానికే పాల్పడుచున్నాడు మనిషి. బలహీనఘటం (శరీరం)లోనున్న స్త్రీ తీసుకొన్న స్వయం నిర్ణయాధికారం వలననే నేటికి ప్రకృతి ప్రతిక్షణం వినాశనానికి గురి అవుచున్నది. అని వేరే చెప్పనవసరం లేదు. అవునో కాదో చరిత్రలో జరిగిన, జరుగుచున్న కొన్ని ఉదాహరణలు చూద్దాం. తరతరాలలో స్త్రీ దేవుని ఆజ్ఞను ఎలా ధిక్కరించిందో దేవుని వాక్య ఆధారంతోనే పరిశీలించి, పరిశోధిద్దాం.

## రాబోయే ప్రపంచయుద్ధానికి మూలకారణం?

నేడు ఇస్లామిక్ తీవ్రవాదం జీహాదీల పేరిట వెర్రితలలు వేసి, మర్రి ఊడలవలే విస్తరిస్తూ ప్రపంచ శాంతికి భగ్నం కలుగుతుంది.

ప్రతిరోజు ప్రపంచంలోని ప్రతిమనిషి భయపడుతూ నిద్రలేస్తున్నాడు, భయపడుతూనే నిద్రపోతున్నాడు. దీనిని అణచడానికని అగ్రరాజ్యాలైన, అమెరికా బ్రిటన్ లాంటి దేశాలు ఇంకా భయంకరమైన ఉగ్రవాదులుగా వ్యవహరిస్తున్నాయి. మూడో ప్రపంచయుద్ధమంటూ జరిగితే అది క్రైస్తవ దేశాలు, ఇస్లామిక్ దేశాల మధ్యనేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. దానికి ప్రారంభకులు మత దురహంకారులైన యూదులేననడంలో అతిశయోక్తిలేదు. నేటి ప్రపంచ దుస్థితికి కారణం యూదులా? ఇస్లామిక్ తీవ్రవాదులా? హిందూ తీవ్రవాదమా? మనుష్యులలో నరనరాన పాతుకు పోయిన మతవాదమా? అమెరికాలాంటి అగ్రరాజ్యాల సామ్రాజ్య వాదమా? అని అనేకమంది తలలు బద్దలుకొట్టుకొంటున్నారు. దీనికి మూలకారణమెవరో క్రీస్తుపూర్వమే దేవుడు చక్కగా తన గ్రంథంలో తెలియజేశాడు. బైబిల్ చదివితే మన చరిత్ర చక్కగా అర్ధమయి తీరుతుంది.

క్రీస్తుపూర్వం సుమారు 2,500 సం॥ క్రితం దేవుడు అబ్రాము అనే వ్యక్తిని మెసపొటేమియా ప్రాంతంలోని ఉర్ అనే ఊరిలో నుండి బయటకు రప్పించి అతనిని అబ్రహాముగా మార్చాడు. అతడికి 99 సం॥ వయస్సు వచ్చినాక, అతని భార్య అయిన శారాకి ముట్లుడిగినాక (పిల్లలను కనలేనిస్థితి) దేవుడు వచ్చి నీకు సంతానాన్ని ఇస్తాను, నీ సంతానం ఇసుక రేణువులంతా లేకా ఆకాశనక్షత్రాలంత మందిని నీలోనుండి పుట్టిస్తానని వాగ్దానం చేసాడు అబ్రహాము నమ్మినాడుకాని అతని భార్యయైన (ఆదికాండం 15వ అధ్యాయం) శారా నమ్మక (హవ్వవలెననే) దేవుడు నాకు పిల్లలు కలుగకుండా చేశాడు గనుక నా దాసియైన హాగరుతో పోయి నాకొక కుమారుని కనుమని తన భర్తకు ఉచిత







సలహానిచ్చి, నిర్ణయం తానే తీసుకొని అతనిచేత భయంకరమైన తప్పు చేయించింది. దాని ఫలితమే ఇష్మాయేలు జననం, హాగరు గర్వం, హాగరు వెళ్ళగొట్టబడుట మొదలుగునవి జరిగినవి. (ఆదికాండం 16వ అధ్యాయం) మళ్ళీ దేవుడు అబ్రహాముకు ఇస్సాకుని ఇవ్వడం, అతనిలోనుండి ఇశ్రాయేలీయులు రావడం ఆ తర్వాత చరిత్ర మనకు తెలిసిందే. ఇష్మాయేలు సంతానమే నేటి ముస్లింలు, ఇస్సాకు సంతానమే నేటియూదులు, వారిద్దరి మధ్యనే నేటికీ జరుగుతున్న నిరంతర భయంకరమైన సంగ్రామం. వారిమధ్యన ఆస్తి హక్కుతగాదానే, నేటి భూమండలం వేడెక్కడానికి, మండిపోవడానికి కారణం, త్వరలో జరుగబోయే 3వ ప్రపంచయుద్ధానికి, విశ్వవినాశనానికి కారణం ఆనాడు శారమ్మగారు తీసుకొన్న తొందరపాటు నిర్ణయమే కారణం అని దేవుని జ్ఞానాన్ని బట్టి నేను చెబుతున్నాను. కాదంటారా? ఆలోచించండి.

మిక్కిలి బలహీన ఘటంలోనున్న స్త్రీయే తొందరపడి, స్వయం నిర్ణయాధికారం చేసి పురుషునికి లోబడవలసినది, సాటియైన సహకారిగా ఉండవలసినది, భర్తమీద అధికారం చెలాయించింది. ఆ తర్వాత హాగరును, ఆమె కుమారున్ని తన భర్తచే తనే వెళ్ళగొట్టించింది అంటే అబ్రాహాము ద్వారా సృష్టిలోని మానవులకు, సృష్టి నాశనానికే నాంది పలికింది ఒకనాటి నారీయేనని మనం ఇపుడు మరువవద్దు. తర్వాత శారా మారి తన యజమానికి లోబడి మంచి ఇల్లాలుగా దేవుడిచేత సాక్ష్యం (1పేతురు 3:5,6) పొందినా అప్పటికే పరిస్థితి చేయి జారిపోయి జరగాల్సిన అనర్థం జరిగిపోయింది. అదే ఇప్పుడు ఉగ్రరూపం దాల్చింది.

ఇదంతా నా ఊహతోనో, జరుగుతున్న వాస్తవాన్ని బట్టో వ్రాసానని అనుకోకండి దీనికి వాక్యాధారమున్నది. జ్ఞానియైన సొలోమోను వ్రాసిన సామెతలు 30:21,22 "భూమిని వణికించునవి మూడు కలవు. అది మోయలేనివి నాలుగు కలవు. అవేవనగా 1. రాజరికమునకు వచ్చిన దాసుడు. (2) కడుపు నిండా అన్నము కలిగిన మూర్ఖుడు. (3) కంటకు రాలైయుండి పెండ్లియైన స్త్రీ, (4) యజమానురాలికి హక్కు దారురాలైన దాసి.

మొదటి మూడు మనకు అప్రస్తుతము. అయినా మొదటివారు దాసులు (క్రైస్తవులైనవారు) రాజరికానికి వస్తే (అమెరికా జార్జిబుష్, ఇంగ్లాండ్‌లోని బ్లెయిర్ లాంటి వారు) భూమి వణుకుతుంది. రెండవ వాడు సద్దాం హుస్సేన్, ఒసామా బిన్ లాడెన్ లాంటివారు. మూడవది భర్తలుండగానే రాజ్యాధికారం చెలాయించిన పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, ఇండియా ఇంకా అనేక దేశాల, మంత్రులు, ప్రధానమంత్రులు. (ఇలాంటి వారు గతంలో ఉన్నారు, ఇప్పుడు ఉన్నారు, ఇక ముందు ఉంటారు. దీని గూర్చి పూర్తి వివరణ మరోసారి ఇస్తాను.) ఆలోచించిన వారు ఇప్పటికే గ్రహిస్తారు దేవుని వాక్యమెప్పుడు నిరర్థకము కానేరదు. దేవుడు చెప్పాడని జరగడంలేదు, జరుగుతుందని ముందే తెలిసి హెచ్చరిక వ్రాసాడు.

ఇకపోతే భూమిని వణికిస్తూ, అది మోయలేని సంతానాన్ని కని నేటి ప్రపంచ మానవులకు నిద్రలేకుండా చేస్తున్న మహాతల్లి యజమాను రాలికి హక్కుదారురాలైన దాసియైనది హాగరు మాత్రమే (గలతీ. 4:21-31). దీనికి మూలకారణం శారమ్మ తీసుకొన్న నిర్ణయమే. ఆ దాసి సంతానమైన ఇష్మాయేలీయులు నేడు విపరీతంగా విస్తరిస్తూ (కుటుంబ నియంత్రణ లేకుండా)







భూమికి భారంగా మారి, భూమికోసం, భుక్తికోసం తుపాకి పట్టి స్వజనులు, పరజనులని తేడా లేకుండా మతం మత్తులో అందరిని పిట్టలను కాల్చినట్లు కాల్చి చంపుతున్నారు. మానవ బాంబులుగా మారుతున్నారు. జిహాద్‌లపేరిట అగ్రరాజ్యాలని విర్రవీగుచున్న వారికి కూడా కంటిమీద కునుకు లేకుండా వణికిస్తున్నారు.

షోమ్రోను రాజైన ఆహాబు, ఆయన రాజ్యం పతనానికి కారణం అతని భార్యయైన యెజెబెలే కారణం. ఆహాబు తన ద్రాక్షతోటకు ఆనుకొని యున్న నాబోతు ద్రాక్షతోటను తనకిమ్మని అడిగాడు. నాబోతుకాదన్నాడు. ఆహాబు అతన్ని బలవంతంచేయక తిరిగి వచ్చాడు. కాని యెజెబెలు ఊరుకోక రాజును ప్రక్కన ఉండమని చెప్పి అధికారం తన చేతిలోకి తీసుకుని నాబోతును చంపించింది. తర్వాత దైవజనుడైన ఏలియాచేత హెచ్చరించబడి ఎక్కడ నాబోతు రక్తాన్ని చిందించారో అక్కడే వారి రక్తాన్ని కుక్కలు వచ్చినాకాయి. వారి పిల్లల పిల్లలు వారి రాజ్యము కూడా సర్వనాశనం కావించబడింది. (2రాజులు 21,22 అధ్యాయాలు) దీనికి కారణం యెజెబెలు తీసుకున్న నిర్ణయం కాదా? సాటియైన సహాయంగా ఉండవలసిన స్త్రీ తన పురుషుని మీద అధికారం చెలాయించింది. నాటి నుండి నేటివరకు ఎన్నో దేశాల, రాజులు, రాకుమారుల పతనానికి స్త్రీలే కారణం అయ్యారు. చాలామంది పాస్టర్లు, రెవరెండులు, బిషప్పులు స్త్రీ వ్యామోహంలోపడి అనేకమంది భార్యలనుగా చేసుకొని, మరియు వ్యభిచారం చేసి భ్రష్టులై దేవునికి దూరంగా వెళ్ళి అనగా నరకాగ్నికి దగ్గర అవుతున్నారు. నేటి ప్రజాస్వామ్య దేశాలలో కూడా స్త్రీల వలననే ఎంతోమంది పరువును, ప్రాణాన్ని, అధికారాన్ని, పదవులను, ప్రభుత్వాలను కోల్పోతున్నారు. (ఉదా : అమెరికా మాజీ ప్రెసిడెంట్

బిల్‌క్లింటన్ మోనికాలూయిస్‌స్కి వ్యవహారం) ప్రతీదీ వ్రాయాలంటే ఈ పుస్తకం, నా జీవితమే సరిపోదు గనుక ఇంతటితో ఉదాహరణలు ఆపుచున్నాను.

మీరు మీ దైనందిన జీవితాలను ఎలా అనుభవిస్తున్నారో జ్ఞాపకం చేసుకోండి. నేడు మనలో చాలామంది భార్యలు పెట్టే హింసలు భరించలేక భార్యా బాధితుల సంఘాలలో చేరుతున్నారు. మనదేశంలో ఇప్పటికీ భార్యాబాధితుల సంఘాలు ఎన్నో ఉన్నాయి. ఇంకా చాలా రాబోతున్నాయి. కాదనే వారున్నారా? మళ్ళీ ఓసారి బైబిల్ చూద్దాం. "భార్య దొరికిన వానికి మేలు దొరికెను, అట్టివాడు యెహోవా వలన అనుగ్రహం పొందినవాడు" (సామెతలు 18:22). "గృహమును, విత్తమును పితరులిచ్చిన స్వాస్థ్యము, సుబుద్ధిగల భార్య యెహోవా యొక్క దానము" (సామెతలు 19:14) అని దేవుని మనిషి బ్రతుకు పుస్తకంలో వ్రాయిస్తే, నేటి పురుషుడు పెళ్ళయ్యాక అంటున్న మాట లేదా బైబిల్ లోని మాటను చెరిపి తన అనుభవంతో ఏమని చదువుతున్నాడంటే "భార్య దొరికిన వానికి 'తేలు' దొరికెను అట్టివాడు యెహోవా (దేవుని) వలన ఆగ్రహం పొందినవాడు" అని చదువుకొని, దేవునినే నిందించి, అవమానించి, అనుమానించి ఆయనకు దూరమయిపోవుచున్నాడు. ఈ మధ్యనే నాకు బాగా తెలిసిన సీనియర్ సేవకుడు తన భార్యపెట్టే బాధ (ర్యాగింగ్) భరించలేక ఇంట్లోంచి పారిపోయాడు.

ఈ మధ్యనే భార్యా - భర్తలను గూర్చిన జోక్ వచ్చింది. చదివి పాజిటివ్‌గా ఆలోచించండి. ఇండియా నుండి క్రైస్తవులైన ఇద్దరు దంపతులు యెరూషలేము యాత్రకెళ్ళారట. అక్కడ ఉండగానే అతని భార్య చనిపోయింది. అక్కడున్నవారు ఆమె శవాన్ని యెరూషలేములోనే పాతిపెడితే 150 డాలర్లు మాత్రమే







ఖర్చు అవుతుంది, అదే ఇండియాకు తీసుకెళ్ళి పాతిపెడితే 5000 డాలర్లు ఖర్చు అవుతుంది అని చెప్పారు. వెంటనే ఆమె భర్త నేను ఇండియాకే తీసుకెళ్తానన్నాడు. అక్కడివారు ఆశ్చర్యపోయి, ఎందుకు సార్ ఖర్చు దండుగ అన్నాడు. అయితే భర్త వారితో ఇలా అన్నాడు "నేను రిస్క్ తీసుకోదలచుకోలేదండి. ఎందుకంటే "కొన్ని సంవత్సరాల క్రితం యేసుక్రీస్తు అనే వ్యక్తి చనిపోతే ఇక్కడ యెరూషలేములోనే పాతిపెట్టారు కాని ఆయన తిరిగి మూడోరోజున లేచాడు." అందుకే నా భార్య విషయంలో కూడా అదే జరిగితే నేను భరించలేను అని అన్నాడు. ఇది జోకే అయినా చాలా ప్రాక్టికల్‌గా ఉంది గనుక స్త్రీలారా మీ భర్తలు మీగురించి ఏమి ఆలోచిస్తున్నారో ఒకసారి ఆలోచించండి.

అందుకే దేవుడు పౌలు గారి ద్వారా పురుషుల మీద స్త్రీలు అధికారం చెలాయించకూడదు, స్త్రీకి అధికారం ఇవ్వకూడదు, తన భర్తకు లోబడి ఉండాలి అని మరి, మరీ హెచ్చరిక చేశాడు (1తిమోతి 2:12-15, తీతు 2:3-5, 1పేతురు 3:1-2, ఎఫెసి 5:22-31) దీనిని చాలా మంది స్త్రీలు తప్పుగా అర్థం చేసుకొని దేవుడు పురుష పక్షపాతి అని నిందిస్తున్నారు. రాసింది పురుషులనుకొని బాధపడుచున్నారు. రాయించింది పరిశుద్ధాత్మ దేవుడు అని మరిచిపోకండి. కొందరు స్త్రీలు అభ్యుదయ వాదంతో దేవుని మీద తిరుగబడుచున్నారు. స్త్రీని అవమానించాలని కాదు, ఈ సృష్టిలో మన బ్రతుకు క్షేమంగా ఉండాలని, అల్లకల్లోలం కాకూడదని, సమాజం చెడిపోగూడదని ఆశించి ఈబోధ చేశాడని గుర్తుంచుకోవాలి. స్త్రీల మీద చిన్న చూపుకాదిది. దేవుడు స్త్రీకి ఎంతటి బాధ్యతనిచ్చాడో తర్వాత పేజిలలో చూస్తే మీరే (స్త్రీలే) ఆశ్చర్యపోతారు.

ఒకనాడు మన దేశాన్ని పరిపాలించిన ఇందిరాగాంధీ కొన్ని మంచి పనులు చేసినా, ఎమర్జెన్సీ భూతం ఎంత భయంకరమైనదో అందరికి తెలును. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితను గూర్చి ఎంత చెప్పినా తక్కువే. అలాగే పాకిస్తాన్, శ్రీలంకలోనూ, బంగ్లాదేశ్‌లలోను స్త్రీల పరిపాలన ఎలా ఉందో జగమెరిగిన సత్యం. అయితే పురుషుల పరిపాలనలో తప్పులు జరుగడం లేదా? అని అడుగుతారు. ఎన్ని తప్పులు జరిగినా పురుషుడు అందుకోసమే నిర్ణయింపబడ్డారు (ఆదికాం. 3:17-19) గనుక శిక్ష అనుభవిస్తాడు. స్త్రీలు తొందరగా ప్రతిదీ నమ్ముతారు, తొందరగా ఏడుస్తారు, సంతోషిస్తారు, తొందరగా పగబడతారు, త్వరగా మోసపోతారు అది శరీర (మిక్కిలి బలహీనఘటం) నిర్మాణము యొక్క లోపం అని తెలుసుకొనుట మంచిది. ఏ అవసరము కోసం ఒక వస్తువును తయారు చేస్తామో, అది అందుకు ఉపయోగపడేందుకే డిజైన్ చేస్తాం. అది అన్యాయం అనకూడదు. కుమ్మరి తను సృష్టించేపాత్రను బట్టి, మట్టిని వాడతాడు. అవసరాన్ని బట్టి పాత్రలను సృష్టిస్తాడు. అంతేకాని ఆ కుండ నన్నెందుకిలా చేశావు అని కుమ్మరిని అడుగవచ్చా (యెషయా 45:9,10, 64:8).

# గృహంలో స్త్రీ పాత్ర

పురుషునికి ఆ ఇంటిలోని వారందరి పోషణ / సంరక్షణ బాధ్యతనిచ్చాడు. అతను పాస్టర్ అయినా ప్రధానమంత్రి అయినా ‘‘ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన ఇంటివారిని (తల్లిదండ్రులు- భార్యాపిల్లలు) సంరక్షింపక (పోషింపక) పోయినయెడల వాడు విశ్వాస త్యాగము చేసినవాడై అవిశ్వాసికన్నా



సమాజంలో స్త్రీ పాత్ర

చెడ్డవాడైయుండును’’ (1తిమోతి 5:8) ఇంటిని పోషించి, కాపాడే బాధ్యతకోసం పురుషుడు కష్టపడి పని చేయాలి కనుక కోటి విద్యలు నేర్చుకొని సంసారం చేస్తున్నాడు. అతడు సంపాదించినదంతా గృహంకోసమేకదా! అయితే గృహపరిపాలన మాత్రం అతనికివ్వలేదు దేవుడు. గృహం, దాని ఖర్చులు, దానిని నడిపించే శక్తి, ఓపిక పురుషుడికి లేవు గనుకనే ఆ బాధ్యతను స్త్రీకే ఇచ్చాడు దేవుడు. పురుషుడు ఆఫీస్‌లో లేక వ్యాపారంలో 10,12 గంటలు పనిచేస్తే, స్త్రీ ఇంటిలో 24 గంటలు పనిచేయాలి. ఇల్లు-ఇల్లాలు లేక ఇంటిని చూసి ఇల్లాలును అంచనా వేయవచ్చు. ఇల్లాలే ఇంటికి దేవత, ఇంటికి దీపం ఇల్లాలు, అని ఇలారకరకాల సామెతలున్నాయి. ఇవన్నీ ఎక్కడ నుంచొచ్చాయో తెలుసా?

ఇంకొక ముఖ్య విషయం చాలామంది ఆడవాళ్ళు మమ్మల్ని వంటింటి కుందేళ్ళుగా చేశారు అని తెగ బాధపడుతూ, పురుషాధిక్యమంటూ గోల చేస్తున్నారు. ఇంట్లో ఉండే స్త్రీకి ఉన్న బిరుదు కుందేలు కాదు ‘‘హోమ్ మినిస్టర్’’ అని తెలుసా? గృహానికి పులి. నిజంగా ఇంట్లో ఉండి గృహాన్ని దిద్ది, పిల్లల్ని చదివించి, భర్తకు సపర్యలు చేసి తన జన్మను సార్థకం చేసుకొన్న స్త్రీలు ధన్యులు వారికి దేవుడు అప్పగించిన పనిని నెరవేరుస్తూ... ఆయనను సంతోషపెడుతున్నారని అని చెప్పక తప్పదు.‘‘కాబట్టి యవ్వన స్త్రీలు వివాహము చేసికొని పిల్లలను కని గృహపరిపాలన జరిగించుచు, ప్రవర్తనయందు భయభక్తులుగల వారైయుండవలెననియు, దేవుని వాక్యము దూషింపబడకుండునట్లు, యవ్వన స్త్రీలు, తమ భర్తలకు లోబడియుండి, తమ భర్తలను - శిశువులను ప్రేమించు వారును, స్వస్థబుద్ధిగలవారును, పవిత్రులను, ఇంట ఉండి పని

చేసుకొనువారును మంచివారునై ఉండవలెనని బుద్ధి చెప్పుచు, మంచి ఉపదేశము చేయువారునై యుండవలెనని బోధించుము" (తీతు 2:3-5).

పై రెండు వాక్యభాగాలలో స్త్రీల బాధ్యతను బాగా గుర్తు చేశాడు దేవుడు. పెళ్ళి చేసుకొని భర్తలను ప్రేమించి, వారికి లోబడి పిల్లలనుకని వారిని వాక్యంలో ప్రేమించి దేవుని సంకల్పాన్ని నెరవేర్చుటలో తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని చెపుతున్నాడు. మాతృత్వంలోనే ఉంది ఆడజన్మ సార్థకం అని కవులెందుకన్నారో ఇప్పటికైనా అర్థం చేసుకోండి. ఇది దేవుని ఆజ్ఞ, ఆశీర్వాదం. స్త్రీకి దేవుడిచ్చిన సమానాధికారం, బాధ్యత.

సృష్టి కార్యానికి మూలం స్త్రీ. ఎందుకంటే గృహంబాగుంటేనే ఊరు బాగుంటుంది, ఊరు బాగుంటేనే దేశం బాగుంటుంది, ప్రపంచం బాగుంటుంది. గనుకనే ప్రపంచం, సమాజం క్షేమంగా ఉండాలంటే సమాజంలో స్త్రీదే ప్రధాన బాధ్యత అని అర్థం అవుచున్నది. కాని నేటి స్త్రీ గృహపరిపాలనను వదిలి, రాజ్యపాలన కోసం అర్రులు చాస్తుంది. బజారులో ఉండవలసిన పురుషుడు ఇంట్లోకి, ఇంట్లో ఉండాల్సిన స్త్రీ బజారుకెళ్తుంది. చంకలో బ్యాగువేసుకొని బ్యాంక్‌కో, ఆఫీస్‌కో, రాజరికానికో వెళితే రోడ్డుమీద ప్రతివాడు స్త్రీనే చూస్తున్నాడు, ఈరోజుల్లో స్త్రీలు స్త్రీలనే చూస్తున్నారు, పురుషుడు స్త్రీలనే చూస్తున్నాడు. ప్రతిదానికి స్త్రీ కేంద్ర బిందువైంది గనుక ఆఫీసుల్లో ఆడవారి మీద అత్యాచారాలు, అసభ్య కరమైన ప్రవర్తనలు ఎక్కువైనాయి. అవునోకాదో ఒకసారి సీరియస్‌గా ఆలోచించండి. జనాలు సుఖానికి అలవాటుపడి ఇద్దరు ఉద్యోగస్తు లవుతూ ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఈ విషయంలో ప్రత్యక్షంగా, నష్టాన్ని అనుభవిస్తున్న ప్రత్యక్ష సాక్షిని నేనే. అయితే







నా అనుభవాన్ని బట్టో, ఇతరుల అనుభవాలను బట్టో దీనిని వ్రాయడం లేదు. దేవుని ఆలోచనను, జ్ఞానాన్ని బట్టే ఈ విషయం వ్రాస్తున్నాను. ఇద్దరు ఉద్యోగాలు చేసేవారి పిల్లలు ఎలా అవుతున్నారో లేదా రెసిడెన్షియల్ స్కూల్లో వేస్తే, ప్రేమలేనివారుగా తయారు అవుతున్నారు. ఇంట్లో తల్లి ఉండి తమ పిల్లలను పెంచి చూడండి ఎలా తయారవుతారో, మీరే చెప్పగలరు. స్త్రీలు ఉద్యోగం చేస్తున్నారు గాబట్టే నిరుద్యోగ సమస్య పెరిగిందని ఎవ్వరూ ఆలోచించడం లేదు. నిజానికి ఇంట్లో చేసే ఉద్యోగమే గొప్పది సంవత్సరానికి 365రోజులు ఏ సెలవు లేక పనిచేసేది అసలైన ఉద్యోగం అని మరిచిపోతున్నారు. అవసరము లేకున్నా స్త్రీలు ఉద్యోగం చేస్తున్నారు కాబట్టే నిరుద్యోగం పురుషులలో పెరిగింది గనుకనే సమాజంలో దొంగతనాలు, దోపిడీలు పెరిగి గందరగోళంగా అవుతుంది. నిరుద్యోగ సమస్య పెరగడానికి ఇదొక కారణం కాదా! ఒకసారి అందరూ ఆలోచించండి.

పురుషులు చేయడంలేదు గనుకనే మేం ఉద్యోగం చేయాల్సి వచ్చింది. అని అనేకమంది అయిష్టంగానే ఉద్యోగం చేస్తూ కష్టాలు అనుభవిస్తున్నారు. దీనికి పునాదిపడి చాలా ఏళ్ళయింది మరలా దానిని యథాస్థితికి తీసుకొని రావాలి ఎవరి పని వారు చేస్తే ఏ గొడవ ఉండదు గనుకనే పురుషుడు తన బాధ్యతను నెరవేర్చాలి. చిన్నపుడు బడిలో చదివిన చాకలివాని "గాడిద - కుక్క" కథ గుర్తుకొస్తుంది. ఇప్పటికైనా సమాజం ఇంకా చెడిపోకుండా ఉండాలంటే మర్డర్‌లు, మానభంగాలు, విడాకులు పెరగకుండా ఉండాలంటే అది స్త్రీల చేతులలోనే అనగా వారి నడతలు, ఆలోచనలు, వేషభాషలలోనే ఉంది. జాగ్రత్తగా ఆలోచించండి అవునో కాదో మీరే చెప్పగలరు.

"జ్ఞానవంతురాలు తన ఇల్లుకట్టును, మూఢురాలు తన చేతులతో తన ఇల్లు ఊడబెరుకును" (సామెతలు 14:1)

"గుణవతియైన భార్య (ధనవతి కాదు) దొరుకుట అరుదు, అట్టిది ముత్యంకంటే అమూల్యమైనది." (సామెతలు 31:10-31)

ఈ మధ్యనే భారత దేశంలో స్త్రీలకు రాజ్య పరిపాలనలోను 33% రిజర్వేషన్ కోరుతున్నారు. ఇప్పటికే ఉద్యోగాలలో దానిని సాధించారు. స్త్రీ రాజ్యాధికారాన్ని కోరడం సైతాను సామ్రాజ్య విస్తరణ, దైవాధికార ధిక్కరణ కాదా? ఆలోచించండి. రాజరికం, ఉద్యోగం చేసే వారితో పాటు, ఉద్యోగం చేయక పోయినా కూడా ఇంట్లో ఉండే స్త్రీలకు మంచిబుద్ధి లేకపోతే, తన భర్తకు నెమ్మది నియ్యకపోతే అతడు ఉద్యోగంచేసే ఆఫీస్‌లో గొడవలు చేసి సమాజంలో అల్లరికి కారణమవుతున్నారు. ఇంట్లో బాగుంటేనే బయటబాగుంటుంది గదా. ఇంట్లో భార్య గొడవ చేస్తే ఆఫీసులో ఆరోజు గొడవచేసే వారెందరో ఉన్నారు. ఆత్మ విమర్శ చేసుకొని ఆలోచించండి. దేవుని మాటను దిక్కరించుట హవ్వతో ప్రారంభమైనది. దానిని గుర్తుంచుకొని ఇశ్రాయేలు కన్యకకు ఒక హెచ్చరిక చేశాడు దేవుడు. అది ఇప్పుడు అందరికి అంతటా వర్తిస్తుంది కూడా!

"కుమారీ, ఆలోచించి చెవియొగ్గుము నీస్వజనమును, నీతండ్రి ఇంటిని మరువుము" (కీర్తన 45:10).

ఇప్పుడు చెప్పండి నేడు 90% గృహాలలోని స్త్రీలు లేక భార్యలు తన భర్త ఇంటి వారిని, వారి బంధువులను బాగా చూసుకొంటుందా? తన తల్లిదండ్రులను వారి తరుపున బంధువులను బాగా చూస్తుందా! ఆలోచించండి. తన వారిని







బాగా చూడనందుకే ఎన్నో కుటుంబాలలో భర్తలకు తమ భార్యతో గొడవలు వస్తున్నాయి గదా! కాదనేవారు ఉన్నారా?

భర్త తరుపువాళ్ళను తక్కువగా చూసే వాళ్ళే ఎక్కువమంది ఉన్నారని నా పరిశీలనలో వెల్లడయింది. దీంట్లో ఎంతో చదువుకున్నవారు, చదువుకోని వారైనా కూడా ఉన్నారు. ఇలా ఎందుకు జరుగుతుంది. దీనికి పరిష్కారమార్గము లేదా? తప్పు ప్రతి కోడలిదేనా అని బాగా ఆలోచించి అనేకులను ప్రశ్నించాను. నాకు దొరికిన, లేదా నచ్చిన ఒక పరిష్కారం ప్రకారం - జరుగుతున్న వాస్తవం ఏమిటంటే. తన కోడలు ఇంటికి వచ్చిన అత్తలు, ఆడపడుచులు తమ అధికారం చెలాయిస్తూ, హక్కుగా కోడలే అన్ని చాకిరీలు చేయాలని దభాయిస్తూన్నారు అని చాలామంది కోడళ్ళు కంప్లయింట్ చేశారు. అదే ఆ కోడలమ్మ తల్లిగాని, అక్కా చెల్లెలు గాని వస్తే వారు తమ బిడ్డను, చెల్లిని కూర్చోబెట్టి అనగా రెస్టు ఇచ్చి ఇంట్లో పనంతా చేస్తారుగాబట్టి, మిక్కిలి బలహీన ఘటమైన ఆడ శరీరం తనను ప్రేమించిన వారినే ప్రేమిస్తుంది తన వాళ్ళను మాత్రమే బాగా చూసుకొని, అత్త వారింటివారు ఎప్పుడెళ్ళిపోతారు దేవుడా అని ప్రార్థిస్తున్నారు. కోడలు దగ్గర దబాయించే ప్రతి తల్లి, తన కూతురు ఇంటికెళ్ళి మాత్రం అక్కడ అన్ని పనులు చేసిపెడుతుంది. ఇదే స్త్రీలకు అర్థం కాని చిక్కు ప్రశ్న. స్త్రీ తనకు తెలియకుండానే మరొక స్త్రీకి శత్రువుగా మారిపోతుంది. ఈ పరిష్కారం ఎంత వరకు సబబుగా ఉందో అర్థం చేసుకొని, గ్రహించి సమస్యను సరి చేసుకొనగలరు. అయితే ఒక్కమాట నీ శత్రువును కూడా ప్రేమించమన్న దేవుని మాటకు లోబడి భర్తను కన్న అత్త వారింటిని ప్రేమించకపోతే దేవుడి శిక్షకు గురికాక తప్పదు సుమా. అత్తమామలు రాగానే నా సంసారాన్ని

దోచుకు తినేవాళ్ళొస్తున్నారని ఆందోళన చెందేవారు మరికొందరు. నీ సంసారమా? ఇంతకు నీ భర్త ఈరోజు ఇలా ఉండడానికి కారణం నీవేనా? ఆలోచించు సోదరీ! మన సంసారం అని ఆలోచిస్తే అద్భుతంగా ఉంటుంది గదా! అవతల వాళ్ళు మనలను ప్రేమించకపోయినా, క్షమించకపోయినా వారిని మరి ఎక్కువగా ప్రేమించడమే దైవత్వము, దైవభక్తి గలదన్న దానికి నిదర్శనం.

దేవుడు ప్రతి స్త్రీతో తన స్వజనమును మరచిపో అంటే మరి ఎక్కువగా తన వారినే బాగా చూస్తుంది. ఏ కోడలు తన అత్తమామవలను, తల్లిదండ్రులుగా చూస్తుందో చెప్పండి? అలాగే ఏ అత్తమామలు తన కోడలిని కూతురులా చూస్తున్నారో గుండెలమీద చేయివేసుకోండి, ప్రతి కోడలు ఒకపుడు అత్తకావాల్సిందేనని, ప్రతి అత్త ఒకప్పుడు కోడలేనని మరచిపోయి స్త్రీకి, స్త్రీయే శత్రువుగా మారిపోయింది. తను కోడలిగా ఉన్నప్పుడు అనుభవించిన బాధలను, తన కోడలిమీద ప్రయోగించి కసి తీర్చుకుంటున్నారే తప్ప జరిగిన తప్పును సరిదిద్దడానికి ప్రయత్నించడం లేదు. అందుకే ఈ సమాజం కుళ్ళిపోతుంది. ఈ వ్యవస్థ మారాలంటే దేవుని వాక్యానికి విలువనిచ్చి రాబోయే తరాన్ని కాపాడాలనే తపన, జరిగిన, జరుగుచున్న తప్పులను దిద్ది, జరుగబోయే తప్పులను ఆపాలి. అది స్త్రీల వలననే జరుగుతుంది. చట్టాలు, కోర్టులు వీటిని మాన్పించలేవు. దేవుడు కూడా మనిషికి స్వతంత్రాన్నిచ్చాడు గనుక నిశ్చేష్టుడై చూస్తున్నాడు. ఏ స్త్రీ కుళ్ళిన సమాజాన్ని మారుస్తుందోనని ఎదురుచూస్తూ, తన చిత్తాన్ని బయలుపరుస్తూనే ఉన్నాడు. మరియు తనకిష్టమైన చీరనో, నగలో కొనలేదని ఇంట్లో అల్లరి చేసేవారు మరికొందరు, తమ కోర్కె తీర్చకపోతే భర్తకోర్కెను తీర్చక అతడు బజారునపడితే మళ్ళీ గొడవ చేసేవారు మరికొందరు.







ఒకసారి పరిశుద్ధ వివాహము చేసుకొన్న రిబ్కాను గూర్చి ఆలోచిస్తే ప్రధానము అయిన వెంటనే, తన భర్త సేవకుడైన ఎలియాజరుతో తన అత్తవారింటికి వెళ్ళిపోయి, ఎప్పుడు తనతల్లిగారింటి గూర్చి ఆలోచించలేదు. పొలములో ఇస్సాకును చూసి, ముసుగు వేసుకొని అత్తగారింటికి, వెళ్ళి తన భర్తకు లోబడి ఆశీర్వదించబడినది. (ఆదికాం. 24:54-67) ఇది చెప్పగానే కాలం మారిందండీ అంటారు కదూ. మారింది కాలమా? మనుషులా? కాలం అలాగే ఉంది అది ఎన్నడు మారదు. మారిన మనుషులే తిరిగిమారాలి? ఇప్పటికైనా మారటానికి ప్రయత్నించాలి. ఇది దేవునికోసం, తమ ఇంటి బాగుకోసం, తన పిల్లల క్షేమంకోసం, తన బాగుకోసమేనని ప్రతి స్త్రీ ఆలోచించాలి. పిల్లలను బాగుచేసి, విద్యాబుద్ధులు నేర్పి దేవునియెదుట నిలబెట్టే బాధ్యత స్త్రీకే ఇచ్చాడు. దేవుని సంకల్పం నెరవేర్చుటలో పెద్ద బాధ్యత స్త్రీలదే. భర్తను, పిల్లలను పెంచే కార్యక్రమం చాలాపెద్దది. వంటింటి కుందేలని బాధపడుతున్నారు కాని వంట - ఇంటి బాధ్యత ఎంతగొప్పదో, ఎంత బాధ్యతతో కూడినదో దానిని రుచిచూసి అనుభవిస్తున్న వారికే తెలుసు. ఇంట్లో వారి సేవ వదిలేసి సమాజసేవ అని తిరిగే వారిది ఎలాంటి భయంకరమైన అనుభవమో వారే చెప్పాలి. లేదా జరిగిన జరుగుచున్న చరిత్రను చూసైనా ఆలోచించండి. భర్త, పిల్లలతో తన ఇంటినే స్వర్గంగా మార్చి, సమాజాన్ని దేవాలయంగా మార్చే ఇల్లాలు నిజంగా ఆ ఇంటి దేవత అని పెద్దలు చెప్పారు గదా! ''తల్లి తీరు పిల్లలు - ఇల్లు తీరు వాకిలి'' అనే సామెతను గుర్తుచేసుకోండి.

క్రీస్తుబోధను విని ఆశ్చర్యపడిన ఓ స్త్రీ ఆయన తల్లిని ఏమందో తెలుసా? ఆయన ఈమాటలు చెప్పుచుండగా,

జనసమూహములోనున్న యొకస్త్రీ ఆయనను చూసి - నిన్ను మోసిన గర్భమును, నీవు కుడిచిన స్తనములును ధన్యములైనవని కేకలు వేసి చెప్పగా (లూకా 11:27) క్రీస్తును దేవునికి సమర్పించడంలో ఆయన తల్లిపాత్ర ఎంత ఉందో ఆలోచించండి అలాగే తిమోతి విశ్వాసంలో అంతగా స్థిరపడడానికి కారణాన్ని పౌలు వివరిస్తూ... “ఆ విశ్వాసము మొదటి నీ అవ్వయైన లోయిలోనూ, నీతల్లియైన యునీకేలోనూవసించెను, అది నీయందు సహ నివసించుచున్నదని నేను రూఢిగా నమ్ముచున్నాను” (2తిమోతి 1:5) ఇలా ఎంతోమంది స్త్రీలు తమ పిల్లలను పెంచి దేవుని సంకల్పాన్ని (ఎఫెసీ 1:4-6) నెరవేర్చుటలో పాలు పంచుకొని, జీవగ్రంథములో పేరు లిఖించుకొని పరలోకాన్ని స్వతంత్రించుకొన్నారు. భూమి మీద ఉన్నప్పుడే పరలోకాన్ని రుచిచూశారు. శిశు ప్రసూతి ద్వారా స్త్రీ రక్షింపబడుట అంటే ఇదే తను పిల్లలను కనకపోయినా అనేకమందిని దేవునికోసం కనడమే ఆమె రక్షణకు కారణం (1తిమోతి 2:15) ఉదా : పౌలు ఒనేసిమును కనడం (ఫిలేమోను 10). పిల్లలను దత్తత తీసుకొని వాక్యంలో పెంచి క్రీస్తు ద్వారా దేవుని యెదుట పరిశుద్ధులుగా నిలబెట్టినా గొడ్రాలయినా రక్షింపబడుతుంది. దేవుడు అన్యాయస్తుడు కాడు. పిల్లల పెంపకమే స్త్రీ ప్రథమ కర్తవ్యము. కాబట్టి తండ్రి చచ్చినా తల్లి ఉండాలి అంటుంది లోకం. సమాజంలో స్త్రీకున్న బాధ్యత, గౌరవం చాలా గొప్పది.

దేవుని మాటలు విని దేవలోకంలో స్థానం సంపాదించుకోవాలనే వాళ్లకే ఈ మాటలు చెబుతున్నాను. నేను చెప్పింది మిమ్మల్ని నమ్మమని బలవంతం చేయటంలేదు.. నాకేమి స్త్రీలమీద ద్వేషం లేదు. నేను కూడా ఒక స్త్రీకి కుమారుడను, ఒక స్త్రీకి



16



భర్తను, ఒక కుమార్తెకు తండ్రిని, కేవలం బైబిల్‌లో దేవుడు చెప్పిన దానిని మరోసారి గుర్తుచేసానంతే. లోకాన్ని చూసి, లోకాశలకులోనై, లోకంలో ఉన్నవారిలాగే సుఖ - భోగాలు (లగ్జరీ) అనుభవించాలని గృహపరిపాలనను కాదని రాజ్యపాలనకెళుతారో, ఉద్యోగాలలో చేరి అసభ్యకర చూపులు, అభ్యంతరకర పరిస్థితుల నెదుర్కొని బాధననుభవిస్తారో మీకే వదలి వేస్తున్నాను.

తేది : 06-2010 మొదటివారం నాడు సాక్షి పేపరు ఫ్యామిలిలో ఒక వార్త వచ్చింది. అమెరికాలోని ఒక స్త్రీకి తన అందమే శత్రువుగా మారి ఉద్యోగాన్ని కోల్పోయింది. ఆమె మామూలుగా మేకప్ లేకుండా సాదా దుస్తులతో ఒళ్ళంతా కప్పుకొని డ్యూటీకొచ్చినా ఆఫీసులోని అందరి మగవాళ్ళ మతులు భ్రమించి ఏ పని చేయలేకపోతున్నామని యాజమాన్యాన్ని అభ్యర్థించి ఆమెను ఉద్యోగంలోంచి తీసేయించారట. నా అందం దేవుడిచ్చింది గనుక నా తప్పు లేదు. నా ఉద్యోగం నాకివ్వండి అని కోర్టుకెక్కింది. స్త్రీకి అందాన్నిచ్చింది తమ స్వపురుషులకు వాంఛ కలుగడానికే. దాంతో సంసారం చేసి పిల్లలను కని దేవుని చిత్తాన్ని నెరవేర్చాలనేది దేవుని సంకల్పం.

ఆదాము తన భార్య తప్పు చేస్తే ఆమెను పరలోకానికి నడిపించాలనే ప్రేమతో తన తండ్రియైన దేవుని ఆజ్ఞను అధిగమించి మారుమాట్లాడకుండా ఆ పండు తిన్నాడు. ఒక వేళ ఆయన పండు తినకపోతే, హవ్వకే శిక్షపడేది గదా! తన భార్యకోసం తను రిస్కు తీసుకున్నాడు. అనగా ఏక శరీరమవడం కోసం తన తల్లి, తండ్రి అయిన దేవున్ని విడిచి తన భార్యను హత్తుకున్నాడు గనుక స్త్రీ తన భర్తకు లోబడి, సాటియైన సహకారిగా ఉండాలి. అదే ఆదాము ముందు తిని తర్వాత హవ్వకిస్తే అక్కడెంత భయంకరమైన

గోలపుట్టేదో ఇపుడనుభవిస్తున్న ప్రతి ఒక్కరికి అర్ధం అయి తీరుతుంది. పడిపోతున్న స్త్రీ జాతిని రక్షించాలనే ఈ మాటలను దేవుడు వ్రాయిస్తున్నాడని ఆలోచించిన వారే ధన్యులు.

మొదటి స్త్రీతోనే ఈ విశ్వవినాశనానికి నాంది పడింది గనుక, ఆ స్త్రీ ద్వారానే విశ్వపరిరక్షణ కార్యక్రమాన్ని దేవుడెన్నుకున్నాడని, చెడగొట్టిన వారికే, దానిని బాగుచేసే భాగ్యం ఇచ్చాడని సంతోషించండి. ఇక క్రైస్తవ సంఘంలో స్త్రీకి ఇంకా ఎంతమంచి స్థానం ఇచ్చాడో చూద్దాం.

## "సంఘంలో స్త్రీ పాత్ర"

హవ్వమాటవిని ఆదాము చేసిన అతిక్రమము వలన శాపానికి గురైన ప్రకృతిని, పాపానికి గురైన మానవాళిని అనగా సమాజాన్ని తిరిగి శాపవిమోచన గావించి, మనుషులను పాపము నుండి విడుదల చేయించుటకు దేవుడు కడపటి ఆదాము అయిన క్రీస్తు ద్వారా తనదైన రాజ్యాన్ని లేక నవసమాజాన్ని, పరలోక రాజ్యాన్ని అనగా సంఘాన్ని భూమి మీద స్థాపించాడు (అపో.కా. 2వ అధ్యాయం). ఆ సంఘం / రాజ్యంలో మాత్రం స్త్రీ పురుష బేధాన్ని పాటించలేదు. తన రాజ్య విస్తరణలో స్త్రీ-పురుషులిద్దరికి సమాన భాగస్వామ్యాన్ని ఇచ్చాడు. "క్రీస్తులోనికి బాప్తిస్మంపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని, గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని - స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు, ఏసుక్రీస్తునందు మీరందరు ఏకముగా ఉన్నారు." (గలతి. 3:26-29). క్రీస్తు రక్తంలో విమోచింపబడి ఆయనకు రాజులైన యాజకులుగా ఉండమని అందరిని కోరుతున్నాడు. కుమారులు అనగానే పురుషులని,







సహోదరులని, అనుకొని సహోదరీ మణులు లేరని అనడం అన్యాయం. ఆత్మలకు లింగబేధం లేదు గనుక వ్యాకరణములో (గ్రామర్‌లో) అందరం కుమారులమే ఇది భాషా ప్రయోగమే తప్ప మరిఏమి లేదు. "కుమారులు దేవుడనుగ్రహించు స్వాస్థ్యము (కీర్తన 127) అనగానే విద్యావిహీనులు పురుషులను కంటేనే మోక్షము అనే తప్పుడు బోధ చేశారు. ఇది ఇంగ్లీషులో పిల్లలు (Children) అని ఉంటుంది. ఆడ పిల్లయినా, మగపిల్లవాడయినా దేవుడిచ్చే బహుమానమే, స్వాస్థ్యమే దేవుని దృష్టిలో అందరిది కుమారత్వమే. శరీర నిర్మాణంలో మాత్రమే ఆడ, మగ అని తేడా ఉంది అంతే. శరీర నిర్మాణం, గుణంబట్టే ప్రవర్తన ఆధారపడి వుంది.

"వారు కలసి యొక సంవత్సరం అంతయూ సంఘంలో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి, మొట్టమొదట అంతియొకయలోని శిష్యులు క్రైస్తవులనబడిరి" (అపో. కా. 11:26) ఇక్కడ క్రైస్తవులు అని పురుషులనే అన్నారా? అందులో స్త్రీలు లేరా? ఇప్పుడు స్త్రీలను క్రైస్తవులు అనాలా? వద్దా? క్రీస్తును నమ్మినవారంతా క్రైస్తవులు, క్రీస్తుకు శిష్యులే. క్రీస్తు ఇచ్చిన ఆజ్ఞలు అందరు పాటించాలా? కేవలం పురుషులకేనా? ఆలోచించండి. స్త్రీ-పురుషులకు ప్రత్యేకంగా చెప్పిన వాటిని మాత్రమే ప్రత్యేకంగా తీసుకోవాలిగాని కామన్‌గా చెప్పినవి అందరూ తీసుకోవాలి. స్త్రీలు వాక్యము చెప్పకూడదని, స్త్రీకి స్త్రీలు మాత్రమే బోధించాలని, మందిరాలలో పరిచర్య మాత్రమే చేయాలని సాతాను అనుచరులు రూల్సు పెట్టి, సువార్త త్వరగా ప్రకటింపబడకుండా, క్రీస్తు రాకడను ఆలస్యం చేయిస్తూ, నరకానికెళ్ళే వారి సంఖ్యను పెంచుతున్నారు. "మరియు ఈ రాజ్య సువార్త సకల జనుల సాక్ష్యార్ధమై లోకమంతట ప్రకటింపబడును. అటు తరువాత అంతము వచ్చును" (మత్తయి

24:14) తన అంతము రాకుండా అపవాది తన ఆయుష్షును పెంచుకోవడానికి, వాక్యాన్ని తన శిష్యుల చేత వక్రీకరించింది, ఇప్పటికీ అనేకులను మోసగించుచున్నది.

"కాబట్టి మీరు వెళ్ళి, సమస్తజనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయూ, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి బాప్తీస్మమిచ్చుచూ. నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి (నమ్మిబాప్తిస్మం పొందిన వారందరికి - గలతి 3:26-28) బోధించండి" (మత్తయి 28:18-20) యేసుక్రీస్తు యూదుడు, ధర్మశాస్త్రమును నెరవేర్చాలి గనుకనే పాత నిబంధన ప్రకారంగా పురుషుడు యాజకత్వం చేయాలి కాబట్టి తన 12మంది శిష్యులనుగా పురుషులను మాత్రమే ఎన్నుకొన్నాడు. అయితే చనిపోయి తిరిగి లేచి సర్వాధికారం పొందాక (శరీరంతో ఉన్నప్పుడు అతని మీద ధర్మశాస్త్రం అధికారం చేసిందని మరచిపోకండి) అందరిని శిష్యులను చేయమన్నాడు. అందరూ అన్ని ఆజ్ఞలను పాటించాలని చెప్పాడు. ఇదే సిలువ వేయబడిన క్రీస్తుబోధకు సిలువ వేయబడక ముందున్న క్రీస్తు బోధకున్న తేడా. అపోస్తలులు, శిష్యులు లోకానికెళ్ళి సువార్త చెప్పితే నమ్మిన వారు (స్త్రీలైనా - పురుషులైనా) ఈ ఆజ్ఞలను వారికి చెప్పాలి, ఇలా అందరూ చెప్పినారు గనుకనే ఈరోజు ఇన్ని కోట్లమంది క్రైస్తవులు కాగలిగారు. అందరూ ఆయన ఆజ్ఞలను పాటిస్తేనే క్రీస్తురాజ్యం విస్తరిస్తుంది. అని ఆలోచించి చెప్పాడు ప్రభువు.

ఇంత గొప్ప అద్భుతమైన మార్గాన్ని, అనగా దేవుని ఆజ్ఞను పురుషులైన బోధకులు (పోప్‌లు, ఫాదర్‌లు, రెవరెండులుగా పిలువబడుతున్న బోధకులు) బయటికి రానివ్వలేదు. స్త్రీలు సువార్త



18



చెప్పడమే కాదు. తమ బోధ విన్న వారందరికీ బాప్తిస్మమివ్వాలనే క్రీస్తు ఆజ్ఞను కూడా తొక్కి పట్టారు. ఒక ఊరిలోకెళ్ళి ఒక స్త్రీ సువార్త చెబితే ఆ ఊరులోని వారు క్రీస్తును నమ్మి హృదయంలో నొచ్చుకొని ఇపుడేం చేయాలని అడిగితే ఆమె మా భర్తను గాని, మా పాస్టర్ గారిని తీసుకొస్తాను ఆయనతో బాప్తిస్మం తీసుకోండి అని చెప్పాలా? ఈమెవెళ్ళి వారిని తీసుకొచ్చేలోగా వారు చనిపోతే, లేదా ఈమె, వారిబోధకుడు చనిపోతే రక్షణ కార్యక్రమానికి దెబ్బకాదా? వారు నరకానికి వెళ్ళాలా? బోధవిన్న వెంటనే తడవు చేయకుండా ప్రతీవారు బాప్తీస్మం తీసుకోవాలనే (అపో.కా. 22:16) ఆలోచనతోనే శిష్యులైన వారంతా (స్త్రీలు కూడా) బాప్తీస్మం ఇవ్వాలని ఆజ్ఞాపించాడు. అనగా స్త్రీలు బోధించడమే కాదు, బాప్తీస్మము కూడా ఇవ్వవచ్చు అనేది సిలువ వేయబడిన క్రీస్తు బోధ. ఇది సర్వలోకములో ఉన్న అన్యులు, క్రైస్తవులుగా మారినపుడు పాటించి తీరవలసిన ఆజ్ఞ. దీనికి ఎన్ని వక్రభాష్యాలు చెప్పినా, మరో రిఫరెన్సు చూపినా ఆజ్ఞాతిక్రమమే.

తన ఇంట ఉన్న సంఘములో (రోమా 16:4, 1కొరింథి 16:16) అకుల, ప్రిస్కిల్ల (స్త్రీ) అనువారు అపొల్లో అనే యూదున్ని చేర్చుకొని అతనికి దేవుని మార్గమును (క్రీస్తు ఆజ్ఞలను) పూర్తిగా విశదపరిచారు (అపో.కా. 18:26) ఇక్కడ స్త్రీ ఒక పురుషునికి సువార్త చెప్పిందా? లేదా? అదీ ఇంట్లో అంటారనే ఇంట్లోనే సంఘం ఉందని, సంఘంలో స్త్రీ బోధ చేయవచ్చని క్రీస్తు సంఘానికే (రోమా 16:14) వ్రాసాడు. నేను మెస్సియాను కనుగొన్నానని సమరయస్త్రీ వారి ఊరి వారందరికీ చెప్పగా వారు నమ్మారు (యోహాను 4:27-39) "అవును, నిజమైన సహకారి ఆ స్త్రీలు క్లెమంతుతోను, నా ఇతర సహకారులతోను సువార్తపనిలో నాతోకూడా ప్రయాసపడినారు

గనుక వారికి సహాయం చేయమని నిన్ను వేడుకొనుచున్నాను. ఆ సహకారుల పేర్లు జీవగ్రంథమందు వ్రాయబడియున్నవి'' (ఫిలిప్పీ 4:3) ''.... స్త్రీలు మంచి ఉపదేశమును చేయువారునై ఉండవలెననియు బోధించుము (తీతు 2:5) ప్రపంచంలో క్రీస్తు ఉపదేశమును మించిన మంచి ఉపదేశము ఎక్కడైనా, ఏదైనా ఉన్నదా? మంచి ఉపదేశమంటే క్రీస్తుబోధనే కదా? స్త్రీలు క్రీస్తుబోధ చేయాలని ఇక్కడ వ్రాయబడి ఉన్నది. ''ఉత్తమమైన వాటిని గూర్చి సువార్తను ప్రకటించు వాని పాదముల అని గాక సువార్త ప్రకటించు వారి పాదములెంతో సుందరములైనవి'' అని వ్రాయబడింది (రోమా 10:16). స్త్రీల పాదములు సుందరమైనవిగా దేవునిచేత చేయబడవద్దా? క్రీస్తు సంఘమా, సహోదర (బ్రదరన్) సంఘమా ఒకసారి ఆలోచించండి.

ఇక్కడ ఒక అతి సామాన్య విషయాన్ని చెబుతాను జాగ్రత్తగా ఆలోచిస్తే మీరే ఆశ్చర్యపోయి, ఆనందిస్తారు. ''యేసు దేవుని కుమారుడని, ఆయన రక్తము మాత్రమే ప్రతిపాపము నుండి మనలను పవిత్రు లనుగా చేస్తుంది.'' అనే బోధనేటి స్త్రీదా? పురుషునిదా? ఇదేమైనా మనస్వంత బోధా? కాదే మత్తయి, మార్కు, లూకా, యోహాను, పౌలు గార్లు వ్రాసిన సువార్తనే మనం బోధించి, వివరిస్తున్నామే తప్ప. మన (స్త్రీదిగాని, పురుషుడిదిగాని) గొప్పతనమేమిలేదు. ఇప్పటికి అపోస్తులులు బోధించిన సువార్తనే అనగా వారే సువార్తను మన ద్వారా ప్రకటిస్తున్నారు. అవునా? కాదా? మత్తయి సువార్త 28:18-20వ వచనం అని ఒక స్త్రీ చెప్పినా, పురుషుడు చెప్పినా అది మత్తయిదే కాని మనది కాదు! ఇలా వారే ఇప్పటికి సర్వలోకానికి సువార్త ప్రకటిస్తున్నారు. దేవుని వాక్యం ఇంత గొప్ప అవకాశాన్ని స్త్రీలకిచ్చినా మరి సంఘంలో స్త్రీ







మౌనంగా ఉండాలనే బోధ ఎందుకొచ్చిందో ఆలోచించండి. ఒకనాడు తుయతైర పట్టణం (యూరఫ్ ఖండం) లోని లూదియ అనే స్త్రీ ద్వారానే నేటి ప్రపంచానికి (అన్యులకు) సువార్త అందినదని (అపోకా. 16:6-15) ఎంతమందికి తెలుసు. ఆరోజు లూదియా అన్యజనులకు సువార్తికుడైన పౌలును, శిష్యులను తన ఇంట చేర్చుకొన్నది గనుక యూరప్ ఖండంలోకి క్రీస్తు సువార్త వచ్చి, అదే స్పీడ్‌తో ప్రపంచానికి అనగా మన దేశానికి కూడా అందినది అని మర్చిపోకూడదు.

అన్యజనులకు సువార్త ప్రకటించే బాద్యత క్రీస్తు పౌలు గారికి అప్పగించాడని గలతీ పత్రిక చదివితే అర్ధం అవుతుంది. మన దేశం కూడా అప్పటికి అన్య దేశమే గనుక మనకు పౌలుగారి ద్వారా ప్రకటింపబడిన సిలువ వేయబడిన సువార్త రావాలి గాని, 12 మందిలో అపోస్తలుడైన తోమా గారి ద్వారా రాకూడదు. ఎందుకంటే 12మంది అపోస్తలులు ఇశ్రాయేలు 12 గోత్రములకు ఆనాటి యూదా, ఇశ్రాయేలు దేశస్థులైన ఇశ్రాయేలీయులకే సువార్త ప్రకటించాలి (మత్తయి 19:27,30, గలతీ. 2:7-10). అందుకే మొదట స్థాపించిన సంఘం లేదా పరలోక పట్టణానికి 12 గుమ్మములమీద 12 అపొస్తలుల పేర్లు ఉంటాయి. ఆలోచించండి, వాక్యాన్ని నమ్మాలి గాని మనుషులు వ్రాసిన చరిత్రలను బైబిల్‌కు వ్యతిరేకంగా ఉంటే నమ్మకూడదు. బైబిల్‌ను ఏ ఆధారం (చరిత్రలో, సైన్సులో కూడా) లేకుండా నమ్మాలి. బైబిల్‌కు ఆధారం బైబిలే తప్ప వేరొక గ్రంథం కూడా కారాదు. (రోమా 4:17-25).

# "సంఘంలో స్త్రీ మౌనంగా ఉండాలంటే"

''కావున ప్రతి స్థలమందును పురుషులు.... మరియు స్త్రీలు మౌనంగా ఉండి సంపూర్ణ విదేయతతో నేర్చుకొనవలెను. స్త్రీ మౌనంగా ఉండవల్సిందేగాని ఉపదేశించుటకైనను, అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను (1తిమోతి 2:8-15) ఇక్కడ ప్రతీస్థలం అన్నాడు గనుక ఇల్లా? సంఘమా? అనేది ఆలోచించాలి? అంతటా స్త్రీలు విధేయతతో నేర్చుకోవాలి అన్నాడు. ఏమి నేర్చుకోవాలి? వాక్యమా? అణుకువ, స్వస్థబుద్ధి, తగ్గింపు మొదలుగునవా? అలాగే ఉపదేశము అన్నాడంటే వాక్యోపదేశమా? లేక స్వంత ఉపదేశమా? ఇక్కడ స్వంత ఉపదేశము అని మాత్రమే అర్థం చేసుకోవాలి అనగా ఆమె మనస్సులో మాటలు అని అర్థం. ఎందుకంటే తీతు 2:5లో మంచి ఉపదేశము అన్నాడు గనుక ప్రపంచంలో మంచి ఉపదేశము వాక్యోపదేశమే గదా! మంచిది వాక్యమే. అందుకే ఉపదేశము అన్నచోట స్వంత ఉపదేశమని మంచి ఉపదేశమన్నచోట దేవుని వాక్యోపదేశమనియు గ్రహించాలి. గనుక వాక్యము ఉపదేశించవచ్చు గాని తన ఉపదేశం చేయకూడదు. పురుషుని (ఎవరైనా) మీద అధికారం చేయకూడదు. సమాజాన్ని, దేవుని సంఘాన్ని నడపాలంటే పురుషుని నుండి నేర్చుకోవాలి గాని పురుషునిపై తన అభిప్రాయం రుద్దకూడదు. ఎందుకంటే మొదట స్త్రీ మోసపోయింది కదా! అని వెంటనే గుర్తు చేసాడు.

సంఘంలోనే కాదు ఎక్కడైనా పురుషుని మీద అదికారం చేయకూడదు. అతనికి సహాయం చేయాలి, ముఖ్యంగా తమ స్వపురుషలకు లోబడి ఉండాలి. ఎందుకనగా స్త్రీ పుట్టిందే







పురుషునికి సాటియైన సహకారిగా ఉండటానికి గదా! మరియు పురుషుడు స్త్రీకి కిరీటము (తల) అయి ఉన్నాడు. సంఘము క్రీస్తుకు లోబడినట్లుగా భార్య భర్తకు లోబడాలి. ఇది దేవుని ఆజ్ఞ గనుక పాటించి తీరాలి. ఒకవేళ ఇది అన్యాయం, అక్రమం అనుకొంటే అసలు నిజం చనిపోయాకనే అర్థమవుతుంది. గనుక అప్పటిదాకా ఆగాలి. (ఎఫెసీ 5:22-23, 1పేతురు 3:1-5) పురుషుడు కూడా తన సొంత ఉపదేశమును సంఘంలో చేయకూడదు. ఎక్కడైనా దేవుని ఆజ్ఞల ప్రకారమే స్త్రీ పురుషులు నడుచుకొని దేవుని సంకల్పాన్ని నెరవేర్చాలి.

''స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను. వారులోబడి ఉండవలసిందేగాని మాటలాడుటకు వారికి సెలవులేదు. ఈలాగు ధర్మశాస్త్రం చెప్పుచున్నది. వారు ఏమైనను నేర్చుకొన గోరిన యెడల ఇంట తమతమ భర్తలనడగవలెను. సంఘంలో స్త్రీ మాట్లాడుట అవమానము. దేవుని వాక్యము మీ యొద్ద నుండియే బయలువెళ్ళెనా? మీ యొద్దకు మాత్రమే వచ్చెనా?'' (1కొరింథి 14:34-36) ఇక్కడ పరిశుద్ధాత్మదేవుడు ఖచ్చితంగా స్త్రీ సంఘంలో మౌనంగా ఉండాలి అంటున్నాడు. వారు లోబడవలసిందే అంటే ఎవరికి? తమ స్వపురుషులకు అలాగే దేవుని వాక్యానికి కూడా లోబడవలసిందే. అయితే మాటలాడకూడదు అంటే దేవుని వాక్యం మాట్లాడకూడదా? స్వంత మాటలు మాట్లాడకూడదా? ఆలోచించండి. మాట్లాడవద్దు అంటే, నోరు తెరువకూడదు అనగా ప్రార్థన చేయకూడదు, పాట పాడకూడదు, బైబిల్ చదువకూడదు. ఆఖరికి ఆమేన్, అని అన్నా మాట్లాడినట్టే కదా, ఇలా నోరు తెరువకుండా మూసుకొని కూర్చునే దానికి, తన భర్తల ద్వారానే వాక్యము నేర్చుకొనేటట్లు అయితే

సంఘానికెందుకు రావాలి? ముస్లిం స్త్రీలలాగే ఇంట్లోనే ఉండాలి గదా! దేవుని వాక్యానికి లోబడాలి అంటే ప్రార్థన చేయాలి, పాటపాడి కీర్తించాలి, ఆమేన్ అనాలి, వాక్యాన్ని దివారాత్రులు ధ్యానించాలి అంటే చదవాలి, పరిశోధించాలి, ప్రకటించాలి (మత్తయి 28:18-20). ఇవన్నీ స్త్రీలు కూడా చేయాలి. చేయకపోతే ఆజ్ఞాతిక్రమం కాదా?

భర్తనుండి నేర్చుకోవాల్సింది ఏమనగా సంఘాన్ని నడిపించడం లో తను చేయవలసిన సహాయ సహకారాలను గూర్చి మాత్రమే. స్త్రీ సంఘపెద్దగా, అధ్యక్షురాలుగా మాత్రం ఉండకూడదు (1తిమోతి 1:13, తీతు 1:5-9) ఇక్కడ సంఘ పెద్దగా అనగా అధికారం చెలాయించే ఏ విధమైన పోస్ట్‌లో అనగా ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌లుగా స్త్రీలు డీకన్స్‌గా ఉండకూడదు ఎందుకంటే ఎవడైనను అని పురుషున్ని గూర్చి మాత్రమే సంబోధించాడు. సంఘంలో నిర్ణయాధికారం పురుషునిదే. ఎందుకనగా శరీరంగా, మానసికంగా అన్ని విధాలుగా బలమైన ఘటం పురుషుడే. నిర్ణయం తప్పైనా తట్టుకొని నిలబడి, సరిదిద్దుకొనే ధైర్యం కూడా పురుషులకే ఉంది. అంటే స్త్రీలు సంఘం యొక్క అధికారం, పనులలోనికి రాకూడదు. అక్కడ తన భర్తకు సలహా లివ్వకూడదు. అలా భర్తలకు సలహాలిచ్చి దెబ్బ తిన్నది స్త్రీలే గనుక అని అంటున్నాడు. ఏమైనా చెప్పాలన్నా, నేర్చుకోవాలన్నా ఇంటి దగ్గరే తప్ప. అందరి ముందు తనకు శిరస్సు అయిన భర్తతో మీకేం తెలువదు మీరు ఊరుకోండి అని తన మాటలు మాట్లాడకూడదు. తన శిరస్సును అవమానించకూడదు.







అయితే ఈ మొదటి కొరింథి పత్రిక 14వ అధ్యాయంలో సంఘంలో స్త్రీల మౌనం గూర్చి ఖచ్చితంగా ఎందుకు చెప్పాడో అని సంధర్భానుసారంగా ఆలోచిస్తే ఆశ్చర్యం వేసింది. ఇక్కడ అందరు ఒకేసారి భాషలు, ప్రవచనాలు చెబుతూ నానా అల్లరి చేస్తున్నారు. క్రమంతప్పి చేస్తున్న అల్లరిని బయటివారు వచ్చి చూస్తే మనకు పిచ్చి పట్టిందనుకుంటారు గనుక జాగ్రత్త కోసం చెప్పాడు. ఇక్కడ స్త్రీల కంటే ముందు పురుషులను కూడా మౌనంగా ఉండండి అన్నాడు. (1కొరింథి 14:26-34) దీని గూర్చి ఎవ్వరు మాట్లాడక ఆ తర్వాత చెప్పిన స్త్రీలను గూర్చే మాట్లాడుతున్నారు. సందర్భమును ఆలోచింపక, వాక్యమును పరిశోధింపక, సరిగా విభజించి ఉపదేశింపక సువార్తపనికి అడ్డువచ్చి ప్రభువు రెండవ రాకడకు ఆలస్యము కల్గించి, అపవాదికి ఆయుష్షును పోస్తున్నారు నేటి బోధకులు.. ఇంట్లోనైనా సంఘంలోనైనా తన స్వంత మాటలు చెప్పి, పురుషుని మీద అధికారం చేయకూడదు అలాగే స్త్రీలు ఎక్కడైనా క్రీస్తు బోధను నిర్భయంగా, ఎవ్వరికైనను బోధించవచ్చును. ఇలా అనేక మందిని శిష్యులనుగా, వాక్యముచేత (శిశు ప్రసూతి ద్వారా) కంటేనే స్త్రీ తన పాపమునుండి విడుదల పొంది రక్షింపబడు తుందని వాక్యం వివరంగా చెబుతున్నది (1తిమోతి 2:15) ఇలా సమాజంలో, గృహంలో, సంఘంలో తమపాత్రను సమర్ధవంతంగా పోషించి, దేవుని సంకల్పాన్ని నెరవేర్చి, జీవగ్రంథంలో పేరు వ్రాయించుకొని, పరలోకాన్ని స్వతంత్రించుకోవాలని నేటి నాతరంలోని నా సోదరీమణులందరిని ప్రభువు నామంలో కోరుతున్నాను. ప్రార్థనా పూర్వకంగా ప్రభువు చిత్తాన్ని అర్థం చేసుకొని గ్రహించి తమ జన్మను సార్థకం చేసుకోవాలని కోరుతున్నాను. సృష్టిలోని ప్రతి కార్యానికి

స్త్రీయే మూలకారణం అయ్యింది. స్త్రీ లేకుండా సృష్టి నిర్మాణం, కార్యక్రమాలు పూర్తికాలేదు. దేవునికి పిల్లలు కావాలంటే స్త్రీ తప్పనిసరి గనుక ప్రతిచోట స్త్రీయే కేంద్రబిందువు అయింది. అనేకమంది పురుషుల పతనానికి, విజయానికి కారణమయింది. ఇప్పటికి అవుతూనే ఉంది. కనుకనే సృష్టిని అందులోని దేవుని పిల్లలందరిని దేవునియొద్దకు తిరిగి చేర్చే బాధ్యత స్త్రీలదేనని మరోసారి గుర్తు చేస్తున్నాను. అపార్ధం చేసుకొని నన్ను నానా మాటలు అంటారో దేవుని వాక్యానికి లోబడి క్రీస్తు రెండవ రాకడలో పునరుత్థానము చెంది దేవలోకం వెళతారో మీకే (సహోదరీమణులకే) వదిలేస్తున్నాను.

# "సంఘంలో స్త్రీల అలంకరణ"

నేటి - మరెన్నటి అధునాతన శాస్త్ర ప్రపంచం గూడా తయారు చేయలేనటువంటి బలమైన, సజీవమైన ఆయుధం (ఆటం, హైడ్రోజన్, న్యూట్రాన్ బాంబుల కన్నా ఎన్నోరెట్లు గొప్పదైన) ది బైబిల్ అనబడే దేవుని వాక్యం పరిస్థితి నేడు ఎలా ఉందంటే **"పిచ్చివాడి చేతిలోకి పిస్తోలు వస్తే"** ఎలాగుంటుందో అచ్చం అలాగే వుంది. మతిస్థిమితం లేని అస్థిరులు, వాక్యాన్ని వాక్యపరంగా అర్ధం చేసుకొనే శక్తి లేని విద్యాహీనులైన (లోకంలో M.A., M.Ed., Dr, Engineer అయినా బైబిల్ చదివే విధానం తెలియని వారు) నాటి - నేటి సాతాను అనుకూల బోధక సమూహం ఈ సజీవమైన (ఉదాహరణగా చెప్పాడు రెండంచుల ఖడ్గం కన్నా వాడియైనదని) ఆత్మఖడ్గం యొక్క ఆపరేషన్ (పని చేయించే విధానం) తెలియక తమతో పాటు తమ చుట్టూ ఉన్న దేవుని స్వరూపాలను (క్రైస్తవ







మరియు క్రైస్తవేతరులను) సర్వనాశనం చేయుచు నరకపాత్రులను చేయుచున్నారు. దేవుని వాక్యాన్ని ఆత్మతో పరిశీలించి - పరిశోధించే ఓపిక లేక కడుపుకు దాసులై భూ సంబంధమైన వాటియందే మనస్సుంచుచూ ఎవరో చెప్పిందే వేదంగా భావించి, నాలుగు వాక్యాలను బట్టి పట్టి, నాలుగు గోడల మధ్యన గొర్రెల వలె తలవంచి కూర్చొన్న అమాక ప్రజలను అమానుషంగా బోధ ముసుగులో గంటలకొద్ది బోరు కొట్టించి విని విని చెడిపోయిన చెవులున్న బధిరులనుగాను, చూసి చూసి కాయలు కాచిన కన్నులున్నా చూడలేని అంధులుగా మార్చి, కోలుకోలేనంత కోమాలోనికి చేర్చుచున్నారు.

నేడు చాలా మంది వీరి బాధ (బోధ) భరించలేక, అమాయకంగా గుడికి - ఆరాధనకొస్తావా బ్రదర్ అని అడిగిన వారివైపు ముసిముసిగానో, కొంటెగానో లేక పిచ్చివారిలా నవ్వి ఓ విషపు చూపు చూసేవారుగా మారి, అటు చర్చికి వెళ్ళలేక ఇటు ఇంట్లో ఆరాధించుకొనే ఓపిక - జ్ఞానం లేక ఆత్మరోగాలతో కుళ్ళి కృశించిపోతూ కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ, నరకయాతన అనుభవిస్తూ నరకానికి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి దారుణ పరిస్థితిని తెచ్చిపెట్టిన సాతాను తంత్రములను (మాయరోగాలను) అతి సుళువుగా క్షుణ్ణంగానూ బయట పెట్టే సర్వోన్నతమైన దేవుని స్కానింగ్ యంత్రమే 'ది బైబిల్' అను దేవుని మాటలు. నీవు ఖర్చు చేసి కొని తెచ్చుకొన్న ఆత్మరోగానికి ఉచితంగా నీ ఇంటికొచ్చి ఇచ్చే అత్యుత్తమమైన పరలోకపు మందులే దేవుని మాటలు.

ఈనాడు సర్వసాధారణంగా ప్రతివారి నోట్లోంచి అతి సుళువుగా వచ్చే మాట ఏంటంటే "బైబిల్ లో ఎన్నో ఉంటాయండి

- అవన్నీ మనం చేయగలమా? బైబిల్‌ను అక్షరాల పాటించలేము. చాలా కష్టం కొన్ని చూసి చూడనట్టు పోవాలండీ.” అని అంటు ంటారు. కాని బైబిల్ చెప్పని వాటిని ముఖ్యంగా బైబిల్ వద్దన్న వాటిని మాత్రం అతి శ్రద్ధతో పోటీపడి చేయడానికి ముందుకు వస్తున్నారు. మనలో అనేకులం తల్లిదండ్రులుగా ఉన్నాం, మన పిల్లలకు వాళ్ళు చేయలేని పనిని (చిన్నదైనా-పెద్దదైనా), లేక మోయలేనంత బరువును మోపడానికి ఇష్టపడుతామా? చెప్పండి ఒక మామూలు మానవుడైన తండ్రియే తన పిల్లలకు వారు చేయలేని / లేదా మోయలేని బరువులను మోపనపుడు అలాంటి తండ్రులెందరినో కన్న పరలోకపు తండ్రియైన దేవుడు తనపిల్లలమైన మనం చేయలేని పనులను చేయమని చెప్పగలడా? అలా చెబితే అతడు తండ్రి మరియు దేవుడు కాగలడా? కొంచెం ఆలోచించండి. మనం ఈ లోక మాయలో పడి ఈ విధంగా అంటామని తెలుసుకొన్న దేవుడు ముందే వ్రాయించాడు. “తండ్రియైన దేవుని ఆజ్ఞలు భారమైనవి కావు” (1యోహాను 5:3) “ఆయన ఎవ్వరిని ఎక్కువగా శోధింప బడనియ్యడు....” (1కొరింథి 10:13) ‘‘అలాగే యేసుక్రీస్తు కాడి సుళువుగానూ, భారము తేలికగానూ, ఉన్నవి.” (మత్తయి 11:30).

పైన వ్రాయబడిన ఈ వాక్య భాగాల ప్రకారం దేవుని వాక్యాన్ని 100% సుళువుగా నెరవేర్చగలము. కాదు అని నుకొనే వాడికి ఎన్నడు కాదు గాని నేను చేయగలను అనుకొనే వారికి అడ్డే ఉండదు. వాక్యప్రకారంగా బ్రతుకడం చాలా సుళువు. చూశారా దేవుడు మనతో ఈ విధంగా మాట్లాడితే సాతాను తెలివిగా మనతో అలా అనగా మనం పాపులం, నీచులం, పురుగు - పేడ వంటి వారము దేవుని వాక్యాన్ని అక్షరాల పాటించలేము. పాస్టర్ గారు ఎన్నో చెబుతారు గాని ఆయన కూడా చేస్తాడా? కొన్ని విని విననట్లు







నటించాలి బ్రదర్ లేక సిస్టర్ అని మాట్లాడిస్తుంది. ఇది పరిశుద్ధాత్మకు విరోధంగానే మాట్లాడినట్లు అవుతుంది గనుక (మత్తయి 12:33) అలా మాట్లాడే వారికి ఏ యుగములోనైనా క్షమాపణ లభిస్తుందేమో ఒక్కసారి ఊహించండి. తెలిసో, తెలియకనో లేక అనుకోకుండానే మాట్లాడినా ఎంతటి భయంకరమైన స్థితిలోకి జారిపోతామో...

అవసరమొచ్చినప్పుడు - అనగా, రోగంతో ఉన్నప్పుడు ఆపదలలో ఉన్నపుడు, వ్యాపారాలలో, ఉద్యోగాలలో కష్టనష్టాలు వచ్చినపుడు, ఇండ్లు - ఆస్తులు అమ్మకాలు, కొనటాలు జరిగేటపుడు, ఉద్యోగాల కోసం, పిల్లల పెళ్ళిళ్ళకోసం, మొదలైన, వాటికోసమో లేక ఆచారంగానో - విధిగానో భావించి ఆదివారమోలేక శనివారమో మరియు ప్రత్యేక పండుగ దినాలపుడో దేవునిని ఆరాధించే వారుగానే మిగిలిపోవుచున్నారు గాని తమ చేతులలో ఉన్నది (రోమా 10:8) తను లేక నేను - నీవు అనిపిలవబడుచున్న తమ ఆత్మలను బ్రతికించి నిత్యము జీవింపజేసేదే ‘ఈ జీవగ్రంథం’ అని మరచిపోయి, అలక్ష్యం చేస్తూ ఏనాడు దానిని తెరచి సమస్త విధమైన అనుభవజ్ఞానంతోనూ (ఫిలిప్పీ 1:9) - కాలానుగుణంగాను (1పేతురు 1:8-11) పరిశీలించి, పరిశోధించడం లేదు. అసలు విషయంలోనికి అనగా క్రీస్తు స్వరక్తమిచ్చి సంపాదించి సంఘంలోనికి స్త్రీలు అలంకరణ చేసుకొని రావచ్చా? అనే అంశమును గూర్చి చర్చలోనికి వెళ్ళే ముందు దేవుని వాక్యంలో (క్రీస్తు బోధలో) లేని వాటిని, వద్దన్న వాటిని క్రైస్తవులెలా జరిగించి నిత్యాగ్ని దండన పాలవుచున్నారో వివరించి మీతోనైనా ఒకసారి బైబిల్‌ను తెరిపించాలని ఆశపడుచున్నాను. నిదానంగా ఆలోచించండి. త్వరపడి చంచల మనస్కులుకాక సాత్వికముతో

వాక్యాన్ని అంగీకరించండి (యాకోబు 1:21,22). దేవుని మనస్సు నెరగండి. కల్పనా కథల వైపు, మనుష్యుల అనుభవాల వైపు తిరగకండి.

## ఆరాధన విధానం

దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోనూ ఆరాధించమన్నాడు యేసుక్రీస్తు (యోహాను 4:24), కొండమీదనా? చర్చి / గుడిలోనా? మంచి సెంటరులో కట్టిన పెద్ద కట్టడంలోనా, ఇంట్లోనా, వీధిలోనా అని చెప్పలేదు. అలాగే ఆదివారమా! శనివారమా? ఇవేవీ వివరించలేదు గాని ఆత్మతోనూ అనగా దైవత్వంతో లేక దేవుని పరిశుద్ధాత్మతోనూ, సత్యముతోనూ అనగా దేవుని వాక్యం తోనూ అంటే వాక్యంలో చెప్పబడిన రీతిగా ఆరాధించమన్నాడు. కాని నేడు క్రైస్తవుడు ఒకడు శనివారమే ఆరాధించాలని గోలపెడితే మరొకడు కాదు ఆదివారమే ఆరాధించి తీరాలని గగ్గోలు పెడుతున్నాడు. ఇద్దరు ఒకే బైబిల్ చూపెడుతారు తమ తమ స్వనీతితో కానీ యేసుక్రీస్తు బోధలోనూ, పరిశుద్ధాత్ముని బోధలోనూ (నూతన నిబంధనలో) ఇవేవి లేవు. అన్నీ బైబిల్‌లో ఉన్నా ఏవి ఎవరికో, ఏవి ఏ కాలానికి సంబంధించినవో కూడా వివరంగా ఉన్నాయి. ఆది సంఘం మొదటి శతాబ్దపు కాలంలో సమాజ మందిరాలలో, కొండ గుహలలో నది ఒడ్డున, ఇండ్లలో (అప్పటికే యెరూషలేములో దేవాలయం ఉన్నా) ఎక్కడ వీలుంటే అక్కడ ప్రతీరోజు కూడుకొని దేవునిని స్తుతించారు కాని ఆదివారం ఆరాధనకు రాకుంటే నరకానికెళతారని గాని, కాదు శనివారం ఆరాధన ఆజ్ఞలలో ఒకటి కావున ఆరోజు కూడుకోకపోతే పాపం అని గాని బోధ చేయలేదు.







అయితే ఆనాడు పౌలుగారు గాని, అపోస్తులులు గాని విశ్రాంతి దినాలలో అనగా నేటి క్యాలండరు ప్రకారం శనివారాలలో ఎందుకు బోధించారు తర్కించారు అనే ప్రశ్న రావచ్చు. ఆనాటి యూదులు తమతమ పాత అలవాట్లను పూర్తిగా మార్చుకోలేక క్రొత్త నిబంధన అందరికి అందక, అందినా అర్ధంకాక మరియు వాక్యం (బైబిల్) పరిపూర్ణంకాలేదు గనుక శనివారం నాడే ఎక్కువగా ఎక్కువ మంది ఆరాధన కొచ్చేవారు గనుక అదే అదను మరియు కావల్సింది గూడా ఎక్కువ మంది కూడుకొనుటను బట్టి పౌలుగారు విశ్రాంతి దినాలలో తర్కించి బోధించారు. అంతేగాని "ఆదివారం" కూడుట కొత్త బోధని లేక పరిశుద్ధ దినం అని చెప్పడం తప్పు ఎందుకంటే అన్ని దినాలు, అన్ని స్థలాలు ఇప్పుడు పరిశుద్ధమైనవి, పవిత్రమైనవి అలాగే శనివారం ఆజ్ఞ అని పాతబోధ చేయడం తప్పు. ఎందుకంటే ధర్మశాస్త్రములో ఉన్న విధిరూపకమైన ఆజ్ఞలను క్రీస్తు తన శరీరంతో కొట్టివేశాడు. (ఎఫెసి 2:14) అలాగే శనివారం ఆజ్ఞ అని పాతబోధ చేయడం తప్పు. ఎందుకంటే ధర్మశాస్త్రమును నెరవేర్చుట వలన ఎవడును నీతిమంతుడు కాడను విషయం స్పష్టమే (గలతీ. 2:21, 3:11, 4:10)

కావున దేవునిని ఆరాధించడానికి ఒక స్థలము, ఒక దినము అని లేదు ప్రతీస్థలంలో అనుక్షణం ఆయన పరిశుద్ధాత్మ సహాయంతో, వాక్యముతోను (సత్యము - యోహాను 17:17) ఆయనను ఆరాధించాలి. అలాగే ఆరాధనలలో యేసుక్రీస్తు ద్వారా దేవునిని ఆరాధించాలి, స్తుతించాలి, కాని అనేకులు క్రీస్తునకు (పరలోకమందున్న మా తండ్రి యేసయ్య అని సంబోధిస్తూ) ప్రార్థన చేస్తున్నారు యేసుక్రీస్తును, పరిశుద్ధాత్మలను ఆరాధిస్తూ, స్తుతిస్తూ కీర్తనలు పాడుచున్నారు. యేసు నన్ను కాదు మీరు తండ్రిని

ఆరాధించాలని ఆయన కోరుతున్నాడు అని స్పష్టంగా చెప్పినా వినక ఆజ్ఞాతిక్రమిస్తూ భయంకరమైన తప్పు చేస్తున్నారు. అలాగే ప్రభువు బల్ల కార్యక్రమంలో దేవా, తండ్రీ నీ రక్తము అంటున్నారు. రక్తం చిందించినది దేవుని కుమారుడైన క్రీస్తు, తండ్రియైన దేవుడు కాదు. దేవునికి రక్తమాంసములు లేవు. ఆయన ఆత్మ, ఆయన శక్తి. ప్రత్యేకమైన దినాలలో అనగా క్రిస్మస్, న్యూఇయర్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, పుట్టిన దినం, వివాహదినం ఇలాంటి వాటిని గుర్తుపెట్టుకొని ఆరోజు తప్పనిసరిగా దేవుని ఆరాధించాలి, స్తుతించాలి అని అనుకోవడం కూడా వాక్య విరుద్ధమే. మందిరానికెళ్ళితేనే దేవుడు ఉంటాడు, వింటాడు అనేది భయంకరమైన మత మూర్ఖత్వం. మనస్సుతో, బ్రతుకుతో, క్రియలతో ఆరాధించడమే దేవునికిష్టం. ఈ లోకంలో ఉన్నపుడు మనం దేవుని దగ్గరకు వెళ్ళకూడదు, వెళ్ళలేము కూడా. దేవుడే మన దగ్గరకొస్తానని, మనతో ఉంటానని క్రీస్తుతో వాగ్దానం చేశాడు గనుక క్రైస్తవుల పుణ్యక్షేత్రాలను మరచిపోండి. మన హృదయమే దేవుని మందిరం, పుణ్యక్షేత్రంగాను మార్పు చెందితేనే అందులో ఉంటాడు (యోహాను 14:23).

## పండుగలు

పండుగ (Festival) అనగానే ప్రతి వారికి సంతోషం, అదోరకమైన అనుభూతికి లోనవుతారు. ఫీస్ట్ (Feast) అనే పదం నుండి ఫెస్టివల్ అను పదం పుట్టింది. ఎందుకంటే ఆ రోజు ప్రత్యేకమైన తిండి, బట్టలు, సెలవులు మొ॥ దొరుకుతాయి గనుక. ఇదంతా శరీరానికే గదా! ప్రతి సంవత్సరం కొన్ని ప్రత్యేక దినాలు ఏర్పాటు చేసుకొని విందులతో ఆనందించడానికి అలవాటు



25



పడుతున్నారీ క్రైస్తవులు. దేవుడు ఎల్లపుడు ఆనందించండిరా (ఫిలిప్పీ 4:4) నా పిల్లలు అన్యులవలె ఎప్పుడో ఒకరోజు ఆనందించి మిగతారోజులు ఏడవగూడదు అన్నాడని మరచిపోతున్నారు. సంతోష హృదయునికి నిత్యము విందు (పండుగ) అని సొలోమోను (సామెతలు 5:15) చెప్పిన జ్ఞానాన్ని గూడా మరచిపోతున్నారు. దాని (ఇశ్రాయేలు) విశ్రాంతి దినాలు, ఉత్సవ కాలములను మాన్పింతును.... (హోషేయ 2:11) పై ప్రవచనం ప్రకారం పౌలు గారు నూతన నిబంధనలోనికి వచ్చే వారితో... "మీరు దినములను (శనివారమా? ఆదివారమా?) మాసములను (ఫలానా నీసానునెల లేక ఇంకో నెలలో ఫలానా దినమా?), ఉత్సవ కాలములను (పండుగ దినాలను), సంవత్సరములు (మొదటి సం॥, మొదటి రోజులు) ఆచరించుచున్నారు. మీ విషయమై నేను పడిన కష్టం వ్యర్థమై పోవునేమోనని భయపడుతున్నాను. పనికి రాని మూల పాఠాలతట్టుకు తిరగకండి అంటున్నాడు (గలతీ. 4:9-11) అంటే మానేయమన్నట్లే గదా అంటే దేవుడే రూలు / రూటు మార్చాడు గదా. పండుగలు చేయవద్దు అని ఇంత స్పష్టంగా చెప్పినా ఇంకా మనలో (క్రైస్తవులలో) దేవునిని తెలుసుకొని, విశేషముగా దేవునిచేత ఎరుగబడుతున్నామని గొప్పగా చెప్పుకొంటూనే పోటీ పడికొన్ని లక్షలు ఖర్చుపెట్టి గుడి / చర్చి బిల్డింగ్ గోడలను (జీవం గల దేవుడు సజీవుడై ఉన్న మనిషి హృదయం, శరీరమనే దేవాలయంలో ఉంటాడనే వాక్యాన్ని చదువుచూ, ఇతరులకు చెబుతూనే) రంగురంగుల దీపాలతో అలంకరించి క్రిస్మస్, నూతన సంవత్సరం, గుడ్ ఫ్రైడే, కోతకాలం పండుగ... ఇలా ఎన్నో పండుగల పేరిట ధనాన్ని సమయాన్ని వృధా చేసి దేవునిని వ్యర్థంగా ఆరాధించుచున్నారు.

అన్యుల ఆచారాలు వద్దు అనుకొంటూనే వాళ్ళు ఆచారంగా చేసే పండుగలను ''మా పండుగలు'' అని వీళ్ళు ఆచరించుచున్నారు. హిందువులు జన్మాష్టమి, కళ్యాణం, వర్ధంతులు చేస్తే మన ప్రసంగంలో వారిని ఎగతాళి చేస్తూ వారి దేవుళ్ళు ప్రతి సం॥ పుడతారా, ప్రతి సం॥ పెళ్ళి చేసుకొంటారా? ప్రతి సం॥ చస్తారా అని ప్రసంగించే మనకు వాళ్ళు తిరిగి అదే ప్రశ్న వేస్తే మన దగ్గర ఏమైనా జవాబు ఉందా? చూపించడానికి బైబిల్‌లో ఏమైనా రుజువులు ఉన్నాయా? మీ దేవుడు కూడా ప్రతి సం॥ పుడతాడా? ప్రతి సం॥ చస్తాడా? అని మన పండుగలను గూర్చి ప్రశ్నించే అవకాశం ఇవ్వొద్దని దేవుడు ముందే వ్రాయించినది మరిచామా? (కొలస్సి 2:16) అలా హేతువు అడిగిన తోటి సోదరుణ్ణి మూర్ఖుడు, దయ్యం, హేతువాది అందామా? సమాధానం చెబుదామా? (1పేతురు 3:15) ఆలోచించండి. దేవుని కుమారుడైన క్రీస్తును జన్మదినం పేరిట ఎన్నిసార్లు నరునిగా పుట్టిస్తారు? ఎన్నిసార్లు ఆయనను సిలువ ఎక్కించి చంపుతారు? మళ్ళీ మీరే బ్రతికిస్తారా? ఒక్కసారి ఆలోచించండి, దేవుడు మనదగ్గర పెట్టిన బైబిల్‌లో దీనికి వాక్యానుసారమైన ఆధారమేమైనా ఉందా? చెప్పండి. యూదుల పండుగలన్ని కొంచెం రూపురేఖలు మార్చుకొని క్రైస్తవుల పండుగలయ్యాయి. ఆనాడు తన పిల్లలైన యూదులను పండుగలు చేయమని ముందు చెప్పిన తరువాత అదే ఆజ్ఞను మార్చి మానుకొమ్మని చెప్పాడు దేవుడు. ఎక్కడ, ఎప్పుడు, ఎలా చెయ్యమన్నాడో సమయం, సందర్భం గూర్చి ఆలోచిస్తే సులువుగా అర్ధమవుతుంది. వీలయ్యేచోట (కానాను/యూదయ దేశంలో) చేయమన్నాడు. వీలుగాని చోట (ప్రపంచమంతా సాతాను / కౄరమృగం అధికారంలో ఉన్నది గనుక ఆ పండుగలు చేయడం వీలుకాదు గనుక) మానెయ్యమన్నాడు. సత్యం తెలిసి, సర్వ సత్యం







రానప్పుడు చేశారు వాళ్ళు. ఇప్పుడు సర్వసత్యం మన చేతుల్లో ఉన్నా మనుషులు, సంఘాలు కల్పించిన పద్ధతులు దైవోపదేశాలని భావించి, దేవుని ఆజ్ఞలను బొత్తిగా నిరాకరించుదురని ఆనాడు యెషయా, ప్రవచించినది నేటికీ నెరవేరుచున్నది! అని చెప్పక తప్పడంలేదు. (మార్కు7:6-9).

# సువార్త ప్రకటన

సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించి సమస్త జనులను నాకు శిష్యులను చేయండి. (మార్కు 16:16), (మత్తయి 28:19) అని యేసు ప్రభువు చెప్పుచున్నాడు. సువార్త అంటే ఏమిటో (అపో.కా. 2:23-36, 10:34-44, 1కొరింథీ 15:1-3) దానిని ఎపుడు బోధించాలో, అలానే కష్టపడి పని చేశా? లేక జీతం డబ్బులకాశపడి, పాస్టరు ఉద్యోగంలో ఉండి చేయాలా? (సంపూర్ణ సేవ అని చెబుతూ) అనేది గూడా వివరించాడు. మీ బైబిల్ తీసి చదవండి (అపో.కా. 20:34, 18:3, 1కొరింథీ 4:12, 9:16-18, 1థెస్స 2:9, 4:12, 2థెస్స 3:8-12) అయితే ఎలా వెళ్ళి చెప్పాలో మన కొదిలేశాడు. అంటే నడిచి వెళ్ళాలా? సైకిలా? మోటారు సైకిలా? కారా? లారీయా? రైలు, విమానం లేక ఓడలో వెళ్ళి ప్రకటించాలా అనేది మనకొదిలేశాడు ఎందుకంటే కాలాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టి రవాణా సౌకర్యాలు మారిపోతాయని దేవునికి ముందే తెలుసు. ఏది అందుబాటులో ఉంటే దాంట్లో వెళ్ళాలి కాని ఫలానాదే కావాలి అని మొండికేయకూడదు అలాగే ఈనాడు చాలామంది ఉద్యోగం (శరీర పోషణ మార్గము) చెయ్యొద్దని బైబిల్‌లో లేదు కాని చేస్తూనే చెయ్యవచ్చు అని పై వచనాలలో గమనించగలం. కాని ఇంకా చాలా మంది తిండిపోతుల మాటలనే గౌరవిస్తున్నారు అనేకులు

త్వరపడి ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి (సాతాను బోధకుల బోధ మాయలో పడి) సంపూర్ణ సేవ ముసుగులో నానా కష్టాలను భరిస్తూ బాధపడుతూ తమ నిర్ణయాలు పుఃనరాలోచిస్తున్నారు. చూసారా ఒకే బైబిల్ లోంచి వాక్యాన్ని మార్చి సాతాను మనల్ని ఎలా ఆటాడిస్తున్నాడో వాడి స్టయిల్‌లో చెబితే వినం అని దేవుని / దేవుని సేవకుని (ముసుగులో) స్టయిల్‌లోనే మనల్ని ముంచుతున్నాడు.

ఇక్కడొక ముఖ్యమైన సంగతి యేసుప్రభువు నా సువార్తను అంటే నేను బోధించిన సువార్తను బోధించమన్నాడు. పరిశుద్ధాత్ముడు (అపోస్తలులు) గూడా ఆయన వాటిలోనివే బోధించాడు కాని నేటి సాతాను అనుచరవర్గం బైబిల్‌లోనివి విప్పి చెప్పడం వదిలేసి ఇతర మతాలలోని గ్రంథాలలోనున్న తప్పులను ఎత్తి చెప్పుచున్నారు లేదా అందులో ఉన్న క్రీస్తును ప్రకటిస్తున్నారు పర మతాలను నిందించమని గాని వారు నమ్ముతున్న దేవుళ్ళు దేవుళ్ళు కాదని గాని వారు దొంగలని బోధించి వారిని రెచ్చగొట్టి దేశంలో రాజ్యాంగ విరుద్ధంగా మత విద్వేషాన్ని రెచ్చకొట్టించమని గాని క్రీస్తు బోధించలేదు. పైగా ఏ దేశంలో ఉంటే ఆ దేశ రాజ్యాధికారాన్ని గౌరవించమన్నాడు. కాని నేడు జరుగుచున్న దేమిటి? అనేకులను క్రీస్తుకు విరోధులుగా తయారు చేసి సువార్తకు ఆటంకాలను తెచ్చి పెడుతున్నారు. నేటి భారత రాజ్యాంగ చట్ట ప్రకారం వేరే మతం (హిందూ, ముస్లిమ్,... సిక్కు...) మతం కాదని గాని, వాళ్ళు నమ్ముతున్న దేవుళ్ళు (రాముడు, కృష్ణుడు, అల్లా...) దేవుళ్ళు కాదని పబ్లిక్‌గా ఎవ్వరైనా బోధించినట్లయితే చట్టరీత్యా శిక్షార్హులు. ఆవిషయం క్రీస్తుకు ముందే తెలుసు కాబట్టి తన శిష్యులైన క్రైస్తవులను పాత బోధ (యెషయా, యెహెజ్కేలు,... లాంటి ప్రవక్తల బోధకాక) అంటే దేవుని ప్రజలని ఎంచుకోబడ్డ







ఇశ్రాయేలీయులకు చేసిన బోధ కాక సర్వలోకానికి పనికి వచ్చే నా (ఆయన) బోధ చేయమన్నాడు. అప్పుడే అందరూ నమ్ముతారని, అలాగే అందరు నమ్మాలి. (రోమా 10:17, యోహాను 20:30,31) అని చెప్పివెళ్ళాడు.

అయితే మన పూర్వ బోధకులే మార్గమైన దీనిని మతంగా చేసి విదేశీ ముద్ర తీసుకొచ్చి తోటి సోదరులను తిట్టి, విమర్శించి కడకు క్రీస్తు త్యాగాన్ని అసహ్యించుకొనేటట్లు చేస్తున్నారు. మనుష్యుల ఊహతో వ్రాసిన గ్రంథాలను గాని, దేవుళ్ళను గాని అసలు పట్టించుకోకూడదు. వారితో పగ తెచ్చుకోకూడదు. చూశారా బోధను మార్చి వేసి మన గుంపులోనే ఉన్నట్లు ఉండి అవతలి గుంపు నుండి రాళ్ళ వర్షాన్ని రప్పించి క్రీస్తు సామ్రాజ్యానికే ఎసరు పెడుతున్నాడు సాతాను. ఎదుటివాడు శత్రువు అని భావిస్తే అతనిని మరి ఎక్కువగా ప్రేమించి అతనికి అర్థమయ్యేలా కేవలం నిజమైన సువార్తను ప్రకటించి క్రీస్తు గొప్పతనాన్ని మాత్రమే వివరించి క్రీస్తులోనికి తీసుకురావాలి. ఇదే నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించమన్న మాటకు అర్థం. మనకు తెలిసిన వారి ఆత్మను రక్షించి పరలోకానికి చేర్చాలి. అదే యేసు చేసాడు, దేవుడు ఇంకా చేస్తూనే ఉన్నాడు. అనగా మన ద్వారానే చేస్తున్నాడు. కాని ఈనాడు చాలామంది రక్షణ సువార్తను వదిలేసి భిన్నమైనస్వస్థత సువార్తను ప్రకటిస్తున్నారు. ఈనాడు జరుగనివి, లేనివి, అక్రమమైన సూచక క్రియలు, అద్భుతాలు చేసినట్లు నటిస్తూ ఏర్పరచబడిన వారిని కూడా మోసం చేస్తున్నారు. ఇది తప్పు (మత్తయి 7:21-24, 24:4, థెస్స 2:9-11) క్రీస్తు బోధ (అపోస్తలుల బోధ) చెప్పనివానిని ఇంటికి రానివ్వద్దు, వానికి శుభమని చెప్పవద్దు అంటున్నాడు పరిశుద్ధాత్ముడు (2యోహాను 9).

# వివాహం

వివాహం అన్ని విషయాలలో ఘనమైనదిగాను, పాన్పు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను.... (హెబ్రీ 13:4).

మన చేతిలో ఉన్న బైబిల్‌లో ఆడ-మగల కలయిక (వివాహం) దేవుని సంకల్పం గనుక ఎలా చేసుకోవాలో మనకొదిలేశాడు. ఈనాడు క్రైస్తవలోకం వివాహ పద్ధతులలో గూడా విడిపోయి ఉంది. ఒకరు ఆభరణాలు వద్దుగాని నగదు కావాలి అంటారు. ఇంకొకరు తాళి కట్టుకొంటారు. అక్షింతలు వేసుకుంటారు. మరికొందరు మందిరాలలో చేతులు కలిపి ప్రమాణాలు చేయించి ఇంటికెళ్ళాక తాళి మిగతా తతంగాలు చేయిస్తారు మరికొందరు ఇవేవి చేయరు, చేసేవారిని విమర్శించి ఒద్దంటారు. వీరంతా పలికేది మేం వాక్యానుసారంగా చేశాం అంటేకాదు మేమే వాక్యానుసారంగా చేశాం అని. పెళ్ళి సంబంధం చూడడం మొదలెట్టి, కట్నకానుకలు, పెళ్ళి జరిగే స్థలం పెళ్ళి చేసే పాస్టరు మీద, ఇచ్చే విందుల మీద ఉన్న శ్రద్ధ పెళ్ళి చేసుకొన్నాక కాపురాల మీద ఉండడంలేదు. దేవుడు పెళ్ళికి ముందు కార్యక్రమాల గురించి అసలు మాట్లాడలేదు. పెండ్లి చేసుకోవడం ముఖ్యం. కాని ఎక్కడ చేసుకోవాలి, ఎవరిచేత చేయించుకోవాలి, ఎలా చేసుకోవాలి అనే విషయాలు అస్సలు చెప్పలేదు. కాని పెళ్ళి చేసుకున్నాక ఎలా జీవించాలో మాత్రం తప్పక రాయించాడు. (ఎఫెసి 5:22-33, 1పేతురు 3:1-7, 1కొరింథి 7:15-17, మత్తయి 19:3-12) ఇలా దేవుడు చెప్పిన వాటిని వదిలివేసి, లేదా చూసి చూడనట్లు వదిలేసి ఆయన చెప్పని సంగతుల మీద పోటీపడుచున్నాం. తాళి కట్టినా, కట్టకపోయినా, ఉంగరం పెట్టినా పెట్టకపోయినా, దండలు మార్చుకోకపోయినా,







లేక చట్టప్రకారం సంతకాలు చేసినా చేయకపోయినా ఇవేవి మన రక్షణకు అడ్డురావు. ఈ సమస్య మనుష్యులు నివసిస్తున్న దేశం, సామాజిక, సంప్రదాయాలకు సంబంధమైన విషయం దేవుడు మాట్లాడని చోట మనం మాట్లాడితే అనర్ధాలకు దారితీస్తుంది సరిగ్గా ఇలాంటపుడే సాతాను రంగప్రవేశం చేస్తాడు. మనల్ని ఆట ఆడిస్తున్నాడు. దేవుని వాక్యానుసారంగా ఎవరూ పెళ్ళి చేసుకోవడం లేదు. మనుషులు పెట్టిన పద్ధతులు, కట్నకానుకలు, అందాలు, ఉద్యోగం చూసి పెళ్ళి చేసుకొని పరిశుద్ధ వివాహము అని ఆత్మ వంచన చేసుకొని ఊరేగుతున్నారు. అందుకే ఈ మధ్య విడాకుల కేసులు ఎక్కువయి మనశ్శాంతి లేక బ్రతుకుతున్నారు. (ఇందులో పాస్టర్లు, వారి పిల్లలు, వారి సంఘస్తుల పిల్లలే ఎక్కువ వున్నారు).

ఇలా దేవుడిచ్చిన ఆత్మీయ-శరీర స్వాతంత్ర్యమును సద్వినియోగ పరచుకోకుండా తమ స్వంత లోకజ్ఞానముతో బైబిల్ సంగతులను ఆలోచించుచూ బోధించుచున్నారు. ఈ పరిశుద్ధ జీవగ్రంథము వర్తమాన-భూత భవిష్యత్తు కాలజ్ఞానం - చరిత్ర కల్గినదనియు భూ, పాతాళ, పరలోకములలో అధికారం పొంది, దీనికి సాటియైన గ్రంథం ఇంత వరకు రాలేదు ఇక ముందు కూడా రాదు, అని మరచిపోతున్నారు. అలాగే ఈ సకల సృష్టిని నాశనం చేసేది కూడా ఈ వాక్యమే కావున, ఇది సర్వలోకానికి ముఖ్యంగా భూమిమీద అన్ని కాలాల్లో నివసించుచున్న ప్రతీ మానవునికి (జాతి, మత, కుల, భాషా, ప్రాంత బేధం లేకుండా) సంబంధించినది అని గుర్తుంచుకోవాలి. ఈనాడు లోకంలో కొందరు అంగీకరించక పోయినా సరే అసలైన దేవుని మాట, మార్గము ఇదే అని చాలామందికి తెలుసు కాని క్రైస్తవుల ప్రవర్తనను జూసి బయటకు రాలేక పోవుచున్నారు.

# శరీర పోషణ లేక సంరక్షణ

నేటి ప్రపంచంలో అధికారికంగా దాదాపు 250 దేశాలుపైనే గుర్తింపబడి ఒక సమాఖ్యగా (యు.యన్.ఓ) ఉన్నవి. గుర్తింపబడని దేశాలు కూడా ఇంకా కొన్ని ఉన్నవి. వారి భాషలు లెక్కలేనన్ని. ఇది కూడా దేవుని సంకల్పం ప్రకారమే జరిగినది ఎందుకంటే ''బాబేలు'' గోపురం దగ్గరనే అందరి భాషలను, విధానాలను తారుమారు చేసి ప్రపంచమంతటా చెదరగొట్టాడు (ఆది.కా. 11:1-9) ఎందుకనగా మనుషులందరు భూమి నిండా విస్తరించి దానిని లోబర్చుకోవాలనేది ఆయన ఆశయం (ఆది.కా. 1:28, 9:1,7)

అలాగే ప్రపంచంలోని ప్రతీ దేశంలోనూ భిన్నమైన సంస్కృతి, సంప్రదాయాలు, భిన్నమైన భాషలు మాట్లాడేవారు, విభిన్నమైన భావాలు భాషలు మాట్లాడేవారు, విచిత్రమైన శారీరక, ఆహార అలవాట్లు గల వారందరు గూడా ఉన్నారు గదా. ఇది ఎవ్వరూ కాదనలేని నిజం. సర్వకాలజ్ఞానుడైన దేవునికి ఈ విషయం ముందే తెలుసు గనుకను, ఏ దేశంలో ఏఏ వాతావరణంలో ఎటువంటి ఆహారం దొరుకుతుందో గూడా ముందే తెలుసు. అందుకే దేవుడు తన పిల్లల ఆహార అలవాట్ల మీద గాని, శరీర, వేష, భాషలమీద గాని ఏ విధమైన నియమనిబంధనలు నేటి నూతన నిబంధన ద్వారా విధించలేదు. అసలు శరీరం, దాని పోషణ, లేదా రక్షణ గూర్చి చెప్పలేదు. ఎందుచేతనంటే ''ఆత్మయే జీవింపజేయుచున్నది. శరీరం కేవలం నిష్ప్రయోజనం అని ఆయనే చెప్పాడు గనుక. (యోహాను 6:63) మట్టి నుండి తీయబడిన శరీరం, మళ్ళీ మన్నే అవుతుంది గనుక దానిమీద శ్రద్ధ తీసుకోలేదు ఆనాటి కాలంలో (ప్రసంగి 12:7) అనగా







మొదటి నిబంధనలో ఆయన పిల్లలైన ఇశ్రాయేలీయులు ఒకే ప్రాంతంలో నివసించేవారు కాబట్టే ఆ ప్రాంతంలో దొరికే ఆహారం మీద నియమాలు విధించాడు.

దూరంగా చెదరిపోతే మాత్రం కొన్ని జంతువుల పేర్లు చెప్పి కొన్ని గుర్తులు చెబుతూ అనగా గిట్టలు చీలినవీ, నెమరువేయునవి, మొ॥ అవి మాత్రమే తినమన్నాడు. కాని తన క్రీస్తు ద్వారా సర్వలోకానికి చెప్పిన వాటిలో ఆ ఆజ్ఞలు లేవు. ఉష్ణ ప్రాంతాలలో ఉన్నవారు ఉన్ని వస్త్రాలు నిండా ధరిస్తారు. ఆయా కాలాలలో పండే పండ్లు, కాయగూరలు, ఆయా ప్రాంతాలలో జీవించే జంతువులను భుజిస్తారు. ఇది జగమెరిగిన నగ్న సత్యం. ఇంకా తినే ముందు ముఖం, స్నానం వగైరా చేస్తావా? తిన్నాక కాలకృత్యాలు తీర్చుకొంటావా? నోరుకడుక్కోవడానికి, బ్రష్, పళ్ళపొడి, చెట్టుపుల్ల, బొగ్గు, ఇటుకపొడి ఏది వాడుకోవాలో చెప్పలేదు. సమాజంలో లోకజ్ఞానం అభివృద్ధిచెందిన ప్రకారం, కాలం, సమయం, సందర్భం ప్రకారం ఇవన్నీ మారుతూ వస్తుంటాయి. అలాగే ఇవన్ని ప్రకృతి నేర్పే సహజసిద్ధమైన పాఠాలు. కాని ప్రస్తుతం మన చర్చిల్లోను, చర్చి బయటా వీటి విషయాలలోనే బోధలు జరుగుచున్నవంటే ఆలోచించవలసిన విషయం.

ఇప్పుడు మనం శరీర ప్రకారం భారత దేశంలో ఉన్నాం. మనదేశంలో 27 రాష్ట్రాలు బాషా ప్రాతిపదికంగాను కొన్ని, సంస్కృతి పరంగాను కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. అయితే ఒకే రాష్ట్రంలో కూడా నానా అలవాట్లు, నానాభాషలు, నానా పద్ధతులు పాటించే వారు ఉన్నారు. ఎన్నో విధాలుగా ఆచారాలు, వస్త్రాలంకరణలు ఉన్నవి. ఒక ప్రాంతంలో తలమీద టోపీలుంటే ఇంకో ప్రాంతంలో ఒక దోవతిని పంచెగా (గోచీ) కడితే ఇంకో రాష్ట్రంలో (ఎడమ-

కుడి) లుంగీ లుంటాయి. కొన్ని చోట్ల వాళ్ళు లాల్చీ పైజామా పంజాబీ డ్రెస్సులు, సల్వార్ సూట్లు మొ॥ ధరిస్తారు. కాలం మారగా నేడు ప్యాంట్లు, షర్టులు, సూట్లు కూడా ధరిస్తున్నారు. మన రాష్ట్రంలో నైతే జిల్లాకొక, తాలుకాకొక పద్ధతి, భాషలో యాస మొదలుగునవి ఉన్నాయి గదా! ఇవేవి దేవుడు పట్టించుకోలేదు. ఇవన్నీ శరీర రక్షణ కోసం ఎలాగైనా వాడుకోవచ్చు. ఎవరి ఇష్టం వారిది. పళ్ళుతోముకొని స్నానం చేశాకనే తినమని ఒకర్ని బలవంతంగా చేయకూడదు. తిన్న తర్వాత బ్రష్ చేసుకొని, స్నానం చేస్తాడు. ఎవరి స్వాతంత్ర్యం వారిది. ఎందుకనగా శరీరాన్ని కాపాడుకోవడం, పోషించుకోవడం వారి ఆరోగ్యం, అవసరం, ఆర్థిక పరిస్థితి, జీవిస్తున్న ప్రాంతంలోని భౌగోళిక స్థితి మీద ఆధారపడి ఉంది అందుకే ఏమి తిందుమా? ఏమి ధరించుకొందుమా అని చింతించకుడి అన్నాడు దేవుడు. దేవుడు వద్దన్నదే మనుషులు చేస్తున్నారు. చేయమన్నది చేయలేక, వద్దన్నది చేసి నరకాగ్ని దండనకు గురి అవుతున్నారు.

## భారతీయ సంస్కృతి, సాంప్రదాయం, పద్ధతులు

శరీరాన్ని కాపాడుకోవటానికి, పోషించు కోవడానికి తేడాలున్నట్లే దాని అందంకోసం, ఆకర్షణ కోసం కొన్ని అలవాట్లు, సాంప్రదాయం, సంస్కృతి పేరిట భిన్నంగా ఉన్నాయి ముఖ్యంగా ఆడవాళ్ళు బొట్టు, కాటుక, పసుపు, కుంకుమలు, గాజులు, మట్టెలు, ఆభరణాలు మొదలుగునవి. ఇవి హిందువుల ఆచారమా? లేక సాంప్రదాయమా? ఇది ముఖ్యంగా ఆలోచించాలి. ఎదుటివారి సాంప్రదాయాన్ని గౌరవించాలి దాన్ని



30



ఆచరించక పోయినా తప్పులేదు. కాని విమర్శించకూడదు. అయితే హిందువులు తమ, తమ ధర్మశాస్త్రాలలోని ఆజ్ఞల ప్రకారం వారి ఆచారాన్ని మాత్రం తప్పక ఆచరించాలి. మరియు ఈ దేశంలోని ప్రజలు విభిన్న కులాలుగా విభజింపబడ్డారు కనుక కులానికో ఆచారం ఉంది ఆచారాలు వేరుగా ఉన్నా సంస్కృతి సాంప్రదాయం మాత్రం ఒకే రీతిగా ఉన్నవి. కొన్ని చోట్ల ప్రాంతాల వారీగా కూడా వేరుగా ఉన్నాయి అని మర్చిపోవద్దు. దీనిమీద ఎవరిని బలవంతం చేయకూడదు. వీటిని గూర్చి మాట్లాడక పోవడం మేలు.

ఈ దేశంలో పుట్టిన ప్రతీవాడు ఈ దేశ సాంప్రదాయాన్ని, సంస్కృతిని అంటే ప్రతిష్ఠను, సార్వభౌమత్వాన్ని కాపాడాలి. గౌరవించాలి ఇది రాజ్యాంగ, నిబంధనలో భాగం. నేను వీటిని ఒప్పుకోనని నోటితో ఇప్పుడన్నా, ఎప్పుడైతే ఈ దేశ రాజ్యాంగాన్ని ఒప్పుకొని, దానిని గౌరవించి సెల్యూట్ చేస్తున్నావో అప్పుడే సర్థాలంగా ఒప్పుకొన్నట్లే. ఎదుటి వారి సాంప్రదాయాన్ని గౌరవించకపోయినా ఫర్వాలేదు గాని కించపరచకూడదు. ఇది క్రైస్తవుడికి క్రీస్తు నేర్పిన సాంప్రదాయంతో ఇచ్చిన ఆజ్ఞ (గలతీ. 5:13). ఈ దేశంలో లేక ఏ దేశంలోనైనా జీవించాలంటే వారి జీవన శైలి అలవాటు చేసుకోవాలి. వారి పద్ధతులను గౌరవించాలి. వారు మన మార్గములో లేకపోయినా సహవాసం చేయక తప్పదు. (1కొరింథి 5:9, 10, 7:12,13).

## నుదుటి బొట్టు – కాటుక

ఈ బొట్టు అనేది ఆచారం ఎంత మాత్రం కాదు గాని సాంప్రదాయంలో ఒక భాగం, బైబిల్‌లో దీని విషయం ఎక్కడా

చెప్పబడలేదు. ఒంటిమీద పచ్చబొట్టు పొడిపించుకోవద్దని మాత్రం ఇశ్రాయేలీయులకు వ్రాయించాడు. (లేవి 19:25) గాని మనకు వ్రాసిన నూతన నిబంధనలో ఎక్కడా లేదు. ఇక కాటుక విషయం కూడా లేనే లేదు. ఇప్పుడసలు ఎవ్వరూ పెట్టుకోవడం లేదు. చిన్నపిల్లలకు తప్ప ఎవ్వరూ వాడడంలేదు. అది మెడికేటెడ్ అంటే కన్నుల ఆరోగ్యం కోసం వాడతారు. అయితే నుదుట తిలకం కోసం (బుగ్గమీద దిష్టి మచ్చగాను) ఒకపుడు కాటుకను, కొన్నాళ్ళకు కుంకుమను వాడే వారు ఇప్పుడసలు కుంకుమ పోయి పేపరు స్టిక్కర్స్ వాడుతున్నారు కొన్నాళ్ళకు ఇంకేం వాడుతారో. అలాగే హిందువులలో అన్ని తెగల వారు అన్ని కాలాలలో దీనిని వాడని వారు ఉన్నారు. ఇవి ఆచారమంటే అందరు వాడి తీరే వారు కాని విదేశాల కెళ్ళేవారు, కొన్ని రకాల ఉద్యోగాలలో ఉండి దీనిని వాడని వారు కూడా హిందువులలో ఉన్నారు.

అయితే దేవుడు బైబిల్‌లో దీని విషయం చెప్పక పోయినా, పనికిరాని ఈ బోధ పకడ్బందీగా బోధించి అనేకులను కించపరచడం మూలంగా నేటి హిందూ సమాజంలో పట్టుదల గల (ఆడవాళ్ళే గాకుండా) మగవాళ్ళు గూడా పెద్దపెద్ద బొట్టు అనగా తిలకాలు దిద్దుకొని మన వైపు వింతగాను, దర్జాగాను, పౌరుషంతోనూ చూడడం ఆరంభమైనది. వారికి మనపై ఒక రకమైన విరోధభావం కూడా ఏర్పడుచున్నది. ఒక వేళ ఇది అన్యుల ఆచారం లేక సాంప్రదాయం అని కూడా గట్టిగా వాదిస్తే విదేశాలలోను, (ప్రాశ్చాత్య దేశాలలో) అన్యులు అనగా క్రైస్తవేతరులు ఉన్నారుగదా. ఉదా॥ ఇంగ్లాండు, అమెరికా, రష్యా మొదలుగు దేశాలలోని అన్యులైన వారిలో ఈ బొట్టు ఆచారంగా కాని, సాంప్రదాయంగా కాని లేదే అలాంటపుడు మనం ఎందుకు







దీని మీద ఇంత రాద్ధాంతం చేయాలి. ఎవరో కొందరు విదేశీ క్రైస్తవ సోదరీమణులు ఇక్కడికొచ్చినపుడు బొట్టు లేకుండా వచ్చినారు, వస్తున్నారు గాబట్టి అదే రూలు అని చెప్పి దీనిని పాటిస్తే ఎలా? అంటే బొట్టు, కాటుక లేక పసుపు కుంకుమలు అనేవి భూమి మీద కొన్ని ప్రాంతాలలో కొందరికి మాత్రమే సంబంధించిన విషయాలు అన్నమాట. అదీ కూడా కాలాన్ని బట్టి మారిపోయే అలవాటు లాంటిది. ఇటువంటి చిన్న పనికిరాని విషయాలను బైబిల్ పట్టించుకోదు. బైబిల్ పట్టించుకోని విషయాలను మనచేత చేయించి అన్యసోదరుల చేత విరోధి భావాన్ని పెంపొందింపజేసి వారిని, మనలను దేవునికి పనికిరాని వారుగా చేయడమే సాతాను తంత్రము. కావున బొట్టును గూర్చి మాట్లాడడం అనగా ప్రసంగం చేయకపోవడమే ఉత్తమం అని గ్రహించాలి.

నుదుటి బొట్టు - తల్లో పూవులు అందం కోసం ఆకర్షణ కోసం అని వాదిస్తే బొట్టు-పూలు లేని ఎందరో విదేశీ స్త్రీలు మనకన్నా మరింత అందంగా ఉన్నారు. అందం, ఆకర్షణ అనేది వారి క్రియలను బట్టి ఎదుటివారి మానసిక స్థితిని బట్టి కూడా మారిపోతుంది. మరియు శరీర సౌష్టవాన్ని, రంగును బట్టి, కూడా మారిపోతుంది. ఏవి అలంకరించుకోక సింపుల్‌గా ఉన్నా ఎంతో అందంగా (ఒరిజినల్) గా ఉండే వారుకూడా ఉన్నారు. నిజంగా ఈ రంగురంగుల బట్టలు, పువ్వులు, పసుపు, పారాణి, బొట్టు, కాటుకలు అందం, ఆకర్షణల కోసం అని అనుకొంటే ఒంటికి రుద్దుకునే కృత్రిమమైన సబ్బులు, పౌడర్లు, క్రీములు, సెంటులు, షాంపూలు... (ఇవి మన క్రైస్తవులే ఎక్కువగా వాడతారు) ఇలాంటివి ఇంకెన్నో ఏ కోవలోనికి వస్తాయెూ ఆ భక్తులే చెప్పాలి. బొట్టులేకపోవడం క్రైస్తవులకు ప్రత్యేక గుర్తు అంటే మరి ముస్లింలు

కూడా బొట్టు పెట్టుకోరు. కావున వారిని చూడగానే క్రైస్తవులందామా! ఆలోచించాలి. అలాగే భర్త చనిపోయిన స్త్రీలు గూడా బొట్టు పెట్టుకోరు వారు క్రైస్తవులేనా! అలాగని ఇష్టంలేని వారిని పెట్టుకోమనడం లేదు. ఈ బొట్టు, కాటుక నుదిటి, కంటి ఆరోగ్యమునకు మంచిదని ఎందరికి తెలుసు. ఇష్టమున్న వారిని ఆపకూడదు. బైబిల్ చెప్పని వాటిని గూర్చి మనం మాట్లాడగూడదు. అలా మాట్లాడితే ఆజ్ఞ అతిక్రమమేనని ఆలోచించిన వారు ధన్యులు సుమా.

ఈ బొట్టు మీదనే క్రైస్తవులు చాలా నలిగిపోతున్నారు. బైబిల్‌లో ఉన్నవి సరిగా అనగా లోతైన సంగతులు చెప్పలేని అస్థిరులు, అజ్ఞానులైన బోధకులు ఈ బొట్టు - కాటుకలను వివాదాస్పదంగా మార్చి క్రీస్తు సువార్తకు, ప్రజల మారుమనస్సుకు అడ్డు తగులుతున్నారు. దేవుడు నరుల యొక్క పై రూపాన్ని చూడడు గనుక దేవుని పిల్లలమైన మనం కూడా మన సోదరులపైరూపాన్ని గూర్చి పట్టించుకోక పోవడమే ఉత్తమం. ప్రతివారి రూపాన్ని, అందాన్ని, అలంకరణను బట్టి దేవుడు తీర్పు తీర్చడు. మన క్రియలను బట్టి మాత్రమే తీర్పు తీరుస్తాడని మర్చిపోకూడదు.

## పసుపు - పారాణి

ఇది శుభకార్యానికి ఎక్కువగా వాడుతారు ఎందుకంటే పసుపు- గంధం మొదలుగునవి కలిపిన మిశ్రమం శరీర సౌందర్యం మరియు ఆరోగ్యం కోసం వాడతారు. ఇప్పుడు అందరూ వాడే వికోటర్మరిక్, ఫేర్ అండ్ లవ్‌లీ క్రీమ్స్‌లో ఉన్నదేంటి? పసుపు చందనముల మిశ్రమమే గదా. ఈ సాంప్రదాయం గూడా







ఎందుకుందంటే శుభకార్యాలలో అందరి ముఖాలు, కళకళలాడుతూ అందంగా కనబడాలనే, కాళ్ళు, ఒళ్ళు పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే. ఇది కూడా మనదేశంలోని అన్యులు కూడా అందరూ అన్ని వేళలా వాడటంలేదు. విదేశాలలో అంతటా అస్సలు లేదు. ఇలాంటి చిన్న విషయాల మీద మన బుర్రలు ఎందుకు పాడుచేసుకోవాలి వీటి విషయం ఆలోచించటమే తప్పు. పసుపు పెట్టుకొంటే దేవునివలన మనకు వచ్చే నష్టం లేదు. పెట్టుకోకపోతే వచ్చే లాభం లేదు. మన ప్రాంతంలో పెళ్ళి చేసేటపుడు చాలామంది క్రైస్తవులు (అలంకరణ వద్దన్న సంఘాలతో సహా) వధూవరులకు పసుపుతో నలుగు పెడుతున్నారు. తమ ముఖాలకు కాళ్ళకు పసుపు రుద్దుకుంటు న్నారు.

అయినా ఇంతసేపు దీని మీద ఇంత సమయం వెచ్చించటమే తప్పు అన్పిస్తుంది. ఎందుకంటే బైబిల్‌లో దేవుడు చెప్పనపుడు మనమెందుకు పెట్టుకోమనాలి? లేదా వద్దు అనాలి? ఆరోగ్యం కోసం అవసరమైనవి చేయాలి, చేస్తున్నాం కూడా. భారత దేశంలోని మన పూర్వీకులు పెట్టిన అనేక సాంప్రదాయాలు ఆరోగ్యంతో కూడుకొన్నవే గాని, అనవసరమైనవి కావు. అయితే దేవునిపేరు చెబితేనే చేస్తారు గనుక మతం పేరుతోనో, సాంప్రదాయం పేరుతోనో వీటిని అలవాటు చేసారు. కేవలం శుభకార్యాల లోనేకాదు, ప్రతిరోజు పసుపుతో స్నానం చేయడం, ఒంటికి రుద్దుకోవడం, కాళ్ళకు పారాణి ఆరోగ్యరీత్యా అవసరం కూడా. మనం తినే ఆహారంలో ప్రతిరోజు పసుపు ఉండాలి. మన శరీరంకోసం అవసరమనే ప్రతి చెట్టును దేవుడు సృష్టించాడు. అది మంచిదని దేవుడు చెప్పాడు. వాడితే మనకే లాభం.

# గాజులు - మట్టెలు - ముక్కుపుడకలు

గాజులు - మట్టెలు - ముక్కుపుడకల గూర్చి కూడా ఆలోచిద్దాం. ఇవి గూడా అన్యుల ఆచారాలు అనుకొంటే ప్రపంచంలో అంతటా లేవు. సహజంగా మనదేశంలో వివాహిత స్త్రీ అంటే అందరికీ ఒకరకమైన గౌరవం, మర్యాద, వారివంక వేరే ఆలోచనతో చూడకూడదు అనే గద్దింపు మనస్సులో కొనసాగుతుంది. ఇవి లేకపోతే వివాహితలు ఎదుర్కొనే కష్టాలను మన పూర్వికులు గ్రహించారు. కనుక వారు అమ్మాయికి పెళ్ళి అయిందా లేదా అనే గుర్తుకోసం ఈ గాజులు, మట్టెలు, ముక్కుపుడకలు పెట్టారు, అంతేకాని అదేమీ దైవవిరుద్ధమయిన పని కాదు. అంతెందుకు ఇపుడు మన రాష్ట్రంలోని సంగతిని ఆలోచిద్దాం ఒకపుడు చేతినిండా గాజులు వేసుకొనే స్త్రీలు ఇపుడు వాటిని మానేసి ఓ చేతికి గడియారం మరోచేతికి ఒకే గాజును (బంగారం) వాడుతున్నారు. అలాగే ముక్కుపుడకలు చాలా ఉండేవి ఇపుడు అవి కూడా కనుమరుగవుచున్నవి. కొన్నాళ్ళకు ఇవి గూడా ఉండవు. ఎందుకంటే నా చిన్నపుడు మాప్రాంతంలో ఉన్న లంబాడీ స్త్రీలు ఒక రకమైన ప్రత్యేక డ్రెస్సులో, రెండు చేతులకు మోచేతుల వరకు వెరైటీ గాజులతో కనిపించే వారు ఇప్పుడు ఇవేవీ లేకనే చక్కగా చీరెలతో దర్శనమిస్తున్నారు. అసలు వీరు లంబాడీలా అని గుర్తుపట్టలేని విధంగా ఉన్నారు. అలాగే కాలి మెట్టెల సాంప్రదాయం గూడా ప్రతి స్త్రీ (అన్యులు) విధిగా వాడడం లేదు.

ప్రస్తుత క్రైస్తవులు పాటించే ఆచారాలే కరెక్టయితే బైబిల్‌లో వ్రాయబడిన చరిత్రలోని స్త్రీలు అందరూ ఎక్కడా చీరలు కట్టినట్లు







లేదు, వారి వారి ప్రదేశాలకు, కాలాలకను గుణంగా వారి వస్త్రధారణ ఉండేది, ఉదాహరణకు మనదేశంలోనే ఒక రాష్ట్రంలో చీరలు, మరో రాష్ట్రంలో పంజాబి డ్రెస్‌లు, ఇంకోచోట పైజెమా లాల్చీలు, మరో రాష్ట్రంలో మగవారు పంచెలు, కాశ్మీర్ లాటి శీతల ప్రాంతాలలో స్వెట్టర్స్, రగ్గులు వాడతారు. అంతదాకా ఎందుకు ఇక్కడి (మన భారత దేశంలోని వారు) క్రైస్తవులు మాత్రం ఎందుకు చీరలు ధరిస్తున్నారు, వారుకూడా బైబిల్ చరిత్రలో చెప్పిన విధంగా లేక విదేశీయులవలె వస్త్రధారణ చేసుకోవచ్చుగదా! చేసుకోరు ఎందుకంటే ఇక్కడ కుక్కలు వెంటపడతాయి. అందుకే మూర్ఖత్వాన్ని విడచి వస్త్రాలకు, అలంకారాలకు దేవుని భక్తికి లింకు పెట్టి దేశద్రోహులు, దైవ ద్రోహులు కాకండి.

ఇదొక అలవాటు లేక విధానం. అయినా ఏ తండ్రి అయినా తన బిడ్డలు అందంగా తయారయితే అసూయ పడుతాడా? ఆనందిస్తాడా? మీరే ఆలోచించండి. అయితే హిందువులు భర్త చనిపోతే పాటించే ఆచారాన్ని, (తెల్లబట్టలు, బొట్టులేక, గాజుల్లేక...) మన క్రైస్తవుల్లోని చాలామంది దైవభక్తి ముసుగులో పాటిస్తున్నారు. వారికి వీరికి అస్సలు తేడా తెలియడంలేదు. నిజంగా ఆలోచిస్తే ఇది ఎంత దారుణమో మీరే చెప్పగలరు. నాగరికత విలసిల్లిన కొలది ఈ తరహా అలవాట్లు, సాంప్రదాయాలు మారిపోతాయి. ఎన్నడూ మారని దేవుని మాట ఇలాంటి వాటిని గూర్చి పట్టించుకోలేదు. క్షణక్షణం మారే నీ మనస్సును గూర్చి, దానిని అదుపులో ఉంచుటను గూర్చి చెప్పింది. వేషం గూర్చి గాదు మనం ఆలోచించాల్సింది, వేషధారణ (నటన)ను గూర్చి మాట్లాడాలి. వేశ్యనైనా క్షమిస్తాడు గాని వేషధారణను క్షమించడు. దుర్బోధకులారా జాగ్రత్తగా ఆలోచించి బోధించండి (యాకోబు 3:1).

# మంగళసూత్రం (తాళిబొట్టు - పుస్తె)

పైన మనం చదువుకున్నట్లుగానే మనదేశంలో స్త్రీ కనపడగానే ముందు ఆమె మెడలేదా కాళ్ళవైపు చూస్తారు. ఎందుకు పెళ్ళి అయిన స్త్రీలకు గుర్తుగా అవి రెండు కనబడితే ఈవిడ మరొకరి సొంతం (పొరుగు వాని భార్యగనుక మనం ఆశించకూడదని) అని గౌరవిస్తాం లేకపోతే తోడు లేరుగనుక తోడు అవటానికి ప్రయత్నిస్తారు. కయీను చెడ్డవాడని గుర్తుపట్టడానికి వాని నుదుట గుర్తును వేశాడు దేవుడు. పెళ్ళయిన స్త్రీని గుర్తుపట్టడానికి మనవాళ్ళు పెట్టిన గుర్తులేగాని ఇది ఆచారం కాదు, సాంప్రదాయం మాత్రమే. ఒకసారి నా స్నేహితునితో వెళ్తున్నపుడు ఒక సోదరికి నుదుటబొట్టు మంగళసూత్రం లేదు, గాజులు కూడా లేవు, ఏదో ఆలోచిస్తూ ఎదురుగా వస్తుంది. చూస్తే చాలా చిన్నవయస్సు. అపుడు నా స్నేహితుడన్నాడు అయ్యో ఇంతచిన్న వయస్సులోనే ఎంత ఘోరం జరిగింది. భర్తపోయాడా పాపం! అని అడిగాడు. నాకు అతని అమాయకత్వానికి బాధ, ఆ సంఘం పెట్టిన సిద్ధాంతానికి కోపం వచ్చింది. నేటి క్రైస్తవ్యాన్ని చూసి నవ్వాలో - ఏడవాలో, అసహ్యించుకోవాలో తెలియనిస్థితి. భర్త బ్రతికుండగానే విధవరాలిగా అన్యులచేత పిలవబడే దశకి చేరింది నేటి క్రైస్తవులలో కొంతమంది పెట్టిన ఈ పనికి మారిన రూలు ఈ మంగళసూత్రం కట్టే ఆచారం లేక సాంప్రదాయం లేదా పద్ధతి చాలా దేశాలలో చాలా తెగల్లో లేదు. ఒకపుడు పెళ్ళికి గుర్తుగా రక్త సింధూరం పెట్టేవారు. తర్వాత పసుపుకొమ్ముకట్టేవారు ఇప్పుడు విలువగల బంగారంతో చేయిస్తున్నారు. ఇది కొందరికి అప్పుడప్పుడు అత్యవసర పరిస్థితిలో ఆర్థికంగా ఆదుకొంటుందని







మనలో చాలా మందికి తెలుసు ఆలోచించండి. ఎక్కువ తులాలు పెట్టిన మంగళ సూత్రాలను దొంగలు లాక్కెళ్ళడం గూడా జరుగుతుంది. కావున కొందరు రోల్డు గోల్డు మంగళసూత్రం - తాడు కూడా ధరిస్తున్నారు. అందుకే ఇది పెళ్ళయిన స్త్రీకి గుర్తు అంటున్నాను. పవిత్రత అనేది మూడుముళ్ళలోనూ, బంగారం - సూత్రంలో లేదు. మనిషి మనసులో ఆలోచన కుండాలి. మనసులు ఏకమై బంధింపబడాలి. అది పెళ్ళికి అసలైన బంధం పవిత్రబంధం. అయితే లోకానికి గుర్తు కోసం మాత్రమే ఈ మూడు ముళ్ళ బంధంతో కూడిన మంగళసూత్రం.

# అన్యుల ఆచారములు

ఆచారాలు అంటే ఏమిటో అనేకమంది అన్యులకే తెలియదు. మన క్రైస్తవులకు అసలే తెలియదు. ప్రతి దాన్ని ఆచారంగానే చూస్తున్నారు తప్ప. సాంప్రదాయం, అలవాట్లు, సంస్కృతి అనే వాటికి ఖచ్చితమైన అర్థం తెలుసుకొని మాట్లాడాలి. అన్యజనులు చేసే వాటిలో ఏది మనం చేయకూడదో మన బైబిల్ చెప్పింది గనుక వాటిని ఆచారాలుగా భావించి మనం చేయకూడదు. అయితే అన్యజనులు దేవునిలోనికి వచ్చినపుడు వారు ఏఏ ఆచారాలు మానుకోవాలో బైబిల్ చెప్పింది. తీయండి మీ చేతిలో ఉన్న బైబిల్‌ను "కాబట్టి అన్యజనులలో నుండి దేవుని వైపు తిరుగుచున్న వారి మనస్సును కష్టపెట్టక విగ్రహ సంబంధమైన అపవిత్రతను, జారత్వమును, గొంతు పిసికి చంపిన దానిని, రక్తమును విసర్జించుటకు వారికి పత్రిక వ్రాసి పంపవలెనని నా అభిప్రాయము - విగ్రహములకు అర్పించిన వాటిని, రక్తమును, గొంతుపిసికి చంపిన దానిని, జారత్వమును విసర్జించవలెను. ఈ అవశ్యకమైన

వాటికంటే ఎక్కువైన యే భారమును మీమీద మోపకూడదని, పరిశుద్ధాత్మకును మాకును తోచెను. వీటికి దూరముగా ఉండుటకు జాగ్రత్తపడితిరా అది మీకు మేలు - మీకు క్షేమము కలుగునుగాక....'' (అపో.కా. 15:20,28,29).

అంటే పైన చెప్పిన విగ్రహారాధన, జారత్వము, విగ్రహాకుల అర్పించినది తినుట, గొంతుపిసికి చంపినది, రక్తాన్ని అలాగే ఉడకబెట్టి తినుట అనునవి మాత్రమే దేవుని దృష్టిలో అన్యుల ఆచారములు అన్న మాట. పైవాక్యములు కూడా సత్యము పరిపూర్ణము కాక మునుపు వ్రాసినవే. ఎందుకంటే ఆ తర్వాత పౌలు గారి ద్వారా పత్రికలలో వాటికి వివరణ ఇప్పించి ఇంకా వీటిలో కూడా మార్పులు చేయించాడు (1కొరింథీ 8:1-18). విగ్రహారాధన ప్రపంచమంతటా ఉన్నది. ప్రపంచంలో ఊరికి - వాడకో దేవుడు, ప్రతి జాతికో దేవుడు, కులానికో దేవుడు, దేవత ఆరాధన ఉన్నది. అందుకే బైబిలు దీనిని ఖండించింది. అసలు మన దేశంలో చాలామంది హిందూ సోదరులు నేడు ఆచరిస్తున్న మొక్కుబడులు, బలులు, రక్త ప్రోక్షణలు, అన్నీ ఆనాడు దేవుని పిల్లలైన ఇశ్రాయేలీయులు ఆచరించినవే. అనగా ఒకపుడు బైబిల్ చెప్పినవే! కొత్తవి గాని ప్రత్యేకంగా మనదేశం వారివి మాత్రమే కావు.

అయితే వాళ్ళు ఒక విధంగా ఆచరిస్తే అవి కాలానుగుణంగా దూరం, దేశాలుగా అవతరించిన తర్వాత ప్రాంతాల వారిగా మారి నేడు ఇంకా ఇక్కడ ఆచరిస్తున్నారు. క్రీస్తు వచ్చాక అవన్నీ ఆగిపోయినవి. నమ్మిన యూదులు మానేశారు. నమ్మనివారు ఇంకా ఆచరిస్తున్నారు, మనవారు గూడా (భారతీయులు) అంటే, క్రీస్తును నమ్మినాక తప్పక మానేస్తారు. మానివేయాలి. అయితే







దీని విషయంలో యెషయా, కీర్తనాకారుడి ద్వారా దేవుడు తన పిల్లలను మాత్రమే తిడితే నేడు దుర్మాత సేవకులు క్రైస్తవులు (దేవుని పిల్లలు) కానివారిని అన్యులను మాత్రమే తిట్టి రెచ్చగొట్టి క్రీస్తుకు, క్రైస్తవ్యానికి వారిని విరోధులుగా మార్చి అసలైన సువార్తకు ఆటంకములు కల్గించుచున్నారు. విగ్రహము వట్టిదని, మాట్లాడదని, వాసన చూడదని దాని జోలికి వెళ్ళవద్దని, జీవముగల నన్ను సేవించమని దేవుని పిల్లలైన ఇశ్రాయేలీయులకు చెబితే, దేవుడే తెలియక విగ్రహారాధన చేస్తున్న వారికి దేవుడి గూర్చి వివరించకుండా, దూషణ చేసి దూరం అవుతూ, వారిని దేవునికి దూరం చేస్తున్నారు చాలామంది విశ్వాసులు (కీర్తన 115:4-8). పనికిరాని పాత బోధలతో పగలు పెంపొందింపజేస్తూ క్రీస్తు చూపిన సోదర ప్రేమ స్వభావానికి సవాలుగా నిలుచుచున్నారు. అనేకులను దేవునిలోనికి రాకుండ అడ్డుకొంటున్నారు. సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుట లేదు. క్రైస్తవులకు క్రైస్తవులుగాను, క్రైస్తవులు కాని వారికి వారిలాగే ఉండి వారితో స్నేహం చేసి ప్రేమించి వారిని దేవుని దగ్గరకు లాక్కురావాలనే బోధ మరిచిపోజేస్తున్నారు. (1కొరింథీ 5:10, 9:19-23) క్రైస్తవుడైన పౌలు యూదుల కోసం మళ్ళీ గుండు కొట్టించుకొని, మొక్కుబడులు చెల్లించి అనేకులను దేవునికోసం సంపాదించలేదా? (అపో.కా. 21:17-26).

చాలా సం॥లు నుండే ప్రత్యేకంగా క్రైస్తవులలో కొన్ని సంస్థల వారు స్త్రీలకు బాప్తీస్మం ఇచ్చేముందు వారిబొట్లు తీసివేసి, గాజులు పగులగొట్టి (భర్త చనిపోయిన విధవరాలికి చేసే విధంగా) నానా హంగామా చేసి వారికి బాప్తీస్మం ఇచ్చుచున్నారు. తీయనంటే బాప్తిస్మం ఇవ్వడం లేదు (మా సువార్త దండయాత్రలో దీనిమీదే ఎక్కువమంది ప్రశ్నలు వేశారు). అలాగే బాప్తిస్మం తీసుకోకుండా

ఆగిపోయి కొన్ని సం॥రాలు అయినా తీసుకోలేక పోయిన / పోవుచున్న చాలామంది స్త్రీలను చూపగలను. చాలామంది స్త్రీలు క్రీస్తును నమ్మి దేవుని రాజ్యం (సంఘం)లోనికి రావాలని ఉన్నా తమ భర్తలు, అత్తమామలు, ఇంకా కుటుంబంలోని వారు నమ్మక పోవడం బొట్టు, కాటుకతో పాటు నగలు, మంగళసూత్రాలు తీసేయడం వలన తమ వారు వెలివేస్తారనే భయంతో అనేకులు క్రీస్తు నొద్దకు రాలేకపోవుచున్నారు. మరికొందరైతే ఈ మాయ బోధను నమ్మి భర్తలను గూడా వదిలివేసి బజారుపాలై, దేవుని ఆజ్ఞను అతిక్రమించి నరక పాత్రులగుచున్నారు. ఇంకొక సంస్థవారు ఆడవారినైనా మగవారినైనా అబ్జర్వేషన్‌లో పెట్టి ఆరు నెలలకో సంవత్సరానికో బాప్తీస్మం ఇస్తున్నారు. బైబిల్‌లో మాత్రం ఈ పద్ధతి లేదు. ఎవరైతే పాపక్షమాపణ నిమిత్తం మారుమనస్సు పొంది బాప్తీస్మం కావాలి అని అడగ్గానే ఆనాడు బాప్తీస్మం ఇచ్చారు (అపో.కా. 2:37-42, 8:35-38, 10:47, 48, 16:30-33) అపోస్తలులు, శిష్యులు.

అంతేకాని పనికి రాని విషయాల మీద వత్తిడి తెచ్చి, బలవంతం చేసి బాప్తీస్మం ఇవ్వలేదు పైగా రాత్రి - పగలు అనే బేధం లేకుండా చాలా నీళ్ళున్న చోటులో, నీటిలో ముంచి బాప్తీస్మం ఇచ్చారు. (యోహాను 3:23) ఇంకా తడవు చేయకూడదని (అపో.కా. 22:16) చెప్పారు ఎందుకంటే ఇంకోక్షణంలో వీరు ఉంటారో లేదో వీరికి తెలియదు (యాకోబు 4:14-17) లేదా యేసు స్వామి ఏ క్షణంలోనైనా రావచ్చు. నేడే రక్షణ దినం. ఇదే అనుకూల సమయం అని వారు చెబితే వీళ్ళు అబ్జర్వేషన్‌లో పెడితే ఈలోగా వీరు చనిపోతే ఎవ్వరు దీనికి భాద్యులు అవసరమైన శరీర విషయాలమీద గంటల కొద్ది ప్రసంగించి దేవుని సేవ ముసుగులో







సాతాను అనుచరులు వారి బాప్తీస్మమును ఆపి, అనేకుల మంగళ సూత్రాలను తెంపి, దేవుని రాజ్యంలోనికి రాకుండ చేయుచున్నారు. పైగా వీటికి భర్త / భార్య / బంధువుల అడ్డు చెబితే వాళ్ళను వదిలేసి బయటకు రండని తప్పుడు బోధ చేయుచున్నారు. దేవుడు నరుని పై వేషాన్ని చూడడు, వారి ముఖాన్ని లెక్క చేయడు (గలతీ 2:7) అని తన వాక్యంలో స్పష్టంగా చెప్పాడు. మీ మనస్సు మారాలి గాని పేరు, రూపం, వస్త్రధారణ ఇంకా మతంగాదు మారాల్సింది.

కావున దేవుని పిల్లలైన సహోదర, సోదరీమణులారా క్రీస్తు శిష్యులు (క్రైస్తవులు) కావాలనుకుంటే దొంగ బోధకులు ఎలాంటి ఆటంకములు పెట్టినా! ఇంకో బోధకుడు సమయం లేదని సాకు చెప్పినా! వెంటనే మీరు ఇంకొక క్రీస్తు శిష్యుని దగ్గరకు వెళ్ళి ఆ క్షణంలో బాప్తీస్మం పొందాలి. ఎందుకంటే మీ ఆత్మను పరలోకానికి చేర్చే బాధ్యత మీదే గాబట్టి, దేవుడు కారణం సహించడు మా పాస్టరు గారు ఇవ్వలేదు, పండుగకో, ఆదివారమో, అమావాస్యో, క్రొత్త సం॥ అనో వాయిదా వేయకూడదు. ఇవ్వనందుకు అతనికి, తీసుకోనందుకు నీకు నరకమే. ఆభరణాలు, అలంకరణ ఉన్నా లేకపోయినా వచ్చే లాభంలేదు, నష్టం లేదు. నీ మనస్సు, ఆలోచనలు క్రియలు తెల్లగా, అందంగా ఆకర్షణీయంగా ఉండాలి. అంతేగాని గుడ్డివారు గుడ్డి వాడికి త్రోవ చూపితే ఇద్దరూ కల్సి గుంటలో పడుతారు అన్నట్లు ఉండకూడదు. ఏ స్థితిలో ఎలా ఉన్నా ఎక్కడ ఉన్నా తెల్లబట్టలను గూర్చి, పైనున్న సొమ్ములను గూర్చి ఆలోచించకూడదు.

యేసుక్రీస్తు లోక రక్షకుడు అని తెలుసుకొన్నాక నమ్మి బాప్తిస్మం పొంది రక్షణ పొందుట అత్యవసరం. బాప్తీస్మం ద్వారా వెంటనే పరిశుద్ధాత్మను వరంగా పొందాక ఈ లోక విషయాలను

వేటిని పట్టించుకొనని వారుగాను, ప్రత్యేకంగాను దేవుని పిల్లలై ఉంటారు. బాప్తీస్మం తీసుకోనంత వరకు ఈ లోకాధికారి క్రిందనే ఉంటాం గనుక వాడు ఒప్పుకోడు, ఈ శరీరం కూడా ఒప్పదు. ఎప్పుడైతే పరిశుద్ధాత్మ అను వరమును పొందుతామో అపుడు అన్నీ వదలగలము. అప్పుడు కూడా ఆభరణాలు వదలకపోయినా నష్టం లేదు గాని ఈ ఆత్మతో ఆత్మానుసారముగా శరీర క్రియలను చంపగలము.

ఆచారములు, సాంప్రదాయములు, సంస్కృతులు అంటే కొంతవరకు వివరంగా తెలుసుకొన్నాం. అన్యజనులు విగ్రహాలను ఆరాధిస్తారు, పూజిస్తారు. మనం అలా చేయకూడదు. ఇంకో మాటగా వారు, ఏకాగ్రత కోసమే ఆ విగ్రహాలు అని చెబుతారు. మనంకూడా ఏకాగ్రత పేరుతోనో దేవుని పేరుతోనో “సిలువ”ను లేదా యేసుక్రీస్తు ఫోటోలను కూడా ఆరాధించకూడదు. ఈ సృష్టిలో ఏ రూపాన్ని (యేసుక్రీస్తు రూపంతో సహా) కూడా మనం పూజింపగూడదు. ఎవరో వేసిన చిత్రాలను యేసుక్రీస్తు ఆకారం అని క్యాలెండర్ల గానో, చిత్రాలుగానో, పుస్తకాల మీద ముఖచిత్రాలుగానో వేసినా, వాటిని అమ్మినా, కొన్నా, విగ్రహారాధనను ప్రోత్సహించిన వారమవుతాం. అలాగే అన్యులు పండుగలు ఆచరిస్తారు. మనం పండుగలు చేయకూడదు. వారు తిట్టిన వారిని తిడుతారు, వాళ్ళ అంతు చూసే దాక (పౌరుషం, వంశగౌరవం పేరుతో) వదలరు మనమైతే తిట్టిన వారిని తిట్టక, దీవించి వారి కోసం ప్రార్థన చేయాలి మనకు శత్రువులు అనుకొన్న వారిని మరింత ప్రేమించాలి. దీనినే గుణమనే అక్షయాలంకారము అని దేవుడు చెప్పాడు. వాక్యానుసారమైన ప్రవర్తనతో అలంకరించుకొని తీరాలి.







ఇదే మనకు అన్యులకు మధ్యన ఉండాల్సిన తేడా, క్రైస్తవులను గుర్తుపట్టే విధానం. అంతేకాని, బట్టలు, పైవేషం, అలంకరణలో తేడాకాదు. లోపల మార్పు కష్టం అని, పైన మార్పు సుళువని ఇది మార్చుకొంటున్నారు. అసలు పై వేషాన్ని త్వరగా మార్చేసేవారు తమ మనసును మాత్రం మార్చుకోలేరు. ఎంత భయంకరం? అలాగే వారు తెలిసీ తెలియక చేస్తున్నవాటిని దూషించి, విమర్శించి దూరం చేసుకోక, ప్రేమతో వివరణ ఇవ్వాలి. బైబిల్‌లో చేయవద్దన్న ఆచారాలను చేయకూడదు. చేయుమని చెప్పిన వాటిని మానకూడదు. చెప్పని వాటిని గూర్చి అసలు ఆలోచించకూడదు. ఎవరైనా బైబిల్‌లో లేనిది దైవోపదేశములని చెప్పినా పట్టించుకోకూడదు. బైబిల్‌లో చెప్పలేదు అంటే ఆ సంగతులు మన రక్షణకు ఏమాత్రం ఆటంకము కాదు అని గ్రహించాలి. తెల్లని బట్టలు వేసుకొని చేతిలో నల్లని అట్టగల బైబిల్ పట్టుకొని, ఇంకా మెడలో సిలువ వేలాడేసుకొని హల్లెలూయా లేదా ప్రైజ్ ద లార్డ్ లేక వందనాలు అని అన్న ప్రతివాడు భక్తుడు / దైవజనుడు కాదని గ్రహించుకోవాలి. పైవేషం కాక, వారి మాటలు, క్రియను బట్టి ఎవరు క్రైస్తవులో తేల్చుకోవాలి. ఎవరు పాపులో ఎవరు పరిశుద్ధులో తేల్చేది క్రీస్తే గాని మనం కాదు. మన పనిమాత్రం ఆయన (క్రీస్తు) గుణాతిశయాలను మాత్రమే ప్రచురిస్తూ వెళ్ళాలి. (1పేతురు 2:9) ఆయన (క్రీస్తు) బోధలను (అనగా దేవుని ఆజ్ఞలను) మాత్రమే పాటించాలి (1యోహాను 5:3) ఇదే అసలైన అలంకరణ.

# క్రైస్తవ స్త్రీల అలంకరణ

చివరిగా క్రైస్తవులైన తర్వాత స్త్రీల యొక్క అలంకరణ లేదా వేషధారణ గూర్చి పరిశీలిద్దాం. మరియు అలంకరణలో భాగంగా ఆభరణాలు కూడా వస్తాయి. నాటి నుండి నేటి వరకు అనేకమంది స్త్రీలలో (పురుషులలో కూడా) ఎక్కువ మందికి (95%) అలంకరణ మీద ఆసక్తి ఎక్కువ. అయితే దీనినే ఎక్కువగా మన బోధకులు ఖండించడం చూస్తున్నాం. ప్రతి స్త్రీలో ఈ నాడు ఈ కోరిక ఇంకా ఎక్కువవుతుంది, మనం వద్దనందుకేనా అని ఎవరూ ఆలోచించడం లేదు. దేవుడు దీనిని వద్దన్నాడా? మన ఇష్టానికొదిలేసాడా? ఆలోచిద్దాం. ముందుగా చెప్పినట్లే క్రొత్త నిబంధనలోని వాటి గూర్చి పరిశీలిద్దాం. ఎందుకంటే పాత నిబంధనలో కొన్నిచోట్ల దేవుడు మాట్లాడాడు కాని అవి ఇశ్రాయేలీయులకే వర్తించును. అవి క్రొత్త నిబంధన క్రిందికి వచ్చే సర్వలోకంలో ఉన్న స్త్రీలకు వర్తించవని గుర్తుంచుకోవాలి. అలాగే యెషయా 3:19లో ఇశ్రాయేలు జనాంగాన్ని (స్త్రీలు + పురుషులు) అంతటిని ఒక కన్యనుగా పోల్చి వారికున్న గర్వాన్ని తీసివేస్తానని మరియు ఇంకా యెహెజ్కేలు 7:19-22, 8:17, న్యాయాధిపతులు 8:24-30 మొదలైనచోట్ల చెప్పిన ఆభరణాలను ఎవ్వరైతే వాటి మీదే మనస్సుంచుకొని గర్వాంధులైనారో వారికే వర్తించుతాయి అని ముందుగా గ్రహించాలి. మరి మన క్రైస్తవులకైతే.... "మరియు స్త్రీలును అణుకువయు, స్వస్థబుద్ధియు గలవారై యుండి తగు మాత్రపు వస్త్రములు చేతనే గాని, జడలతో నైనను అలంకరించుకొనక, దైవభక్తి గలవారమని చెప్పుకొను స్త్రీలకు తగినట్లుగా సత్ క్రియలతో తమ్మును తాము అలంకరించు కొనవలెను."" (1తిమోతి 2:9-11).







"జడలు అల్లుకొనుటయు, బంగారు నగలు పెట్టుకొనుటయు, వస్త్రములు ధరించుకొనుటయు నను వెలుపటి అలంకారము మీకు అలంకారముగా ఉండక సాధువైనట్టియు, మృధువైనట్టియు నైన గుణమును అక్షయాలంకారములుగా మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను అది దేవుని దృష్టికి మిగుల విలువ గలది. అటువలె పూర్వము దేవుని ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలును తమ స్వపురుషులకు లోబడియుండుట చేత తమ్మును తాము అలంకరించుకొనిరి. ఆప్రకారము శారా అబ్రాహామును యజమానుడని పిలుచుచూ అతనికి లోబడియుండెను. మీరును యోగ్యముగా నడుచుకొనుచూ (మేలుచేయుచు) ఏ భయమునకు బెదరకయున్న ఆమెకు పిల్లలగుదురు" (1పేతురు 3:3-8)

పై రెండు వాక్యభాగములలో దాదాపు 100% ఇద్దరూ (పౌలుగారు, పేతురుగారు) పరిశుద్ధాత్మ ప్రేరణతో ఒకేరీతిగా వ్రాశారు. అయితే పేతురు గారు ఇంకా కొంచెం ముందుకెళ్ళి పూర్వపు స్త్రీలను గూర్చి చెప్పుచూ ప్రత్యేకంగా శారమ్మ గారిని గూర్చి వ్రాశాడు. జాగ్రత్తగా గమనించాలి పౌలు సత్యవాక్యమును సరిగా ఉపదేశించమన్నాడు. (2తిమోతి 2:15). పేతురు గారేమో వాక్యాన్ని వక్రముగా తిప్పేవారుంటారు చాలా జాగ్రత్త అని (2పేతురు 3:15-17) వ్రాశారు. పైరెండు వాక్యభాగములలో రెండింటిలో ఒకేరీతిగా ఉన్న భాగమును ముందుగా పరిశీలిద్దాం. దేవుని రాజ్యంలో, పరలోక రాజ్యంలో అనగా భూమి మీదకు దిగి వచ్చిన నూతన యెరూషలేము అయిన సంఘములో నుండి రక్త, మాంసాలను తరిమి కొడుదాం.

# జడలు అల్లుకొనుట

మన దేశంలో చాలామంది స్త్రీలు ఒకే జడ వేసుకొంటారు చిన్నవాళ్ళేమో (స్కూల్‌కు వెళ్ళేవారు) ఎక్కువగా రెండు జడలు వేసుకొంటారు. ఎక్కువమంది కొప్పులేదా, ముడి వేసుకుంటారు. కొంతమంది క్లిప్ పెట్టి వదిలేస్తారు (గుఱ్ఱం తోకలాగ) ఇంకొంతమంది బాబ్డ్ హెయిర్ కటింగ్ చేసుకొంటున్నారు. అయితే కొన్ని ఆఫ్రికా మరియు అరబ్బు దేశాలలోని స్త్రీలు లెక్కకు మించి చిన్న చిన్న జడలు వేసుకొని చాలా సమయాన్ని వాటికే హెచ్చిస్తున్నారు. అలాగే నేటి పాప్ గాయనీ, గాయకులు, క్రీడాకారులు కూడా ఈ విధంగా ఎక్కువ జడలు వేసుకుంటున్నారు. అలా ఎక్కువగా జడలు వేసుకొని సమయాన్ని వృధా చేయొద్దు అన్నాడు గాని అసలు జడలే వేసుకోవద్దు అని చెప్పలేదు. అదే మీకు అందంగా భావించవద్దు అన్నాడు. వెంట్రుకలు విరబోసుకొని గాలికి తిరగమనిలేదు. హెయిర్ కటింగ్ చేసుకో వద్దనక, మన దైనందిన జీవితంలో చేసే పనికి అడ్డురాని విధంగా వాటిని ముడేసు కొంటావో, జడలేసుకొంటావో మనల్నే ఆలోచించు కోమన్నాడు. వాటిమీదనే జీవితమనే విలువైన సమయాన్ని పాడుచేసుకోవద్దు. వెంట్రుకల పెరుగుదల విషయంలో దేవుడు ప్రత్యేకత చూపాడు గదా ఆలోచించండి. కంపుకొట్టకుండా అసహ్యంగా కనపడకుండా చూడాల్సిన భాద్యత కూడా స్త్రీలదే తప్ప దేవునికేం సంబంధంలేదు. పైగా స్త్రీకి తలవెంట్రుకలు పైట చెంగుగనుక వెంట్రుకలు పెంచుకొనుట ఘనం అన్నాడు. (2కొరింథి 7:15).







# తలలో పూలు

తలలో పూలు పెట్టుకోవడం పైన కూడా కొన్ని సంఘాలలో ఆంక్షలున్నాయి. అన్యస్త్రీలు గుడికెళితే మాత్రం తప్పక పూలు పెట్టుకొంటారు. గాని క్రైస్తవులు చర్చిని గుడి అని సంబోధిస్తున్నారు గాని స్త్రీలు పూలు పెట్టుకోవద్దంటారు. ఎందుకంటే అది అన్యుల ఆచారమంటారు. ఇంతకీ స్త్రీలతో పాటు పురుషులకు కూడా పూలు అంటే ఇష్టమే. మనరి వద్దనే ఈ పూలను దేవుడు మనిషికంటే ముందే పుట్టించి అవి మంచివని ఎందుకు చెప్పాడో ఎవరు ఆలోచించడంలేదు. పూలకన్నా ప్రత్యేకత మరి దేనికి లేదన్నది వాస్తవం. దీనిని గూర్చి బాగా ఆలోచించి పూలు వాడబడుతున్న విధానం గూర్చి పరిశోధించాను.

పుట్టినరోజు పూలదండలు, పెళ్ళిరోజు పూలదండలు, సన్మానం రోజు పూలు, చావురోజు పూలు, సమాధి మీద పూలు, గృహ ప్రవేశం రోజు పూలు, ఆస్పత్రిలో ఉన్న రోగులకు పూలు (బొకేలుగా ఇవ్వడం), ఎంగేజ్‌మెంట్‌లో పూలు - పండ్లు, తలలో పూలు, చివరకు బెడ్‌రూంలో శోభనానికి పూలు, స్త్రీలు రజస్వల అయ్యాక పుష్పాలంకరణ, ఇలా పుట్టి, పెరిగి, బ్రతికి, చచ్చేంతవరకు మనిషి జీవితంలో పూలకున్న పాత్ర చాలా పెద్దదిగా కనబడుచున్నది. పూలలోనుండి కొన్ని రకాల మందులు, సెంట్లు మొ॥ తయారు చేస్తున్నారు అంటే ఆలోచించాను. కొన్ని పూల రెమ్మలు తింటారు కూడా.

మనకంటె ముందు పుట్టిన ఈ పూలతో మనిషి అందం, ఆకర్షణ కన్నా, ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఉన్నదని నా

పరిశోధనలో తేలింది. పరిమళంలో ఎన్నో రోగ కారక క్రిములు నశించే రసాయనాలున్నాయి. అందుకే ఆస్పత్రిలో రోగికి పూల బొకే, లేదా పుష్పగుచ్ఛం ఇస్తారు మనవాళ్ళు. రూంలో ఉన్న బ్యాక్టీరియా నశించి ఆరోగ్యం చేకూర్చాలంటే ఇంటి దర్వాజ నుండి మొదలు బెడ్ రూం వరకు పూలను తీసుకెళుతున్నాం. ఒక్కొక్క పూవుకు ఒక్కో రోగ నిరోధక శక్తి ఉంది గనుకనే కొన్ని సందర్భాలలో కొన్ని రకాల పూలనే వాడుతున్నారు. మన పూర్తీకులు కొన్ని ఆరోగ్య సూత్రాలను సాంప్రదాయాల పేరుతో / దేవుని పేరుతో ప్రవేశపెట్టారు. అపుడే మనిషి భయపడైనా తప్పక చేస్తాడని.

స్త్రీకి తలలోపూలు, తన మెదడును ఉత్తేజ పరచడానికి వెంట్రుకలలో ఉన్న చెడు బ్యాక్టీరియా నశించడానికే పెట్టి ఉండాలి. మల్లెపూల వాసనతో మనిషికి చల్లదనం పెరిగి మనసు ఉల్లాసంగా ఉంటుంది. అంతేగాని అందంకోసం కాదు. పూల లోని రసాయనాలు, పరిమళాలు పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తాయి. గనుక పెళ్ళికి, చావులకు పూల దండలు తప్పనిసరి. కొందరు విదేశీ స్త్రీలు ఇండియా వచ్చినపుడు వారు పూలు పెట్టుకోలేదని ఇక్కడి బోధకులు మన వాళ్ళను వద్దంటున్నారు. కాని వారి తలలో జడగాని, ముడి (కొప్పు) ఉండదని మర్చిపోతున్నారు. వారి చేతుల్లో పూల బొకేలుంటాయని మరచారు గనుక తలలో పూలు సంఘంలోని స్త్రీలు ధరించడం ఎంతమాత్రం తప్పుకాదు అని గ్రహిద్దాం.

క్రీస్తు ప్రభువు కొండమీది ప్రసంగంలో (మత్తయి 6:28) అడవి పూవులను సొలోమోను కన్నా వైభవంగా అలంకరించానంటున్నాడు. పూలనే దేవుడు అలంకరించాడంటే, ఆపూలను స్త్రీ తలలో పెట్టుకొని అలంకరించుకోవడం తప్పా.







అయినా ఏ తండ్రి అయినా తన కూతురు అందంగా ఉంటే ఆనందిస్తాడా? అసహ్యించుకొంటాడా? చెప్పండి.

అయితే స్త్రీలు తమ అందం కోసమే ఈ అలంకరణ అంతా అని భావించి షోకులు చేసుకొంటే శిక్ష అనుభవించేది వారే. ఎందుకంటే "అందం మోసకరము, సౌందర్యము వ్యర్థము" అని దేవుడు ముందే చెప్పాడు గనుక గొప్ప కోసము అలంకరించుకొంటే మోసపోయి అన్యాయమయిపోయేది వారే గనుక దేవుడిచ్చిన స్వాతంత్ర్యమును దుర్వినియోగ పరచుకొన్న వారెవరైనా దురవస్థల పాలవుతారని దేవుడిచ్చిన సాక్ష్యమును అనేకచోట్ల కళ్ళారా చూస్తున్నాం, చెవులారా వింటున్నాం. అయితే ఆ దేవుని సన్నిధికి వచ్చే వారికే పూవులను నిధిస్తే, దేవునిని నిషేదించినట్లే కదా! ఆలోచించండి.

## వస్త్రములు

ఇక్కడ మిగుల వెలగల వస్త్రములు వద్దు అన్నాడు ఎందుకంటే మామూలుగా శరీరాన్ని కప్పుకోడానికి సరిపడా వాడమన్నాడు. అంటే ఈ కాలంలోని స్త్రీలు మరీ విలువైన పట్టుచీరలను పోటీపడి కొనుక్కొని తమ ధనాన్ని వృధాగా బీరువాలలో బంధించుచున్నారు. అలాగే వాటికోసం భర్తలతో పోరాడి సంసారంలో కష్టాలు తెచ్చి పెట్టుకొని అప్పులపాలై తమ భర్తలను అవినీతికి (లంచం) ప్రోత్సహిస్తున్నారు. కావున మిక్కిలి వెలగలవి గాక అంటున్నాడు - అంతేగాని వాటిలో రంగుల బట్టలా? తెల్లబట్టలా? అని కూడా చెప్పలేదు. ప్రతి మాట తర్వాత కామా పెట్టాడుగాని, ఫుల్‌స్టాప్ పెట్టలేదు. అసలు వస్త్రములే వద్దు అనలేదు గదా! ప్రకటన గ్రంథంలో చెప్పిన తెల్లని వస్త్రములు

మన నీతిక్రియలు అన్నాడు కాని నిజంగా అది బట్టలను గూర్చికాదు. తెలుపు పరిశుద్ధతకు గుర్తు అని చెబితే మన క్రియలు, ఆలోచనలు హృదయం తెల్లగా ఉండాలి. తెల్లబట్ట వేసుకొని పరిశుద్ధులం అనకూడదు. ఎందుకంటే తెలుపు బట్టలకుంది గాని మనకు లేదని గ్రహించాలి. అలాగని తెల్లబట్టలు వద్దని కూడా కాదు. ఎవరిష్టం వారికి వదిలివేయాలి. అందరూ స్వతంత్రులే కదా!

ప్రతీ దేశంలో, లేక ఒక్కో ప్రాంతంలో జీవించే ప్రజలు ఒక్కోరీతిగా వస్త్రధారణ చేస్తారు. ఉదాహరణకు, మన పిల్లాడిని ఒక స్కూల్‌లో చేర్పించా మనుకోండి ఆ స్కూలు పద్ధతి ప్రకారం యూనిఫారం, టై, బూట్లు వగైరా తప్పని సరిగా వేయాలి. లేకుంటే ఆ స్కూల్‌కు మన పిల్లలని రానివ్వరు. అన్ని కొనితెచ్చి అందంగా ముస్తాబు చేసి పంపిన పిల్లవాడు, పరీక్షల్లో తప్పాడనుకోండి.... మనం ఏమంటామో తెలుసా! ఒరేయ్ డ్రస్సు, టై, బూట్లు వేసుకోవడం కాదురా, చదివి పాస్ కావాలి అని తిడుతాం! అంటే ఆ యూనిఫారం వద్దని కాదు అది ఉన్నా బాగా చదివి, పరీక్షల్లో నెగ్గడం ముఖ్యం అన్నమాట. అలాగే కొన్ని ఆఫీసులలో, ఫ్యాక్టరీలలో వారు సూచించిన ప్రత్యేక యూనిఫారంలనే తప్పనిసరిగా వాడాలి. ఇంకా పోలీస్, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీలలోనైతే తప్పనిసరిగా వాడితీరాలి. లేకుంటే డ్యూటీ చేయలేం. అందుకే ఇక్కడ జడలు, బట్టలు, బంగారు నగలు ముఖ్యం కాదుగాని మీ అంతరంగ స్వభావం ముఖ్యం అని అంటున్నాడు దేవుడు.

స్వస్థబుద్ధి అనగా ఆత్మరోగం లేకుండా ఉండడం, మనబుద్ధి ఆలోచనలకు స్వస్థత అనగా ఆరోగ్యకరమైన బుద్ధికలిగి ఉండాలి. ఆలోచనలకు మూలం ఆత్మగనుక, బుద్ధిరోగమే ఆత్మరోగం,







సాత్వీకం, కలిగి అందరికి లోబడి తగ్గించుకొనే స్వభావం కల్గి ఉండడం ముఖ్యంగా భర్తకు లోబడుట అని అర్థం. అన్ని ఆభరణాలు తీసేసి, తెల్లబట్టలు వేసుకొని భర్తను మాత్రం నలుగురిలో మీకు ఏం తెలువదు మీరు ఊరుకోండి అని గట్టిగా గద్దించితే నీ వేషం భక్తి ఎందుకు పనికిరాని దవుతుంది. ఈనాడు చాలామంది స్త్రీలు తమ భర్తలను గూర్చి సంఘంలోను, ప్రక్కవారితోను చాలా చులకనగా మాట్లాడుతున్నారు. వీరంతా పరిశుద్ధాత్మను పొందాం అని చెప్పుకొనే వారే. అలాగే భర్తలను కంట్రోల్ చేసి ఒక ఆట ఆడించే వారు గూడా ఉన్నారు. సత్‌క్రియలచేత అలంకరణ అంటే భర్తకు లోబడుట అని అర్థం, నీ భర్త ఎలాంటి వాడైనా అనగా మంచివాడా, చెడ్డవాడా, తాగుబోతా అని ఆలోచించకుండా లోబడాలి ఎందుకంటే ఇక్కడ మీ భర్తలకు లోబడుమన్నాడే గాని మంచివారు, విశ్వాసులైతేనే లోబడుమని లేదు. ఇంకా తీవ్రంగా ఆలోచించితే వాక్యం చెప్పకుండానే మీ ప్రవర్తన ద్వారా వారిని దేవునిలోనికి తీసుకొని రమ్మన్నాడు (కొరింథీ 1:7-17), (1పేతురు 3:1-2) అంతే గాని మంచివాడు కాకపోతే విడిచిపెట్టమని వ్రాయించలేదు అలాగే భర్తలకు గూడా తన భార్య ఎలాంటిదైనా ప్రేమించాలి అని వ్రాశాడు.

ఏం కష్టమొచ్చినా ప్రక్కనున్న మనుష్యులకు కాకుండా దేవునికి మొరపెట్టాలి ఆయనే చూసుకొంటాడు. ఇందులో లోకజ్ఞానం (స్వంతజ్ఞానం) పెట్టమా! అంతే సంగతులు అని వ్రాయించాడు ఆలోచించండి. సత్యమంటే వాక్యం అనగా వాక్యానికి లోబడుట అనునది మనకు అలంకరణగా ఉండాలి, దాని మీదనే దృష్టి ఉంచాలి అని అర్థం. మీరు క్రీస్తును ధరించుకోండి (గలతీ 2:27, 28) అంటే ఇక వేటిని ధరించుకోవద్దని

అర్థమా? ఏ దేశంలో ఉంటే ఆయాకాలాలలో అప్పటి సమాజంలోని పద్ధతి ప్రకారం నడవాలి. విదేశంలో వాడేవిధంగా వస్త్రాలు ఇక్కడ ధరించి సగం / పూర్తి శరీరం కనబడేటట్లు చేసి, మగవారిని రెచ్చగొట్టి మానభంగం, మర్డరు చేసే పరిస్థితి కల్పించగూడదు. దేశంలో ఉండే అందరూ చేసే కొన్ని పనులు మనం చేయాలి. ప్రభుత్వానికి పన్ను కట్టాలి. కోర్టుకు, చట్టానికి లోబడాలి, కొనుకున్న వస్తువుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అధికారులకు లోబడాలి ఇవి అన్యులు మనం అందరూ చేయాలి.

అయితే మేం దేవునికి, క్రీస్తుకు లోబడుతాం అంటే అక్కడికే వెళ్ళు బాబు ఇక్కడ ఉండకూడదు అంటారు. ప్రతీదానికి అన్యులు, అని వారితో పోల్చితే ఎలా? అందుకే అంతరంగం శుద్ధిగా ఉండాలి ఆత్మఫలాలను కలిగి ఉండాలి. (గలతీ 5:22) ఎక్కడ ఉన్నా, ఏరూపంలో లేక ఏ వేషంలో ఉన్నా ఆత్మరోగం లేకుండా ఉండాలి. విశ్వాసం అనేది ఆత్మకు, దాని రక్షణకు సంబందించింది మాత్రమే. దానిని అక్షయాలంకారం అన్నాడు బైబిల్‌లో. అంటే నాశనం కానిది, నీ వెంట వచ్చేది, నీకు నిత్యజీవాన్నిచ్చే అలంకరణ ఇది. లోకంలో ఉండేది లోకంతో పాటే పోతుంది గనుక క్షయమైనది. క్షయమైపోయే శరీరం క్షయమైన అలంకరణ కోరుతుంది. అక్షయమైన ఆత్మ, అక్షయమైన అలంకరణ కోసమే పాటుపడాలనేది, దేవుని ఉద్దేశ్యము. ఇదే అతి ప్రాముఖ్యము.

## పురుషుల అలంకరణ

ఈ సందర్భంలో ఇది అనవసరమైనా చెప్పకతప్పదని చెబుతున్నాను. ప్రతివాడు స్త్రీల అలంకరణ మీదనే ప్రసంగించుచున్నాడు. కాని పురుషుల గూర్చి మాట్లాడడం లేదు.







అలంకరణ ఇద్దరికి సంబంధించినది గదా! కేవలం స్త్రీలనే అలంకరించుకోవద్దు అనడం అన్యాయం కాదా! చర్మపు చొక్కాలతో ప్రారంభించిన నరుడు ఈ రోజు సూటుతో ఉన్నాడు. మన పూర్వికులు నూలు, బట్టలు (పంచె, కుర్తా) వేసుకునేవారు. మనవాళ్ళలో కొందరికి పైన అంగి కూడా ఉండదు. మరిప్పుడు నేటి బోధకులు, ఈ దేశపువారిలో చాలామంది సూటులేకపోతే బయటకు వెళ్ళడంలేదు. సెంటుకొట్టుకొని స్మార్ట్‌గా తయారు అయిపోతున్నారు. ఇది అలంకరణ కాదా? విదేశీవాడి అనుకరణ కాదా? ఆలోచించండి. సూటు, బూటు, టై వేసుకొని ఎండాకాలం ప్రసంగం లేదా పెళ్ళి చేయాలంటే, ఎంత భయంకరమో అనుభవిస్తేనే తెలుస్తుంది. ఈ డ్రస్‌లో (సూటు వేసుకొని) వెళ్ళకపోతే సేవకున్ని గౌరవించలేని దశకొచ్చారు, నేటి క్రైస్తవులు. ఇది అన్యాయం కాదా? అని ఆలోచించే వారేకరువయ్యారు. పురుషులైనా, స్త్రీలైనా తన నడవడి (క్యారెక్టర్ - లక్షణాలతో)తో అలంకరించుకొని, ఆకట్టుకోవాలేగాని పైరూపాన్ని చూపి ఆకట్టుకోకూడదు పైవేషాన్ని చూసి ఎదుటివారిని లక్ష్యపెట్టకూడదు. అపుడే ఈ క్రైస్తవ్యం బాగుపడుతుంది. దేవుడు ఆనందిస్తాడు మరియు మెచ్చుకొంటాడు అని మరువకండి.

దేవుడు నరుని పై రూపాన్ని లెక్కచేయనన్నాడు గనుక, మనుష్యులు పైరూపాన్ని చూస్తున్నారని వారికి భయపడి సేవకులు కూడా అలంకరణ లేనిదే బైటికి వెళ్ళడం లేదు. పల్లెటూర్లో పుట్టి పంచెతో తిరిగినవాడు, సూటు, బూటు, కళ్ళజోడుతో అలంకరించుకొని సంఘంలోనికి వచ్చి బోధ చేయవచ్చు గాని, బోధ వినే స్త్రీలు మాత్రం అలంకరించుకోవద్దని బోధించడం అన్యాయం, అక్రమం కాదా? ఆలోచించండి.

# బంగారు నగలు

బంగారు / వెండి ఆభరణాల విషయంలో పేతురు గారు కూడా వెలుపటి అలంకారములు మీకు అలంకారముగా ఉండక అని కామా పెట్టి ఆగాడుకాని పూర్తి చేయలేదు. పైగా పూర్వపు పరిశుద్ధ స్త్రీలను గూర్చి ఉదహరించాడు. ఎందుకంటే పై విషయాన్ని సైతాను వక్రంగా త్రిప్పి అనేకులను పనికి రాని విషయాల వైపు త్రిప్పి అసలుకే మోసం తెస్తాడు. అని గ్రహించే ముందు శారమ్మగారి విషయం వ్రాశాడు. శారా గారు అబ్రహాం గారు చెప్పింది విని, ఆయనకు లోబడినది అదే ఆమె అలంకారము అని మనం చెబితే, ఆదికాండంలో ఆమెగారు బంగారు నగలు ధరించినట్లు ప్రత్యక్ష సాక్ష్యం ఉంది అలాగే కాబోయే కోడలు రిబ్కాగారికి వాటిని ఇచ్చినట్లుగా కూడా ఉంది. మరియు ఎస్తేరు రాణి ఇంకా చాలామంది పరిశుద్ధ స్త్రీలు వెలుపటి అలంకారములు ధరించినట్లు కూడా ఉంది. వీటిని దేవుడు ఖచ్చితంగా ఖండించి వద్దు అని చెప్పినట్లు లేదుగదా! మన ఇష్టానికొదిలేశాడు. స్వతంత్ర్యాన్నిచ్చాడు కదా అని దానిని దుర్వినియోగపర్చకూడదు. అందుకే పేతురు గారు ఆ పాతనిబంధన సంఘటనలను ఉదాహరణగా ప్రత్యేకంగా ఉదహరించాడు. అంటే వారు ఆభరణాలు ధరించినా వాటిని చూసి మురిసిపోక, గర్వపడక తమ స్వపురుషులకు లోబడి, దేవుని మాటలకు విలువ ఇచ్చి సాధు స్వభావం, సత్క్రియల చేత తమ్మును తాము అలంకరించు కొన్నారు.

ఇపుడు మనం కూడా ఒళ్ళంతా ఆభరణాలు వేసుకొని, అసహ్యంగా కనబడి, వాటికోసం మన ప్రాణాల్ని, మనతోవున్న







వారి ప్రాణాన్ని పోగొట్టుకొనకూడదు. అవసరాలకు సరిపడే దానితో తృప్తిపడి మిగతాది దేవుని పనికోసం ఖర్చుచేసి పరలోక ధనం సంపాదించుకోవాలి. ఈకాలంలో దొంగల భయం మరీ ఎక్కువగా ఉంది కదా! నగలు ధరించుకొని బయటకెళ్తే ఇంటికొచ్చేదాక భయమే, ఎవరైనా చూస్తారనే భయంతో మళ్ళీ చీరతో నిండుగా కప్పుకోవటం ఎందుకు, ఇంట్లో పెట్టినా, బ్యాంక్ లాకర్లో పెట్టినా ఎవరైనా కొట్టేస్తారనే భయంతో బతుకుతున్నారు చాలామంది స్త్రీలు. అందుకే ఆలోచించమంటున్నాను. కాబట్టి ఉంటే పెట్టుకొందాం లేదావాటి గూర్చి విచారించవద్దు. దీనికోసం దేవుని సంకల్పాన్ని పాడుచేయవద్దు. నాచేతికి ఒక పెళ్ళినాటి ఉంగరం ఉన్నది అది అలంకరణకోసమో గొప్ప కోసమో పెట్టుకోలేదు. ఎక్కడా డబ్బుపుట్టనపుడు, లేదా పర్సుపోయినపుడు నా అవసరానికి నన్ను ఆదుకొంటుందని పెట్టుకొంటున్నాను. ఏది అత్యవసరమైనదో, ఏది ఎంతగా పనికిరానిదో కేవలం తెలిసే విధంగా బోధించితే చాలు. తరువాత వారే నిర్ణయించుకొంటారు.

ఈ మధ్య ఒకసోదరి నాతో ఇవి వద్దు అని ఖచ్చితంగా చెప్పండి బ్రదర్. మీ మగవారికే లాభంకదా అన్నది. ఆమె ఐడియా బాగున్నా, దేవుడు చెప్పనిది, మనం చెప్పి ఆజ్ఞాపిస్తే ఎక్కువ ప్రమాదం. మనం ఎంత ఎక్కువగా పనికిరాని ఆజ్ఞలు జారీ చేస్తామో సాతాను అంతకంటే పనికిరాని అనుమానాలతో వారిని మరింతగా పనికి రాని వారుగా చేసి మోసం చేస్తాడు. పనికిరాని వాటినే మనచేత ఎక్కువగా చేయిస్తాడు. ఇప్పటికే చేయిస్తున్నాడు. వాటిని ఖండించడానికే ఈ పుస్తకం వ్రాసే పరిస్థితి తెచ్చాడు. పనికిరాని వాటిని ఖండించడానికి మన టైం ఎంతో వేస్ట్ అయ్యింది. దేవుడు ఇచ్చిన అద్భుతమైన ఆజ్ఞలనే అతిక్రమింపజేయించిన వాని

తంత్రములు మనకు తెలియనివి కావు. (2కొరింథీ 2:11). కాబట్టి నా సువార్త దండయాత్రలో వీటిని గూర్చి అసలు ప్రస్తావించను.

దేవుడు చెప్పని ఆజ్ఞలను, వాని శిష్యుల చేత దేవుని ఆజ్ఞలుగా చెలాయింపజేసి, వాటిని, ఆచరింపజేయించి లేదా తమ జీవితకాలంలో ఈ పనికి మాలిన ఆజ్ఞల మీద మన దృష్టిని మలిపించి అసలైన దేవుని ఆజ్ఞలను లేక సంకల్పాన్ని కనీసం ఆలోచనల్లోకి గూడా రానీయకుండా చేస్తున్నాడు సాతాను. ఈనాడు అనేకులు ఈ మనుష్యులు కల్పించిన పద్ధతులనే దైవోపదేశాలుగా భావించి వాటినైనా పూర్తిగా ఆచరించలేక పోయామనే బాధతో గూడా తమ జీవితాన్ని ముగిస్తున్నారు, ఇది ఎంతటి భయంకరమైన స్థితి. దేవుని ఆలయానికి పరిశుద్ధంగా రమ్మంటే దానిని శరీర పరిశుద్ధతగా భావించి ఉతికిన, ఇస్త్రీ చేసిన బట్టలకోసం, స్నానం చేయలేదనే బాధతోనో నహవాసంలో అనేకులు పాల్గొనలేకపోవుచున్నారు. చాలామంది స్త్రీలు కడగా (ఋతుస్రావం) ఉన్న సమయంలో కూడా ఆరాధనలోకి రావటానికి ఇష్టపడడంలేదు. పాత నిబంధనలోని స్త్రీలకే చెప్పాడు, అప్పుడే తప్ప ఇప్పుడు ఆ నిబంధన లేదు. స్త్రీ శరీరంలో కలిగే ఈ మార్పు దేవుడిచ్చినదే గనుక ఆ సమయంలో డ్యూటీకెళ్ళినట్లే అన్నిచోట్ల తిరగవచ్చు అనేది మర్చిపోవద్దు. శరీర పరిశుద్ధత కోసం ప్రాకులాడి ప్రసంగం అయిపోయేసరికి ఆదివారపు ఆరాధన కొచ్చేవారు కోకొల్లలు. అలాగని మురికి బట్టలతో రమ్మనిగాదు కాని నీవు ఆరాధనలో (దేవుని బడిలో) ఆత్మశుద్ధితో పాల్గొని దేవుని వాక్యాన్ని విని మారి దాని ప్రకారము నడుచు కోవడం ముఖ్యం. ఆదివారపు బడి (సండేస్కూల్) చిన్న పిల్లలకే అని చెప్పి మోసం చేశాడు సాతాను. వాక్యం చెప్పి, విని వెళ్ళే స్థలం బడికాక గుడి అవుతుందా చెప్పండి. పూర్తిగా అర్థం కావాలంటే నేను వ్రాసిన ‘‘ఏది నిజమైన దైవారాధన’’ పుస్తకం చదవండి.







కనుక ప్రియమైన సోదరీమణులారా.....

దేవుని వాక్యంలో ఉన్నది ఉన్నట్లుగా చెప్పానే తప్ప ఎవ్వరినీ బలవంతం చేయడం లేదు. ఎవ్వరినీ భయపెట్టడంలేదు. ఎవ్వరిని కన్విన్స్ (ఒప్పించవలసిన అవసరం) చేయాల్సిన అవసరం కూడా నాకు లేదు. చదివిన తర్వాత ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత స్త్రీలదే. ఇందులో నా స్వంత ఉపదేశం లేదు. దేవుని ఆలోచనలోకెళ్ళి వ్రాసానే తప్ప మరొకటి కాదు. ఈ అంశం నా తల్లి, నా భార్య, బిడ్డలకే నచ్చకపోయినా నేను చేసేది ఏమీలేదు. వాస్తవం మీ ముందు ఉంచాను. లోకాధికారికి లోబడుతారో, జీవాధిపతితోపాటు నిత్యము జీవిస్తారో మీరే నిర్ణయించుకోండి. మనుష్యుల మెప్పు కోసం ప్రయత్నించే వారికి శ్రమ, దేవుని మెప్పుకోసం శ్రమించే వారికి ఆశీర్వాదముంటుంది. ఎవరి ఆత్మరక్షణకు వారే బాధ్యులు.

సాంప్రదాయం, సంస్కృతి, శరీరం దాని రక్షణ, పోషణ ఆహార అలవాట్లు మున్నగు వాటిని గూర్చి అనవసరంగా అన్యులను ఉదాహరణగా తీసుకొని మనస్సులను వాటి మీదే ఉంచక, దేవుడిచ్చిన సమయాన్ని సద్వినియోగంచేసుకొని మన దేహంతో దేవుని పనిచేసి ఆయననే మహిమపరచాలి. మన అవయవాలను సజీవయాగంగా ఆయన పనికోసం ఉపయోగించాలి. (రోమా 12:1-2) తాళి కట్టు కొంటావో, దండలు మార్చుకొంటావో ఎక్కడ, ఎలా చేసుకొంటావో “పెళ్ళి” ఆయనకనవసరం. కాని పెళ్ళి చేసుకొన్నాక ఆయన సంకల్పం ప్రకారం (ఎఫెసి 1:4-6) పిల్లలను కని ఆయన కోసం వారిని పెంచడం ముఖ్యం. ఏరీతిగా ప్రయాణిస్తావో ఆయన కనవసరం గాని నిజమైన రాజ్యసువార్తను ప్రకటించి, అనేకులను రక్షణలోనికి నడిపించడం ముఖ్యం. ఏం తింటావో, ఏమి ధరించుకొంటావో, ఎలా నీ శరీరాన్ని కాపాడుకొంటూ ఆ శరీరంలో ఉంటావో ఆయన కనవసరం కాని ఆ శరీరంలో ఉన్న

ఆత్మను ఆయన వాక్యమనే మందుతో ఎలా స్వస్థపరచుకొని ఆయన దగ్గరకు తిరిగి చేరుస్తావో అది ముఖ్యం.

దేవుని చట్టానికి, దేశ చట్టానికి విరోధంగా కాకుండా వివేకముతో, సకల విధములైన అనుభవ జ్ఞానంతో, స్వహస్తములతో కష్టపడి ఏ పని అయినా చేసి (ఒకరిచ్చే జీవితంతో కాకుండా) భిన్నమైన సువార్తను ఖండిస్తూ అసలైన క్రీస్తు, అపోస్తలుల బోధతో ముందుకు సాగడం ముఖ్యం. ఇందులో స్త్రీలని, పురుషులని బేధం లేదు. క్రీస్తు శిష్యులందరూ ముందుకు కదలాలి. అలంకరణ మీదనే కాకుండా ఆత్మరక్షణ మీద ఎక్కువ దృష్టి పెట్టాలి. దేవుడొక్కడే, క్రీస్తు ఒక్కడే, విశ్వాసం ఒక్కటే అని చెప్పే మనం అనేక రకాల గ్రూపులుగా విడిపోకుండా సంస్థకో రకంగా బోధను మార్చకూడదు. దేవుడు ప్రేమామయుడు అని చెపుతూ ఆయనను నమ్మిన మనలోనే ప్రేమ లేకుండా జీవించడం ఎంత దారుణమో ఆలోచించాలి. కాబట్టి మీరు విశ్వాసం గలవారై ఉన్నారో లేదో మీ చేతిలో ఉన్న వాక్యం (బైబిల్)తో మిమ్మును మీరే పరీక్షించుకోండి. (2కొరింథీ 13:5) మరియు మీరేం వినుచున్నారో (చదువుచున్నారో) జాగ్రత్తగా చూచుకొని (మార్కు 4:24) మీరు కేవలం వినువారు మాత్రమే అయి ఉండి లేదా చెప్పువారు మాత్రమే అయి ఉండి మిమ్మును మీరే మోసపరచుకోకుండా మీ ఆత్మలను రక్షించే శక్తి గల వాక్యమును అంగీకరించి, దివారాత్రులు దానినే ధ్యానించి (కీర్తన 1:1-2) ప్రతిదినము పరిశోధించి, (అపో. 17:11) గ్రహించి, సాత్వీకంతో దాని ప్రకారం మాత్రమే ప్రవర్తించువారై ఉండుడి. (యాకోబు 1:21, 20).

క్రీస్తు రాజ్య విస్తరణలో మీ సోదరుడు

**డా॥ జాన్ బొంకూరి**







# ADMISSION NOTICE

## కరస్పాండెన్స్ మరియు కాంటక్ట్ కోర్సు
## (అడ్మిషన్లు సంవత్సరమంతా జరుగును)

**మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము. (1కొరింథి 1:23).**

మానవులందరు సర్వేశ్వరుడైన దేవుని యొద్దకు తిరిగి చేరడానికి ఆయన ప్రియ కుమారుడైన క్రీస్తు యేసు చూపిన సర్వోన్నతమైన మార్గముపై నేటి మన అఖండ భారతావని ప్రశ్నలకు - అనుమానాలకు, శాస్త్ర సాంకేతికపరంగా, చరిత్ర - న్యాయ - ఆధ్యాత్మికంగా సకల విధములైన అనుభవ జ్ఞానంతో, ప్రేమ - సాత్వీకంతో సమాధానం చెప్పి అవసరమైనచోట తర్కించి - వాదించి - ఒప్పించి దేశరాజ్యాంగ చట్టాలకనుగుణంగానే ధైర్యముగా మాట్లాడే వారిగా, అనేకుల ఆత్మ రక్షణ కొరకు దేవుడే ఈ జీవుడి ద్వారా వ్రాయించిన జీవగ్రంథమైన బైబిల్‌లో తర్ఫీదునిచ్చి, మనిషిలోని రాక్షసత్వాన్ని రూపుమాపి, తనలోని దైవత్వాన్ని పైకి తీసి దేశంలోని, మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను, సంఘ వ్యతిరేక కార్యకలాపాలను మాన్పించి ఈ ప్రపంచాన్ని అందులోని ప్రతి మనిషి దేహాన్ని, వారి సంఘాన్ని కూడా ఒక దేవాలయంగా చేయాలన్నదే మా ఆశ-ఆశయము.

ప్రపంచంలోని ఎన్నో బైబిల్ కళాశాలల్లో బోధించని సృష్టి రహస్యములను, అనేక దేశ చరిత్రలోనూ, రాజ్యాంగ న్యాయ చట్టాలలోను అణువణువునా కనిపించేవి, ఆధునిక శాస్త్రాలను సైతం అధిగమించినవి, మానవ మనుగడకు అత్యవసరమైన వాటిని బైబిల్‌ను పరిశోధించి ఉచితముగా బోధించుచున్నాము, ప్రస్తుతము బోధనా భాష తెలుగు.

### మావద్ద కోర్సులు :

**1. D.B.Th. (Diploma in Bible Theology) - 1Year**

**2. B.B.Th. (Bachelor of Bible Theology) - 1Year**

**3. M.B.Th. (Master of Bible Theology) - 1Year**

**4. Ph.D (Degree of Doctroate in Bible Philosophy)**

గమనిక : మావద్ద డిప్లొమా (D.B.Th.) చేసిన వారికే డిగ్రీ (B.B.Th.) చేసే అవకాశము ఇస్తాము. డిగ్రీ అయితేనే మాస్టర్ డిగ్రీ (M.B.Th.) చేయాలి. మొత్తం 3సం॥లలో కోర్సు పూర్తి అయ్యాకనే థీసీస్ వ్రాస్తే డాక్టరేట్(Ph.D.)కి అర్హులు.

కనీస విద్యార్హత : ఎ) 10వ తరగతి (ఎస్.ఎస్.సి.) పాస్ అయి ఉండాలి
బి) ఇంగ్లీషు, సైన్సు, చరిత్రలపై అవగాహనుండాలి.

2. ప్రతి సోమవారం సాయంత్రం 7:30 నుండి 9 గం॥ల వరకు నెలకు నాలుగు పాఠాలు బోధించబడును. ప్రతి నెల ఆఖరి ఆదివారం గాని సెలవురోజున గాని పరీక్ష నిర్వహించబడును. సర్టిఫికేట్ అవసరం లేనివారు కూడా వచ్చి విని వెళ్ళవచ్చు.
3. ప్రతి ఆదివారం ఉదయం 11:30 నుండి 1:30 వరకు.
4. సిలబస్‌లో ఇచ్చిన బోధనాంశముల క్రమసంఖ్యను అవసరాన్నిబట్టి లేదా సమయానుకూలతను బట్టి మార్పులు చేసి బోధించబడును. ఏ విషయం ఒక వారం ముందుగా తెలియజేయబడును. బైబిల్‌పై మీకున్న అనుమానాలన్నిటికి పూర్తి వివరణ ఇవ్వబడును.
5. అవసరాన్నిబట్టి వారానికి రెండు క్లాసులు జరిపి ఇంకా ఎక్కువ సంగతులు బోధింపబడును. ప్రతిరోజు క్లాసు తర్వాత ఆ రోజు పాఠ్యభాగంపై సమగ్రమైన పరిశోధన (చర్చ), ప్రశ్నలకు సమాధానములు ఉంటాయి.
6. ప్రతి విద్యార్థి స్వంత నోట్ పుస్తకం, పెన్ను, పెన్సిల్, బైబిల్ తెచ్చుకొనవలెను. ఆసక్తి కలిగినవారందరు వయోబేధం - స్త్రీ-పురుష బేధం లేకుండా అప్లికేషన్ కొరకు క్రింది ఆఫీస్ అడ్రస్‌కు వ్రాయండి. లేదా వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోండి. దరఖాస్తుతోపాటు 4 పాస్‌పోర్టుసైజు ఫోటోలు తప్పక జతచేయండి.
7. పండుగ మరియు సెలవు దినములలో ఆత్మరోగులకు ఉచితవైద్య శిబిరములుగా ప్రత్యేకమైన సెమినార్లు సంవత్సరానికి 6లేక 5 జరుగును. సర్టిఫికేట్ కావల్సినవారు తప్పనిసరిగా ఈ సెమినార్లకు హాజరు కావలెను. ప్రతి సం॥ జనవరిలో జరిగే ఎగ్జామ్‌కు హాజరు కావలెను.

**Dr. JOHN BONKURI,** Director
**Institute of Bible Technology Hyd & Temples of God Meet Here Church**
**Bible College** : #06-264/13/1/5H, HAL / Aeronautics Enclave,
Opp. Godavari Homes, Suchitra Bus Stop to Quthbullapur Road, Chintal Post,
Quthbullapur GHMC, Hyd - 500 054, India

Cell : 9440142887, www.bibletechnology.org
e-mail : johnbonkuri@bhelhyd.co.in bibletechnology@gmail.com

**for Free Bible Training** contact : **Bro. J. RAVI,** Admn. Officer - IBT,
H.No. 7-1-38/1/33, BJR Nagar, Ameerpet, Hyd-16, Cell : 9440792192,
9959372221, 9440551149, 9849469229, 9346469921, 9849554106,
9441727357, 9247128962,9963623438, 9866509138, 9490453041,
9441366391, 9394756180, 9949242423, 9346373553







## D.B.Th. (Diploma in Bible Theology) Syllabus (Regular Course) 6 Months

1. బైబిల్ అనగానేమి? దానిని ఎలా చదివితే అర్థం అవుతుంది?
2. మనిషి ఎవరు?
3. మనిషి జన్మ ఎందుకు?
4. మానవుని అంతం ఎలా ఉంటుంది?
5. దేవుడెవరు? ఆయనెలా ఉంటాడు?
6. దేవునితో ఎవరైనా మాట్లాడారా? ఆయనకు ఎవరైనా చూశారా?
7. యేసుక్రీస్తు ఎవరు?
8. పరిశుద్ధాత్మ ఎవరు?
9. సాతాను ఎవరు? దాని పుట్టుక ఎక్కడ?
10. పాపం అంటే ఏమిటి?
11. మనిషికి జన్మ పాపమున్నదా?
12. మారుమనస్సు - రక్షణ - నిరీక్షణ!
13. బాప్తిస్మము అనగానేమి? ఎందుకు / ఎలా తీసుకోవాలి?
14. యేసు నామమా? త్రిత్వనామమా? బాప్తిస్మం ఎలా తీసుకోవాలి?
15. విశ్వాసము - దానిని పరీక్షించుకోవడమెలా?
16. ఎవరు నీ శత్రువు?
17. ఏదేను వనంలో దేవుడు మంచి - చెడుల తెలివినిచ్చు చెట్టును ఎందుకేశాడు?
18. దేవదూతలు ఎవరు? వాటికి - మనిషికి సంబంధం ఏమిటి?
19. సువార్త అంటే ఏమిటి? దానిని ఎలా ప్రకటించాలి?
20. విగ్రహారాధన అంటే ఏమిటి? విగ్రహాన్ని ఎందుకు మొక్కకూడదు?
21. విగ్రహాలకు అర్పించినవి క్రైస్తవులు తినవచ్చా?
22. అల్లెలూయ అనగానేమి? దానిని ఎలా చెప్పాలి?
23. సువార్త ప్రకటించడానికి దేవుని పిలుపు ఈ కాలంలో అవసరమా?
24. ప్రార్థన ఎలా చెయ్యాలి?
25. భూమి మీద నీతిమంతుడు ఒక్కడు కూడా లేడా?
26. మానవ జన్మదినం రహస్యమా?
27. అభిషేకం అనగానేమి? నేటి సేవకులకు అభిషేకం అవసరమా?

28. పూజార్లుడెవరు?
29. త్రిత్వ సిద్ధాంతం బైబిల్‌లో ఉన్నదా?
30. మంచి పేరు అనగా?
31. సువార్త ప్రకటన ఎవరిపని?
32. సంఘమునకు నిర్వచనము?
33. ఈ జీవితకాలముమట్టుకు క్రీస్తునందు బ్రతికితే?
34. విశ్వాసమునకు నిర్వచనము?
35. ఏది నిజమైన దైవారాధన?
36. మానవ మేథస్సుకందని ప్రేమ?
37. దైవత్వము / దైవాశీర్వాదము?

## B.B.Th. (Bachelor of Bible Teology) - 1 Year Syllabus (Regular Course)

1. దేవుని చిత్తం అంటే ఏమిటి? దానినెలా నెరవేర్చాలి?
2. దేవాలయం - యెహోవా కట్టిన ఇల్లు
3. ధర్మశాస్త్రం అవసం - చెఱను చెఱగా కొనిపోవుట అంటే?
4. దేవునిని ఎందుకు - ఎలా - ఎప్పుడు ఆరాధించాలి?
5. పరలోక ప్రయాణం - మూడులోకాల మర్మాలు.
6. దశమభాగమా - శ్రేష్ఠ భాగమా?
7. క్రైస్తవుడు - క్రైస్తవ్యం నాడు - నేడు?
8. ఏది నిజమైన దైవాశీర్వాదం?
9. సంఘం - సంఘకాపరి - అధ్యక్షుని అర్హతలు, విధులు మొ॥
10. అబద్ధమాడితేనే కాదు నేరం - సత్యం పలుకకపోయినా నేరమే?
11. చెడు కనిపిస్తే చట్టానికి నేరం - దానిని తలస్తే దేవునికి దూరం?
12. మనిషికి తీర్పు ఎపుడు?
13. అంత్య దినములు అంటే ఏమిటి? అవి ఎప్పుడు ప్రారంభమైనవి?
14. క్రైస్తవులు అంటున్న అంత్యక్రీస్తు వస్తాడా? వచ్చాడా?
15. ఆ ప్రవక్త ఎవరు?
16. ఆత్మకుమ్మరింపు ఇప్పటికి ఉందా?
17. క్రైస్తవులు పండుగలు ఆచరింపవచ్చా?







18. క్రీస్తు జన్మదినం.
19. అలంకరణ దేవుని రాజ్యానికి (సంఘంలోనికి) ఆటంకమా?
20. క్రీస్తుకే వాక్యాన్ని బోధించిన అపవాది
21. బోధకుల జాగ్రత్తలు
22. ఎవరు జయశాలి? - ఎవరు రెపరెండు?
23. అన్యాయపు సిరి అంటే ఏమిటి?
24. పరలోకం - నరకం నిజంగా ఎక్కడ ఉన్నవి?
25. శ్రమలదినాలు - ఉపవాసం?
26. ఆత్మరోగుల ఉచిత వైద్యశిబిరం
27. ఉద్యోగస్తులు దేవునిసేవ (సువార్త) చేయవచ్చా?
28. కయీనుకు భార్య ఎక్కడి నుండి వచ్చింది? నోదు దేశం ఎప్పుడుంది?
29. దేవుని కుమారులు - మనుష్య కుమార్తెలు ఎవరు?
30. ప్రవచనం ఎవరిది?
31. భూమిమీద మనుష్యుల ప్రాణమును అడుగుచున్నవారెవరు?
32. యేసు అంజూరపు చెట్టును ఎందుకు శపించెను?
33. ఎయిడ్స్ వ్యాధిని సృష్టించినదెవరు? దాని నివారణ సాధ్యమా?
34. ఇద్దరు - ముగ్గురు కూడితేనే తప్ప ఒక్కరుంటే యేసు మన మధ్య ఉండడా?
35. ప్రభురాత్రి భోజన సంస్కారం ఆచారమా? ఆజ్ఞా?
36. మోషే శరీరం - తర్కం!
37. సువార్తను ప్రకటిస్తున్న ప్రేతాత్మలు!?
38. పరిశుద్ధుని ముసుగులో భ్రష్టుడే నేటి వరాలున్న భక్తుడా?
39. త్రిత్వమా? ఏకత్వమా?
40. ఈ మట్టిలోకంలో మనిషికి మరో రూపం (జన్మ) ఉందా?
41. కృతజ్ఞతా స్తుతి ఎలా చెల్లించాలి
42. సిలువకు శత్రువులు ఎవరు?
43. మరణశాసనం వ్రాసినవాడెవరు?
44. ఈ సృష్టికి ముందు మరో సృష్టి ఉందా?
45. క్రొత్త భూమి - క్రొత్త ఆకాశం ఎప్పుడు?
46. క్రైస్తవులు ధర్మాలు, నిరసన ప్రదర్శనలు మొ॥ చెయ్యవచ్చా?

47. పరలోకరాజ్యం బలాత్కారముగా పట్టబడుచున్నదా?
48. విప్లవాత్మకమైన ప్రశ్నలకు సంచలనాత్మకమైన సమాధానాలు!!
49. వివాహ బంధం విడాకులు
50. పుట్టని వానికియై / పుట్టని వారుంటారా?
51. మనిషికి మరణము / శాపమా / వరమా?
52. మనిషి ఆయుష్కాలము
53. దేవునిలో పరిపూర్ణత
54. తెలిసినదానిని / తెలియని దానిని ఆరాధించుట
55. భార్యభర్తల సంబంధం
56. సంఘము / సత్యమునకు స్తంభమును / ఆధారమైయున్నదా?
57. సంఘము ద్వారా బయలుపర్చబడిన మర్మము
58. క్రైస్తవుడు కనిపెట్టవలసినది?
59. జీవ వృక్ష ఫలము
60. మనిషి జీవనయానం
61. ఆత్మహత్య / హత్యా?
62. సమాజం చెడిపోయిందా?
63. అంజూరపు చెట్టును యేసు శపించుట.

**M.B.Th. (Master of Bible Theology)**
**Syllabus (Regular Course) - 2 Year**

1. క్రీస్తు సాక్ష్యాన్ని గల్లంతు చేస్తున్న నేటి క్రైస్తవుల సాక్ష్యాలు!
2. పాపిని ద్వేషిస్తూ - పాపాన్ని ప్రేమిస్తున్న క్రైస్తవులు!
3. స్వస్థత సభలు స్వస్థత శాలలు వాక్యానుసారమా?
4. జ్ఞాపకార్థకూటము.
5. వివాహం ఎందుకు? ఎప్పుడు ఘనమైనది - దానిని ఎలా చేసుకోవాలి?
6. నేటి బోధకులు ప్రసంగించడానికి, పుస్తకాలు వ్రాయడానికి పరిశుద్ధాత్మ దేవుడు నిజంగా ప్రేరేపిస్తాడా?
7. ప్రపంచ పునర్జన్మం అంటే ఏమిటి? అది జరిగిందా?
8. మనుషులు శరీరాలతో నరకం చేరుతారా?
9. యేసుక్రీస్తు మూడు రాత్రింబగళ్ళు సమాధిలో ఉన్నాడా?







10. యేసుక్రీస్తు ఇండియా వచ్చాడు?
11. అపోస్తలుడైన తోమా ఇండియా వచ్చాడా?
12. ఆకాశగంగ - అంగారకునిలో నీళ్ళున్నాయా?
13. ఈ భూమి మీద కాక మరే గ్రహంలోనైనా మనిషి జీవించగలడా?
14. దేవుని రాజ్యం - క్రీస్తు రాజ్యం - సమ సమాజ స్థాపన!
15. దేవుని ముసుగులో దేవాంతకులు (అబద్ధ ప్రవక్తలు)
16. 1000 ఏండ్ల పరిపాలన, ప్రారంభం - ముగింపు ఎపుడు?
17. బూడిదయ్యే భూమితో అంతరిక్షం అంతరిస్తుందా?
18. నేటి అధునాతన శాస్త్రానికందని తుఫాన్!
19. ప్రకృతిలోని పదార్థానికి జీవం మరియు జ్ఞాపకశక్తి వుందా?
20. నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించడమంటే?
21. పరలోక రాజ్యములో అల్పుడెవడు?
22. మరుగైయున్న మన్నా?
23. జ్యోతిష్య శాస్త్రాన్ని సవాల్ చేస్తున్న బైబిల్!
24. సాతాను ముద్ర 666 అనగానేమి? దేవుని ముద్ర అనగానేమి?
25. ఇద్దరు సాక్షులు ఎవరు?
26. క్రీస్తుకు - సంఘానికి వివాహ మహోత్సవం ఎపుడు?
27. క్రీస్తు రెండవ రాకడ - యుగాంతం ఎపుడు?
28. నాశనకరమైన హేయవస్తువు
29. జీవుడు / నరుడు తన ఆయుష్షును పెంచుకోగలడా? (హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్టు)
30. ప్రపంచ కాలుష్యానికి బైబిల్ చెప్పిన నిజం?
31. క్రైస్తవ్యం కులమా? మతమా?
32. సమాజంలో, సంఘంలో స్త్రీ పాత్ర - పురుషునితో స్త్రీ సమానత్వాన్ని సాధించగలదా?
33. యేసు రాజ్యపట్టాభిషేకం?
34. వరకట్నమా? కన్యాసుల్కమా?
35. విశ్రాంతి దినము నాటి ఇశ్రాయేలులకా? నేటి క్రైస్తవులకా?
36. క్రీస్త మరణదినం - గుడ్ ఫ్రైడే ప్రత్యేకత (యెహోవా ఏర్పాటు చేసినదినం)
37. బైబిల్‌ని సంపూర్ణంగా ఆచరించడం నిజంగా అసాధ్యమా?
38. వాచ్‌టునైటు - వాగ్దానాలు - నూతన సంవత్సరం ఎవరివి?

39. నేటి సువార్త పాటలు వాక్యానుసారమా?
40. మానవ క్లోనింగ్ సాధ్యమేనా?
41. సృష్టివాదమా - పరిణామ వాదమా? డార్విన్ సిద్ధాంత కరక్టేనా?
42. మంత్రాలు - దయ్యాలు, అతీతశక్తులున్నాయా?
43. నేటి ప్రపంచ శాస్త్రాలకున్న సామర్ధ్యం ఎంత?
44. ఏడేండ్ల శ్రమలు ఎప్పుడు? ఎక్కడ?
45. ఆదికాండం మొదటి అధ్యాయంలో దినాలు వివరణ
46. ప్రకటన గ్రంథం సారాంశం - దానినెలా చదవాలి?
47. విప్లవాత్మకమైన ప్రశ్నలకు సంచలనాత్మకమైన సమాధానాలు!!
48. మర్మము మరుగు చేయబడిందా?
49. అబద్ధ ప్రవక్తలు
50. నిర్దోషికి తీర్పు న్యాయమా?
51. క్రైస్తవ వివాహ చట్టము / విడాకులు
52. మనిషి తన పనిలో నిజాయితీ ఎలా చూపాలి?
53. దేవుని పరిశుద్ధతను కాపాడుట?
54. జీవాత్ముని ద్వారా పరమాత్ముడు కోరుచున్నది?
55. కొత్త భూమి / కొత్త ఆకాశము.
56. మరీ కఠినమైన తీర్పు ఎవరికి?
57. సువార్త కొరకై ఈ దేశ చట్టాన్ని ఎలా ఉపయోగించుకోవాలి.
58. గ్రహాంతర జీవులు ఉన్నారా?
59. యుగాంతం ఎప్పుడు?
60. నిత్య శక్తిమంతునికి విశ్రాంతి అవసరమా?
61. యేసు ఉపమాన రీతిగా ఎందుకు బోధించాడు?
62. నాటి పరిశుద్ధ స్థలాలు నేటికి పవిత్రమైనవా?
63. బీదలు ఎల్లపుడు లోకంలో ఉంటారా?
64. జ్ఞానానుసారమైన ఆసక్తి
65. హార్మెగిద్దోను యుద్ధం ఎప్పుడు ఎక్కడ?
66. సద్దూకయ్యులు / పరిసయ్యులు ఎవరు?
67. బైబిల్‌లో మహమ్మద్







**ఈ మూడు సిలబస్‌లలో ఇచ్చిన అంశములన్నీ డా॥ బి జాన్ గారి గళము నుండి వెలువడిన "ఆధునిక సమాజానికి ఆధ్యాత్మిక ఉపదేశములు" అనే ఆడియో/ వీడియో సి.డి.ల రూపంలో సిద్ధంగా ఉన్నాయి. వినిన వారిలో ఆశ్చర్యం, ఆనందం కల్గిస్తూ అందరి ఆలోచనలను తలక్రిందులు చేస్తున్న ఈ అద్భుత సి.డి.లలోని అంశాలను విని అందరిచేత వినిపించండి. సి.డి. ధర కేవలం 60రూపాయలు మాత్రమే. పోస్టేజి అదనం.**

**డా॥ బి. జాన్ గారి కలం నుండి వెలువడిన దైవజ్ఞాన గ్రంథాలు మీ వద్ద వున్నాయా? లేని యెడల వెంటనే ఈ క్రింది వాటిని చదివి విశ్వాసాన్ని బలపరచుకోండి.**

**1. ఏది నిజమైన దైవారాధన?**
**2. మనిషి జన్మ ఎందుకు?**
**3. వివాహము ఎందుకు ఘనమైనది?**
**4. జన్మపాపమా? ఖర్మపాపమా?**
**5. సమాజంలో స్త్రీ పాత్ర? సంఘములో స్త్రీల అలంకరణ!!!**
**6. వెయ్యేండ్ల పరిపాలన**
**7. దేవుని ముద్ర - సాతాను ముద్ర**
**8. సిలువ వేయబడిన క్రీస్తు**
**9. దేవుడెవరు?**
**10. పరిశుద్ధుని ముసుగులో భ్రష్టుడు**

---

వివరాలకు : **బ్రదర్ జె. రవి**
**అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, ఇంటి నెం. 7-1-38/1/33,**
**బాబు జగజ్జీవన్‌రామ్ నగర్, అమీర్‌పేట, హైదరాబాద్ - 16,**
**సెల్ : 9440792192**